APTEL/25/A4660

ANDHRA JANANAADU TELUGU DAILY

# ఆంధ్ర జననాడు

తెలుగు దినపత్రిక






ఎడిటర్ : ఎం. ఎ. నవీన్ కుమార్   సంపుటి : 01   సంచిక : 209   పేజీలు : 08,  వెల : 1/-   శనివారం   08 - 08 - 2026

Published From : Anantapuram, East Godavari, Kurnool, VishakaPatanam,Guntur, Prakasam, Nellore, Kadapa,Chittor


# చేనేతకు 50 ఏళ్లకే పింఛన్

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- 71,536 చేనేత కుటుంబాలకు రూ. 25,000 చొప్పున ఆర్థిక సాయం
- చీరాలలో 'నేతన్న సేవలో' పథకాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- ఎన్నికల సమయంలో హామీ ఇవ్వకున్నా 71,536 కుటుంబాలకు రూ.179 కోట్లు విడుదల
- ఎన్నికల్లో చెప్పని హామీని కూడా నెరవేర్చామన్న ముఖ్యమంత్రి




**అమరావతి :**
చేనేతలను ఆదుకునేందుకే నేతన్నల నేస్తం పథకాన్ని తెచ్చామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఒక్కో కుటుంబానికి రూ.25 వేలు సాయం అందిస్తున్నామన్నారు. బాపట్ల జిల్లా కొత్తపేటలో 'నేతన్న సేవలో' పథకాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఎన్నికల సమయంలో హామీ ఇవ్వకున్నా 71,536 కుటుంబాలకు రూ.179 కోట్లు విడుదల చేసినట్లు వెల్లడించారు. సబ్సిడీపై చేనేత కార్మికులకు విద్యుత్ ఇస్తామన్న సీఎం, ఉప్పాడలో ప్రత్యేక మౌలిక సదుపాయాల ప్రాజెక్టు, మంగళగిరిలో హ్యాండ్లూమ్ - మిగతా 2 లో

# డీఎస్సీ లీకేజీపై సీబీఐ విచారణకు భయమెందుకు?



- వైసీపీ అధినేత జగన్
- డీఎస్సీ అభ్యర్థులపై దాడులను ఖండిస్తున్నామంటూ జగన్ ప్రకటన
- లోకేశ్‌ను కాపాడేందుకే ప్రభుత్వం దాడులు చేయిస్తోందని ఆరోపణ
- డీఎస్సీ లీకేజీ, అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్
- విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వెంటనే రాజీనామా చేయాలన్న జగన్
- విద్యా దీవెన బకాయిలు, నిరుద్యోగ భృతి చెల్లించాలని డిమాండ్

**అమరావతి :**
డీఎస్సీ-2025 ప్రశ్నాపత్రం లీకేజీ, నియామకాల్లో అక్రమాలపై రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు తెలుపుతున్న నిరుద్యోగ యువతపై ప్రభుత్వం దాడులకు - మిగతా 2 లో



# నేత కార్మికులకు అండగా నిలుద్దాం

- ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్
- జాతీయ చేనేత దినోత్సవం
- నేత కార్మికులకు శుభాకాంక్షలు తెలిపిన పవన్
- నేతన్నల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని వ్యాఖ్య

**అమరావతి :**
జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రాష్ట్రంలోని నేత కార్మికులు, కళాకారులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. భారతదేశపు గొప్ప నేత వారసత్వాన్ని సజీవంగా ఉంచుతున్న నైపుణ్యం - మిగతా 2 లో

# భయపడొద్దు, నేనున్నాను ప్రధాని మోదీ భరోసా



- టీఎంసీ-శివసేన రెబల్స్‌కు ప్రధాని మోదీ భరోసా
- ఎన్డీఏ కొత్త ఎంపీలతో ప్రధాని మోదీ బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్
- టీఎంసీ, శివసేన రెబల్ ఎంపీలకు అభయమిచ్చిన ప్రధాని
- "ఆందోళన వద్దు, నేను మీతో ఉన్నాను" అంటూ భరోసా
- పార్లమెంటు కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనాలని ఎంపీలకు సూచన

**ఢిల్లీ :**
ప్రధాని నరేంద్ర మోదీ ఎన్డీయేలోని నూతన మిత్రపక్షాలకు, ముఖ్యంగా తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ), శివసేన (ఉద్ధవ్ వర్గం) నుంచి వచ్చిన రెబల్ ఎంపీలకు కీలక భరోసా ఇచ్చారు. "ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు, నేను మీకు అండగా ఉంటాను" అని ఆయన అభయమిచ్చారు. శుక్రవారం ఉదయం తన నివాసంలో సుమారు 45 మంది ఎన్డీయే ఎంపీలతో ఏర్పాటు చేసిన అల్పాహార సమావేశంలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాలకు పదేపదే అంతరాయం కలుగుతున్న నేపథ్యంలో ఈ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సమావేశంలో తృణమూల్ రెబల్స్‌తో ఏర్పడిన నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎన్‌సీపీఐ), ఉద్ధవ్ ఠాక్రే వర్గం నుంచి ఏక్‌నాథ్ షిండే వర్గంలో చేరిన శివసేన - మిగతా 2 లో

# పగలే రాత్రిగా మారే అద్భుతం




- యూరప్‌లో దశాబ్దాల తర్వాత ఖగోళ వింత
- 2026 ఆగస్టు 12న ఏర్పడనున్న సంపూర్ణ సూర్యగ్రహణం
- స్పెయిన్, ఐస్‌లాండ్‌లో పగలే రాత్రిగా మారనున్న వాతావరణం
- గరిష్ఠంగా 2 నిమిషాల 18 సెకన్ల పాటు కొనసాగనున్న సంపూర్ణ గ్రహణం
- గ్రహణ వీక్షణకు ప్రత్యేక కళ్లద్దాలు తప్పనిసరని శాస్త్రవేత్తల హెచ్చరిక

**ఢిల్లీ :**
ప్రపంచవ్యాప్తంగా ఖగోళ ప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సంపూర్ణ సూర్యగ్రహణం 2026 ఆగస్టు 12న ఏర్పడనుంది. ఈ - మిగతా 2 లో

# ఒక దేశంపై దాడి జరిగితే మూడుదేశాలపై దాడి జరిగినట్టే

- పాక్, సౌదీ, టర్కీ మధ్య చారిత్రక ఒప్పందం
- సౌదీ అరేబియా, టర్కీ, పాకిస్థాన్ మధ్య 'మక్కా ఉమ్మడి రక్షణ ఒప్పందం'
- పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నడుమ కీలక పరిణామం
- మూడు ప్రధాన సున్నీ ముస్లిం దేశాల మధ్య బలపడుతున్న సైనిక బంధం
- అమెరికాపై ఆధారపడటాన్ని తగ్గించుకునే వ్యూహంలో భాగంగా ఈ ఒప్పందం



**ఢిల్లీ :**
పశ్చిమాసియా భౌగోళిక రాజకీయాల్లో ఒక చారిత్రక పరిణామం చోటుచేసుకుంది. , పాకిస్థాన్, సౌదీ అరేబియా, టర్కీ దేశాలు శుక్రవారం పవిత్ర మక్కా నగరంలో 'మక్కా ఉమ్మడి రక్షణ ఒప్పందం'పై సంతకాలు చేశాయి. ఈ ఒప్పందం ప్రకారం, ఈ మూడు దేశాల్లో ఏ ఒక్కదానిపై సాయుధ దాడి జరిగినా, దానిని మూడు దేశాలపై జరిగిన దాడిగా పరిగణిస్తారు. సామూహిక - మిగతా 2 లో

# రూ.500తో పాటు చిన్న నోట్లూ ఫేకే!

- నకిలీ నోట్లపై ఆర్బీఐ కీలక నివేదిక
- చిన్న నోట్లపై దృష్టి సారించిన దొంగనోట్ల ముఠాలు
- ఈ కుట్ర వెనుక దావూద్ సిండికేట్, పాక్ ఐఎస్ఐ హస్తం ఉన్నట్లు నిఘా వర్గాల అనుమానం
- రూ.20 నకిలీ నోట్లు 47.4 శాతం పెరిగాయని తెలిపిన ఆర్బీఐ
- మొత్తం నకిలీ నోట్ల గుర్తింపు 5.7 శాతం పెరిగినట్లు వెల్లడి
- అధికంగానే కొనసాగుతున్న రూ.500 నకిలీ నోట్ల దందా

**ఢిల్లీ :**
భారతదేశంలో నకిలీ కరెన్సీ చలామణిలో నేర ముఠాలు తమ వ్యూహాన్ని మార్చాయి. పాకిస్థాన్ గూఢచార సంస్థ ఐఎస్ఐ మద్దతుతో పనిచేసే దావూద్ ఇబ్రహీం నెట్‌వర్క్‌తో సహా ఇతర సిండికేట్లు, ఇప్పటివరకు రూ.500 వంటి పెద్ద నోట్లను లక్ష్యంగా చేసుకున్నాయి. అయితే, ఇప్పుడు తమ దృష్టిని రూ.10, రూ.20, రూ.50 వంటి తక్కువ విలువ కలిగిన నోట్లపైకి మళ్లించాయని భారత భద్రతా సంస్థలు గుర్తించాయి. మార్కెట్లోకి ఈ చిన్న - మిగతా 2 లో





# సీఎం రేవంత్‌కు కేటీఆర్ బహిరంగ లేఖ!

- జాతీయ చేనేత దినోత్సవం వేళ రేవంత్‌కు కేటీఆర్ లేఖ
- నేతన్న బీమా, నేతన్నకు చేయూత వంటి కార్యక్రమాలను ఆపేశారని మండిపాటు
- రద్దు చేసిన సంక్షేమ పథకాలను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్

**హైదరాబాద్ :**
జాతీయ చేనేత దినోత్సవం వేళ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. కేసీఆర్ ప్రభుత్వ - మిగతా 2 లో

# జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీ ఒంటరి పోరు



- బీజేపీ తెలంగాణ విభాగం అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు
- తెలంగాణలో ఎవరితోనూ పొత్తులు ఉండవని స్పష్టం చేసిన రామచందర్ రావు
- రాష్ట్ర ప్రభుత్వ అవినీతిపై పోరాడాలని అధిష్ఠానం ఆదేశం
- మండల, బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయడంపై దృష్టి
- తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పాటు లక్ష్యమన్న నేతలు

**హైదరాబాద్ :**
గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగానే పోటీ చేస్తుందని ఆ పార్టీ తెలంగాణ విభాగం అధ్యక్షుడు ఎన్. రామచందర్ - మిగతా 2 లో

# వర్షాలు సమృద్ధిగా కురిసి రైతాంగం సుభిక్షంగా ఉండాలి

- ఆగస్టు 10న నాగార్జునసాగర్‌లో వరుణయాగం
- వరుణయాగం నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం
- ముహూర్తం ఖరారు చేసిన యాదగిరిగుట్ట ఆలయ అర్చకులు
- దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో యాగ క్రతువులు
- యాగం నిర్వహించనున్న యాదగిరిగుట్ట ఆలయ వేద పండితులు, అర్చకులు
- పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొననున్న రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ :**
తెలంగాణ రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతాంగం సుభిక్షంగా ఉండాలని కాంక్షిస్తూ ఈ నెల 10న వరుణ యాగం నిర్వహించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు. నాగార్జునసాగర్ డ్యామ్ తీరంలోని విజయ విహార్ ప్రాంగణం వేదికగా ఈ యాగం చేయనున్నారు. నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సారథ్యంలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట దేవస్థానం అర్చకులు, వేద పండితులు ఖరారు చేసిన ముహూర్తం ప్రకారం యాగ క్రతువులు నిర్వహించనున్నారు. 10న సాయంత్రం జరిగే మహత్తర పూర్ణాహుతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొంటారని యాదాద్రి ధర్మకర్తల మండలి ఛైర్మన్ మన్నె సత్య నారాయణ రెడ్డి (ఎంఎస్?ఎన్? రెడ్డి) తెలిపారు. కృష్ణ, గోదావరి నదులు, రిజర్వాయర్లు, చెరువులు జలకళ సంతరించుకోవాలని, పాడి పంటలు బాగా పండాలనే సంకల్పంతో సీఎం ప్రత్యేక పూజలు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. ఆగస్టు 10న - మిగతా 2 లో

# సంపాదకీయం

## హసీనా సాహసం



ఆరునూరైనా ఈ ఏడాది డిసెంబర్‌లో బంగ్లాదేశ్ వెళ్ళడం ఖాయమని ఆ దేశ మాజీ ప్రధాని షేక్‌హసీనా విస్పష్టంగా ప్రకటిం చారు. గతంలో కూడా ఇదేమాట అన్నప్ప టికీ, విలేకరుల సమావేశంలో చేసిన ప్రకటన కనుక దీనికి కచ్చితంగా ఎంతో విలువ ఉంది. స్వదేశం వదిలివచ్చి రెండేళ్ళు పూర్తవుతున్న సందర్భంగా బుధవారం ఢిల్లీలో ఆమె మీడియా సమావేశంలో వర్చువల్‌గా పాల్గొన్నారు. భారత్ పారిపోయివచ్చిన తరువాత, ఇక్కడనుంచి మీడియాను నేరుగా ఉద్దేశించి మాట్లాడటం ఇదే తొలిసారి. దీనిని జరగనివ్వకండని అనడం బాగుండదు కనుక, ఈ సమావేశంమీద భారత్ తన వైఖరిని స్పష్టంచేయాలని బంగ్లాదేశ్ డిమాండ్ చేసింది. 'ఫారిన్ కరెస్పాండెట్స్ క్లబ్ (ఎఫ్‌సీసీ) ఆఫ్ సౌత్ ఏసియా' నిర్వహిస్తున్న ఈ సమావేశంలో తన ప్రమేయమేమీ లేదని, అది ఒక ప్రైవేటు వ్యవహారమని భారతదేశం తేల్చేసింది. అందులో ఆమె వ్యక్తపరచబోయే అభిప్రాయాలతో తనకు నిమిత్తం లేదని భారత్ స్పష్టంచేయడంతో బంగ్లాదేశ్ ప్రధాని నుంచి మంత్రులూ దిగువస్థాయి నాయకులవరకూ అంతా సత్సంబంధాలు దెబ్బతింటాయంటూ హెచ్చరికలు చేస్తున్నారు, నర్మగర్భంగా ఏవేవో మాట్లాడుతున్నారు. హసీనా వ్యాఖ్యలు, ప్రసంగాలు, ఇంటర్వ్యూలు, ఆడియో వీడియో సందేశాలను ప్రచురించడం లేదా ప్రసారం చేయడాన్ని నిషేధిస్తూ, ఈ కట్టుతప్పినవారు కఠినశిక్షలకు అర్హులని బంగ్లాదేశ్ ప్రభుత్వం తన మీడియాను హెచ్చరించింది కూడా. అధికారంకోసం కాక, పతనమైపోతున్న బంగ్లాదేశ్‌ను తిరిగి నిలబెట్టేందుకే తాను స్వదేశానికి వెళ్ళదల్చుకున్నానని హసీనా ఈ సమావేశంలో చెప్పుకొచ్చారు. 2024 జులై--ఆగస్టు మధ్యకాలంలో జరిగిన విద్యార్థి ఉద్యమాన్ని కొందరు ఇతరత్రా లక్ష్యాలతో తప్పుదోవపట్టించి, హింసాత్మకంగా మార్చారని ఆరోపించారామె. తనను అధికారం నుంచి దించేయడానికి జరిగిన ఈ నిరసన వెనుక ఎవరి చేతులున్నాయో, ఏయే శక్తులున్నాయో చెప్పుకొచ్చారామె. ప్రస్తుత పాలకుల చేతిలో బంగ్లాదేశ్ 'నయా పాకిస్థాన్'గా అవతరిస్తోందని, పాకిస్థాన్ ఇంటలిజెన్స్ సంస్థ చక్రం తిప్పుతోందని అంటూ భారత్‌కు ప్రమాదకరంగా పరిస్థితులు తయారవుతున్నాయని ఆమె కుమారుడు సజీద్ వాజేద్ కూడా హెచ్చరిస్తున్నారు. రెండేళ్ళక్రితం హసీనా ఢిల్లీకి తరలివచ్చిన తరువాత బంగ్లాదేశ్‌లో సంభవించిన వరుస పరిణామాలతో ఉభయదేశాల సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. తాత్కాలిక పాలకుడుగా ఉన్న యూనిస్ రహ్మాన్ తనదేశాన్ని చైనా పాకిస్థాన్‌లకు చేరువచేసే పని ఆరంభించారు. బంగ్లాదేశ్ విముక్తిపోరాటాన్ని, పితామహుడు షేక్‌ముజబూర్ రహ్మాన్ చిహ్నాలను చెరిపివేసే ప్రయత్నాలు ఉధృతంగా సాగాయి. బీఎన్పీ అధికారంలోకి వచ్చిన తరువాత పాకిస్థాన్‌తో అంటకాగడం మరింత హెచ్చింది. వయసురీత్యా హసీనా గొంతు వణకవచ్చు, గతాన్ని గుర్తుచేసుకున్న పలు సందర్భాల్లో గద్గదస్వరంగా మారవచ్చు. అధికారకాంక్షతోనే ఆమె ఈ ప్రయాణం కట్టారని బంగ్లా ప్రస్తుత పాలకులు అంటున్నప్పటికీ, చావుకు సిద్ధపడి మరీ ఆమె ఈ నిర్ణయం తీసుకున్నారన్నది నిజం. పొరుగుదేశంలో ఉంటూ కూడా ప్రభావం చూపగలుగుతున్న ఆమె, మళ్ళీ తిరిగివస్తే ఎలా వ్యవహరించాలో, పరిస్థితులు ఏ విధంగా మారతాయో వారికి అర్థంకాకుండా ఉంది. ఆమె తిరిగివచ్చి, జైల్లో ఉన్నా కూడా క్షేత్రస్థాయిలో దాని ప్రభావం విస్తృతంగా ఉంటుందనీ, సమర్థవంతమైన నాయకత్వాన్ని, చివరకు అధికారిక గుర్తింపునూ కోల్పోయిన ఆమె పార్టీకి జవజీవాలు వస్తాయని కొందరివాదన. జైలు నిర్బంధాలు బంగ్లాదేశ్‌కు కొత్త కాదు. ప్రస్తుత ప్రధాని తారీఖ్ రహ్మాన్ తల్లి, మాజీ ప్రధాని ఖలేదాజియా అవినీతి ఆరోపణలతో అనేక సంవత్సరాల పాటు ఢాకా జైల్లో ఉన్నారు. ఇప్పుడు హసీనా కూడా తాను స్వదేశంలో కాలూనగానే, తనను జైల్లో తోయవచ్చు, ప్రాణాలు తీయవచ్చునని అంటూనే, దేనికైనా సిద్ధపడే ఉన్నానని స్పష్టంచేస్తున్నారు. ఆమెను అప్పగించవలసిందిగా భారతదేశాన్ని ఎన్నిసార్లు కోరినా ఫలితం లేకపోయిందని, డిసెంబరులో తాము కోరినదే జరగబోతోందని బంగ్లాదేశ్ నాయకులు అంటున్నారు. తిరిగివస్తానంటున్న హసీనాను కోర్టులో లొంగిపోకముందే అరెస్టు చేస్తామని బంగ్లాదేశ్ న్యాయమంత్రి ఇప్పటికే తేల్చేశారు. మరణశిక్షపడిన ఆమెకు మళ్ళీ కోర్టులను ఆశ్రయించే అవకాశం దక్కనిచ్చేది లేదన్నది ఆయన వ్యాఖ్యల సారాంశం. భారతదేశానికి పలు సవాళ్ళు విసిరే డిసెంబరు పరిణామాలు ఊహకు అందనివి.

# చేనేతకు 50 ఏళ్లకే పింఛన్

**మొదటిపేజీ తరువాయి -** పార్క్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. దేశం గర్వించే కళ చేనేత కళ అని, మన రాష్ట్రం ఇలాంటి కళలకు నిలయమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా కొత్తపేటలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. మన నేత కార్మికులు అగ్గిపెట్టెలో పట్టే చీర తయారు చేశారని గుర్తు చేశారు. "చీరాల కర్చీఫ్‌లు ఒకప్పుడు విదేశాలకు ఎగుమతి చేసేవారు. చీరాలను ఒకప్పుడు మినీ ముంబయి అనేవారు. అనేక చేనేత ఉత్పత్తులకు గుర్తింపు తీసుకొచ్చారు. 1.27లక్షల మంది ఈ రంగంపైనే ఆధారపడ్డారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా నేత కార్మికులు టీడీపీకే ఓటు వేశారు. సబ్సిడీపై చేనేతలకు విద్యుత్ ఇస్తామన్నాం, మాట నిలబెట్టుకున్నాం. చేనేతలకు 50 ఏళ్లకే పింఛన్ ఇస్తున్నాం. ఉప్పాడలో ప్రత్యేక మౌలిక సదుపాయాల ప్రాజెక్టు, మంగళగిరిలో హ్యాండ్లూమ్ పార్క్ ఏర్పాటు చేస్తున్నాం. చేనేతలకు రూ.25 వేలు ఇస్తున్నాం. అన్ని




వర్గాలకు సంక్షేమ కార్యక్రమాలు ఇచ్చాం. ఎన్డీయే ప్రభుత్వం బీసీలకు రుణపడి ఉంది. తప్పకుండా మీ రుణం తీర్చుకుంటాం. సంజీవని పేరుతో రూ.2.50 లక్షల ఆరోగ్య బీమా ఇస్తున్నాం. ఎవరికీ ఇబ్బంది లేని పరిపాలన అందిస్తామని హామీ ఇచ్చాం. రెండేళ్లలో మీ నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం" అని సీఎం చంద్రబాబు అన్నారు. "సూర్యలంక, బాపట్ల, చీరాలలో బెస్ట్ బీచ్‌లు ఉన్నాయి. శనివారం, ఆదివారం వస్తే హైదరాబాద్ నుంచి ఇక్కడి బీచ్‌లకే వస్తారు. మరో గోవా ఎక్కడో లేదు, చీరాల, సూర్యలంక మధ్యలో ఉంది. చీరాల పక్కన చిన్న ఎయిర్‌పోర్టు కడితే ప్రపంచం అంతా ఇక్కడికే రావాలి. రెండేళ్లలో సంక్షేమం కోసం రూ.లక్షా 50 వేలు ఖర్చు చేశాం. అభివృద్ధికి రూ.లక్షా 30 వేలు ఖర్చు చేశాం. ఒకప్పుడు పిల్లలంటే భారం, ఇప్పుడు పిల్లలంటే సంపద. రెండేళ్లలో రూ.22 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూలు జరిగాయి. రూ.12 లక్షల కోట్ల ప్రాజెక్టులు ప్రారంభమయ్యాయి. రూ.12 లక్షల కోట్ల ప్రాజెక్టులు పూర్తయితే 12 లక్షల ఉద్యోగాలు వస్తాయి. చదువుకుంటే ఉద్యోగం వస్తుందనే నమ్మకాన్ని ఇస్తున్నాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు సవిత, గొట్టిపాటి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు."

## డీఎస్సీ లీకేజీపై సీబీఐ విచారణకు భయమెందుకు?

**మొదటిపేజీ తరువాయి -**

పాల్పడుతోందని వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కుమారుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌ను కాపాడేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వాన్ని ఇంతగా దిగజార్చుతున్నారని ఆయన ఘాటుగా విమర్శించారు. డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణకు ప్రభుత్వం ఎందుకు వెనుకాడుతోందని సూటిగా ప్రశ్నించారు. ఈ మేరకు జగన్ ఒక ప్రకటన విడుదల చేశారు. డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ కోరుతూ విజయవాడలో శాంతియుతంగా రిలే నిరాహార దీక్ష చేస్తున్న వారిపై అధికార పార్టీ ఎమ్మెల్యే, ఆయన అనుచరులు దాడి చేసి, శిబిరాన్ని ధ్వంసం చేశారని జగన్ ఆరోపించారు. పోలీసుల కళ్లెదుటే ఈ దౌర్జన్యం జరిగిందని, టెంట్లు పీకేసి మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు సహా నిరుద్యోగులపై రాళ్లు, కోడిగుడ్లు, టమాటాలతో దాడి చేశారని పేర్కొన్నారు. మహిళలని కూడా చూడకుండా దాడులకు తెగబడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడులు కేవలం విజయవాడకే పరిమితం కాలేదని, రాష్ట్రవ్యాప్తంగా దీక్షా శిబిరాలపై నిర్బంధకాండ కొనసాగుతోందని జగన్ తెలిపారు. చిలకలూరిపేట, కనిగిరి, యాడికి, తాడిపత్రి, పలమనేరు, రేపల్లె, గుంటూరు, పొన్నూరు, వేమూరు, మాచర్ల, గురజాల, కందుకూరు, బాపట్ల వరకు పలుచోట్ల నిరసన శిబిరాలపై దాడులు చేసి, నాయకులను నిర్బంధించారని వివరించారు. శాంతియుతంగా ప్రశ్నించే హక్కును కూడా నిరుద్యోగ యువతకు లేకుండా చేశారని మండిపడ్డారు. డీఎస్సీ ప్రక్రియ పారదర్శకంగా జరిగిందని చెబుతున్నప్పుడు సీబీఐ విచారణకు ఎందుకు భయపడుతున్నారని ప్రభుత్వాన్ని నిలదీశారు.

ఈ సందర్భంగా జగన్ ప్రభుత్వం ముందు మూడు ప్రధాన డిమాండ్లు ఉంచారు.

1. డీఎస్సీ నియామకాల్లో జరిగిన అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తక్షణమే రాజీనామా చేయాలి.
2. ప్రస్తుతం రూ.9,000 కోట్లకు చేరిన విద్యా దీవెన, వసతి దీవెన బకాయిలను వెంటనే విడుదల చేయాలి.
3. ఎన్నికల మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ హామీ ప్రకారం నిరుద్యోగ యువతకు నెలకు రూ.3,000 చొప్పున గత రెండేళ్ల బకాయిలతో సహా నిరుద్యోగ భృతిని తక్షణమే చెల్లించాలి. "చంద్రబాబు గారూ... మీరు దీక్షా శిబిరాలను ధ్వంసం చేయవచ్చు, పోలీసులను ప్రయోగించి అరెస్టులు చేయించవచ్చు. కానీ డీఎస్సీ లీకేజీ ఆధారాలను చెరిపేయలేరు. నిరుద్యోగ యువతలో రగులుతున్న ఆగ్రహాన్ని అణచివేయలేరు. న్యాయం జరిగే వరకు ఈ పోరాటం ఆగదు" అని జగన్ తన ప్రకటనలో స్పష్టం చేశారు.

## ఒక దేశంపై దాడి జరిగితే మూడుదేశాలపై దాడి జరిగినట్టే

**మొదటిపేజీ తరువాయి -**

రక్షణను బలోపేతం చేయడం, సైనిక సహకారాన్ని మరింత లోతుగా విస్తరించడం ఈ ఒప్పందం ప్రధాన లక్ష్యం. ఈ ఒప్పందంలో భాగంగా ఉమ్మడి సైనిక విన్యాసాలు, శిక్షణ కార్యక్రమాలు, రక్షణ సాంకేతిక పరిజ్ఞానం బదిలీ, గూఢచార సమాచార మార్పిడి వంటి అంశాలు ఉన్నాయి. అయితే ఇది పూర్తిగా రక్షణాత్మక ఒప్పందమని, ఏ ఒక్క దేశానికీ వ్యతిరేకం కాదని టర్కీ అధికారి ఒకరు స్పష్టం చేశారు. ఈ కూటమిలో చేరాలనుకునే ఇతర ప్రాంతీయ భాగస్వాములకు తలుపులు తెరిచే ఉంటాయని, ఈ ఒప్పందం వల్ల టర్కీ నాటో సభ్యత్వం వంటి ఇప్పటికే ఉన్న ద్వైపాక్షిక, బహుపాక్షిక ఒప్పందాలకు ఎలాంటి ఇబ్బంది ఉండదని ఆయన వివరించారు. మక్కాలో జరిగిన ఈ ఒప్పందంపై సౌదీ యువరాజు మహ్మద్ బిన్ సల్మాన్, టర్కీ అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగాన్, పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ సంతకాలు చేశారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా ఉమ్రా చేసేందుకు సౌదీ వచ్చిన షరీఫ్, ఈ ఒప్పంద కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయనతో పాటు పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ ఆసిమ్ మునీర్ కూడా హాజరు కావడం గమనార్హం. దాదాపు ఏడాది కాలంగా జరుగుతున్న చర్చల ఫలితంగా ఈ ఒప్పందం రూపుదిద్దుకుంది. 2025 సెప్టెంబర్‌లో పాకిస్థాన్, సౌదీ అరేబియా మధ్య జరిగిన వ్యూహాత్మక ఒప్పందానికి ఇది కొనసాగింపుగా భావిస్తున్నారు. ఈ మూడు దేశాల మధ్య దశాబ్దాలుగా బలమైన సైనిక సంబంధాలు ఉన్నాయి. పశ్చిమాసియాలో ఇరాన్, దాని మిత్రపక్షాలైన హూతీలు, ఇరాకీ మిలీషియాల నుంచి సౌదీ, ఇతర గల్ఫ్ దేశాలపై క్షిపణి, డ్రోన్ దాడులు పెరుగుతున్న నేపథ్యంలో ఈ ఒప్పందం ప్రాధాన్యత సంతరించుకుంది. హర్మూజ్ జలసంధి వంటి కీలక సముద్ర మార్గాల్లో ఇంధన రవాణాకు ఆటంకాలు, ఇజ్రాయెల్-గాజా-లెబనాన్ ఉద్రిక్తతల నడుమ తమ భద్రతను పటిష్ఠం చేసుకునేందుకు ఈ దేశాలు ఏకమయ్యాయి. ముఖ్యంగా రక్షణ భాగస్వామ్యం కోసం కేవలం అమెరికాపై ఆధారపడటాన్ని తగ్గించుకోవాలన్న సౌదీ అరేబియా దీర్ఘకాలిక వ్యూహంలో ఇది ఒక కీలక ముందడుగుగా విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ కూటమిలోని మూడు దేశాలకు ప్రత్యేక బలాలు ఉన్నాయి. సౌదీ అరేబియాకు అపారమైన చమురు సంపద, ఇస్లాం పవిత్ర స్థలాలకు సంరక్షకుడిగా హోదా ఉంది. పాకిస్థాన్ అణ్వాయుధాలు కలిగిన ఏకైక ముస్లిం మెజారిటీ దేశం కాగా, టర్కీ నాటోలో రెండవ అతిపెద్ద సైన్యం, వేగంగా అభివృద్ధి చెందుతున్న రక్షణ పరిశ్రమను కలిగి ఉంది. మూడు ప్రధాన సున్నీ ముస్లిం దేశాలు భద్రతాపరంగా ఏకం కావడం రాజకీయంగా ఒక బలమైన సంకేతమని నిపుణులు పేర్కొంటున్నారు.

## నేత కార్మికులకు అండగా నిలుద్దాం

**మొదటిపేజీ తరువాయి -** కలిగిన చేతులకు గౌరవం ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ప్రతి చేనేత వస్త్రం మన సంస్కృతికి, చేతిపనితనానికి, స్వావలంబన స్ఫూర్తికి ప్రతిరూపమని పేర్కొన్న ఆయన, చేనేతను ఎంచుకోవడం ద్వారా మన సంప్రదాయాలను పరిరక్షించడంతో పాటు కార్మికుల జీవనోపాధిని బలోపేతం చేయవచ్చని చెప్పారు. చేనేత రంగానికి బ్రాండ్ అంబాసిడర్‌గా ఉండటం తనకు గర్వకారణమని వెల్లడించారు. చేనేత రంగానికి సాధికారత కల్పించేందుకు జనసేన పార్టీలో ప్రత్యేకంగా 'నేత కార్మికుల అభివృద్ధి విభాగం' ఏర్పాటు చేసినట్లు పవన్ తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వం నేతన్నల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ఉచిత విద్యుత్ తో పాటు రూ.25,000 ఆర్థిక సాయం అందించే 'నేతన్న సేవలో' పథకం వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని వివరించారు. ఇదే క్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపును ప్రస్తావిస్తూ.. యువత, కంటెంట్ క్రియేటర్లు చేనేత దుస్తులు ధరించి వీడియోలతో ప్రచారం కల్పించాలని, ప్రతి భారతీయుడు చేనేతను దైనందిన జీవితంలో భాగం చేసుకుని నేతన్నలకు అండగా నిలవాలని ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పిలుపునిచ్చారు.

## భయపడొద్దు, నేనున్నాను, ప్రధాని మోదీ భరోసా

**మొదటిపేజీ తరువాయి -** ఎంపీలు, ఎన్సీపీ (అజిత్ పవార్) సభ్యులు పాల్గొన్నారు. సభలో గందరగోళం కారణంగా కొత్త ఎంపీలకు మాట్లాడే అవకాశం రాకపోవడం అన్యాయమని ప్రధాని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ, పార్లమెంటును ప్రజాస్వామ్య దేవాలయంగా అభివర్ణించారు. సభా కార్యకలాపాలు సజావుగా సాగాల్సిన అవసరాన్ని ఆయన నొక్కిచెప్పారు. పార్లమెంటు చరిత్రను అధ్యయనం చేసి, చర్చలకు సిద్ధం కావాలని ఎంపీలకు సూచించారు. రాష్ట్రాలు అభివృద్ధి చెందితేనే దేశం పురోగమిస్తుందని పేర్కొంటూ, తమ నియోజకవర్గాల అభివృద్ధి పనుల నిమిత్తం నేరుగా ప్రధానమంత్రి కార్యాలయాన్ని సంప్రదించవచ్చని తెలిపారు. "ఎన్డీయే ఒక కుటుంబం. కూటమిలోని ప్రతి పార్టీకి, ప్రతి ఎంపీకి తగిన గౌరవం ఉంటుంది. నేను ప్రతి ఎంపీకి అండగా ఉంటాను" అని మోదీ హామీ ఇచ్చారు. అనంతరం ఆయన ప్రతి ఒక్కరితో వ్యక్తిగతంగా మాట్లాడారు. ముఖ్యంగా మహారాష్ట్రకు చెందిన షిండే వర్గం ఎంపీలతో మరాఠీలో సంభాషించడం విశేషం.

## రూ.500తో పాటు చిన్న నోట్లూ ఫేకే!

**మొదటిపేజీ తరువాయి -** నకిలీ నోట్లను భారీగా చలామణిలోకి తెచ్చి, భారత ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయాలనేది వారి ప్రణాళికగా తెలుస్తోంది. 'నకిలీ భారత కరెన్సీ నోట్లు' (ఎఫ్ఐసీఎన్) చలామణిని అరికట్టేందుకు అధికారులు కఠిన చర్యలు తీసుకుంటున్న వేళ, ఈ కొత్త ధోరణి వెలుగులోకి వచ్చింది. భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) విడుదల చేసిన 2025-26 వార్షిక నివేదిక ప్రకారం.. బ్యాంకింగ్ వ్యవస్థలో గుర్తించిన మొత్తం దొంగనోట్ల సంఖ్య 5.7 శాతం పెరిగింది. ముఖ్యంగా రూ.20 నకిలీ నోట్ల గుర్తింపు ఏకంగా 47.4 శాతం మేర పెరగడం ఆందోళన కలిగిస్తోంది. మరోవైపు అత్యధికంగా చలామణిలో ఉన్న రూ.500 నకిలీ నోట్లు ఇప్పటికీ అధిక సంఖ్యలోనే పట్టుబడుతున్నాయి. అయితే, రూ.100, రూ.50 నకిలీ నోట్ల సంఖ్యలో కొంత తగ్గుదల కనిపించగా, ఇప్పటికే రద్దయిన రూ.2000 నకిలీ నోట్ల చలామణి గణనీయంగా క్షీణించింది. ఈ పరిణామాల నేపథ్యంలో ఆర్బీఐ అప్రమత్తమైంది. నకిలీ నోట్లను గుర్తించే పద్ధతులపై బ్యాంకుల్లో నగదు నిర్వహణ సిబ్బందికి నిర్దేశిత గడువులోగా శిక్షణ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. ముఖ్యంగా సరిహద్దు జిల్లాల్లోని బ్రాంచ్‌లకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించింది. నకిలీ నోట్లను గుర్తించి, స్వాధీనం చేసుకోవడంలో విఫలమైతే, నోటు విలువను బట్టి జరిమానాలు ఉంటాయని హెచ్చరించింది. ఇటీవల దేశంలోని పలు రాష్ట్రాల్లో జరిగిన దాడుల్లో పెద్ద, చిన్న విలువ కలిగిన నకిలీ నోట్లు పట్టుబడగా, స్థానిక నెట్‌వర్క్‌ల ద్వారా వీటిని ముద్రిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ నెట్‌వర్క్‌లను అరికట్టేందుకు నిఘాను ముమ్మరం చేసినట్లు దర్యాప్తు సంస్థలు తెలిపాయి.

## సీఎం రేవంత్‌కు కేటీఆర్ బహిరంగ లేఖ!

**మొదటిపేజీ తరువాయి -** హయాంలో వేలాది చేనేత కుటుంబాలకు ఆర్థిక ధీమానిచ్చిన 'నేతన్న బీమా', 'నేతన్నకు చేయూత' వంటి గొప్ప పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసి నేతన్నలను కోలుకోలేని దెబ్బతీసిందని తన లేఖలో ఆయన మండిపడ్డారు. బతుకమ్మ చీరలు, స్కూల్ యూనిఫారాల తయారీ ఆర్డర్లను పక్కనబెట్టి, కమీషన్ల కోసం ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతున్నారని విమర్శించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ హామీ ఇచ్చిన రూ.18 వేల ఆర్థిక సాయం, రూ.లక్ష వ్యక్తిగత రుణమాఫీ, 5 శాతం జీఎస్టీ రీయింబర్స్‌మెంట్ హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కేటీఆర్ దుయ్యబట్టారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బోర్డులను రద్దు చేసి, జీఎస్టీ విధించి దెబ్బతీస్తే.. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న పథకాలను నిలిపివేసి నేతన్నలను మోసం చేసిందని ఆరోపించారు. ప్రభుత్వం ఇప్పటికైనా కక్షపూరిత వైఖరి వీడి, రద్దు చేసిన పథకాలను తక్షణమే పునరుద్ధరించి నేతన్న కుటుంబాలకు అండగా నిలవాలని ఆయన డిమాండ్ చేశారు.

## పగలే రాత్రిగా మారే అద్భుతం

**మొదటిపేజీ తరువాయి -** అద్భుత దృశ్యం యూరప్ ప్రధాన భూభాగంపై దశాబ్దాల తర్వాత కనువిందు చేయనుండటం విశేషం. ఈ గ్రహణం సమయంలో చంద్రుడు సూర్యుడిని పూర్తిగా కప్పివేయడంతో, నిర్దిష్ట ప్రాంతాల్లో కొద్ది నిమిషాల పాటు పగలే రాత్రిని తలపించేలా వాతావరణం మారిపోతుంది. ఈ సంపూర్ణ సూర్యగ్రహణ మార్గం రష్యాలోని ఉత్తర ప్రాంతంలో ప్రారంభమై, ఆర్కిటిక్, గ్రీన్‌లాండ్, ఐస్‌లాండ్‌లోని పశ్చిమ భాగం మీదుగా ప్రయాణిస్తుంది. అనంతరం స్పెయిన్‌లోని ఉత్తర, తూర్పు ప్రాంతాలు, పోర్చుగల్‌లోని ఈశాన్య భాగంలోకి ప్రవేశిస్తుంది. దీంతో స్పెయిన్‌లోని బిల్బావో, జరగోజా, వాలెన్సియా, పాల్మా డి మల్లోర్కా వంటి నగరాలతో పాటు ఐస్‌లాండ్‌లోని కొన్ని ప్రాంతాల్లో పగటిపూట పూర్తి చీకట్లు అలుముకుంటాయి. సంపూర్ణ గ్రహణం గరిష్ఠంగా 2 నిమిషాల 18 సెకన్ల పాటు కొనసాగుతుందని అంచనా. స్పెయిన్‌లో సూర్యాస్తమయానికి ముందు సాయంత్రం వేళ ఈ గ్రహణం ఏర్పడుతుండగా, ఐస్‌లాండ్‌లో మాత్రం సూర్యుడు ఆకాశంలో ఎత్తులో ఉన్నప్పుడే కనిపిస్తుంది. సంపూర్ణ గ్రహణ మార్గంలో లేని ప్రాంతాల్లో పాక్షిక సూర్యగ్రహణం కనిపిస్తుంది. యూరప్‌లోని యూకే, ఫ్రాన్స్, జర్మనీ, స్కాండినేవియా దేశాలతో పాటు ఉత్తర అమెరికాలోని కొన్ని భాగాలు, వాయువ్య ఆఫ్రికాలో పాక్షిక గ్రహణాన్ని వీక్షించవచ్చు. ఈ ప్రాంతాల్లో చంద్రుడు సూర్యుడిని పాక్షికంగా కప్పివేస్తాడు. గ్రహణం సమయంలో సూర్యుడి బాహ్య వాతావరణమైన 'కరోనా'పై అధ్యయనం చేసేందుకు శాస్త్రవేత్తలు సన్నాహాలు చేస్తున్నారు. ఇదే సమయంలో పెర్సీడ్ ఉల్కాపాతం కూడా గరిష్ఠం స్థాయికి చేరనుండటంతో ఆకాశంలో అద్భుత దృశ్యాలు ఆవిష్కృతం కానున్నాయి. సూర్యగ్రహణాన్ని నేరుగా కంటితో చూడటం అత్యంత ప్రమాదకరం. పాక్షిక గ్రహణం సమయంలో తప్పనిసరిగా ఐఎస్ఓ-సర్టిఫైడ్ ఎక్లిప్స్ గ్లాసెస్ లేదా ప్రత్యేక ఫిల్టర్లు ఉపయోగించాలి. కేవలం సంపూర్ణ గ్రహణ మార్గంలో ఉన్నవారు, సూర్యుడు పూర్తిగా కప్పబడిన ఆ కొద్ది నిమిషాలు మాత్రమే ఎలాంటి రక్షణ లేకుండా గ్రహణాన్ని వీక్షించవచ్చని శాస్త్రవేత్తలు స్పష్టం చేశారు. మిగతా సమయాల్లో నేరుగా చూడటం వల్ల కంటి చూపు శాశ్వతంగా దెబ్బతినే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

## వర్షాలు సమృద్ధిగా కురిసి రైతాంగం సుభిక్షంగా ఉండాలి



**మొదటిపేజీ తరువాయి -** సాయంత్రం 3:20 నుంచి 3:24 నిమిషాల మధ్య పూర్ణాహుతి కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డితో పాటు పలువురు మంత్రులు హాజరు కానున్నారు. 108 మంది రుత్వికులు, 11 హోమగుండాలు, వేద పండితులు, అర్చక బృందం ఈ యాగంలో పాల్గొంటారని దేవాదాయ శాఖ తెలిపింది. రాష్ట్రంలో పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ఎల్ నినో ప్రభావం తొలగిపోయి ప్రజలు సుభిక్షంగా ఉండాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఇతర ప్రాజెక్టుల్లో నీరు చేరినప్పటికీ శ్రీశైలం నుంచి నీటి విడుదల కాకపోవడంతో నాగార్జునసాగర్ ప్రస్తుతం డెడ్ స్టోరేజ్‌లోనే ఉంది. శ్రీశైలం నిండటానికి మరో వారం రోజులు పట్టే అవకాశం కనిపిస్తుంది. సాగర్ కింద దాదాపు 22 లక్షల ఎకరాలకు సాగునీరు అందాల్సి ఉండటంతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలిసారిగా నిర్వహిస్తున్న వరుణ యాగంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. "ఈ నెల 10న వరుణ యాగం నిర్వహించాలని సీఎం రేవంత్ నిర్ణయం తీసున్నారు. నాగార్జునసాగర్ డ్యామ్ తీరంలోని విజయవిహార్ ప్రాంగణంలో యాగం చేస్తాం. యాదగిరిగుట్ట దేవస్థానం అర్చకులు, వేద పండితులు ఈ వరుణ యాగానికి ముహూర్తం ఖరారు చేశారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో యాగ క్రతువుల నిర్వహణ ఉంటుంది. నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సారథ్యంలో వరుణ యాగం ప్రారంభమవుతుంది. 10న సాయంత్రం జరిగే పూర్ణాహుతి కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొంటారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని కాంక్షిస్తూ వరుణ యాగం నిర్వహించతలపెట్టాం" - మన్నె సత్యనారాయణ రెడ్డి, యాదాద్రి ధర్మకర్తల మండలి ఛైర్మన్

# జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీ ఒంటరి పోరు

**మొదటిపేజీ తరువాయి -** రావు స్పష్టం చేశారు. రానున్న ఎన్నికల్లో ఎటువంటి పొత్తులు లేకుండానే బరిలోకి దిగుతామని ఆయన ప్రకటించారు. ఢిల్లీలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్‌తో భేటీ అనంతరం రామచందర్ రావు మీడియాతో మాట్లాడారు. "తెలంగాణలో బీజేపీ ఎవరితోనూ పొత్తులు పెట్టుకోదు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తాం" అని ఆయన ఉద్ఘాటించారు. రాష్ట్ర పార్టీ నేతల మధ్య విభేదాలు లేవని, కేవలం అభిప్రాయ భేదాలు మాత్రమే ఉన్నాయని పేర్కొన్నారు. సరైన సమయం చూసి పలువురు కీలక నేతలు బీజేపీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వంలో



పెరుగుతున్న అవినీతిపై పోరాడాలని, అధికారంలోకి వచ్చేందుకు పక్కా రోడ్‌మ్యాప్ సిద్ధం చేసుకోవాలని జాతీయ నాయకత్వం తమకు సూచించినట్లు రామచందర్ రావు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు, ఆరు గ్యారెంటీల అమలు తీరును ప్రజల్లోకి బలంగా తీసుకెళతామని చెప్పారు. అసెంబ్లీ సమావేశాల అనంతరం ఎంపీలు, ఎమ్మెల్యేలతో మరోసారి సమావేశం ఉంటుందని ఆయన తెలిపారు. అన్ని మండలాల్లో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆయన వివరించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో తెలంగాణలో 'డబుల్ ఇంజిన్ సర్కార్'ను ఏర్పాటు చేయడమే తమ అంతిమ లక్ష్యమని పునరుద్ఘాటించారు. రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికలు రాష్ట్రంలో పార్టీ బలాన్ని నిరూపించుకోవడానికి ఒక కీలకమైన మైలురాయిగా నిలుస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు.

## తనను కలవాలన్న 90 ఏళ్ల వృద్ధురాలి ఆకాంక్ష నెరవేర్చిన సీఎం చంద్రబాబు

ముఖ్యమంత్రి చంద్రబాబు తన చీరాల పర్యటనలో మానవత్వాన్ని, కళ పట్ల గౌరవాన్ని చాటుకున్నారు. తనను కలవాలని సోషల్ మీడియాలో కోరిన 90 ఏళ్ల వృద్ధురాలిని ప్రత్యేకంగా పిలిపించుకుని పలకరించడంతో పాటు, మగ్గంపై తన చిత్రాన్ని నేసిన చేనేత దంపతులను అభినందించారు. ఈ రెండు సంఘటనలు ఆయన పర్యటనలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వివరాల్లోకి వెళితే, చీరాలకు చెందిన 90 ఏళ్ల పుష్పావతి అనే వృద్ధురాలు ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఒక ఫోటో దిగాలన్న తన చిరకాల వాంఛను సామాజిక మాధ్యమాల ద్వారా వ్యక్తం చేశారు. ఈ విషయం ముఖ్యమంత్రి దృష్టికి వెళ్లడంతో ఆయన వెంటనే స్పందించారు. తన చీరాల పర్యటనలో తప్పకుండా కలుస్తానని ఎక్స్ వేదికగా హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం, పర్యటన సందర్భంగా పుష్పావతిని ప్రత్యేకంగా పిలిపించి ఆప్యాయంగా మాట్లాడారు. ఆమెతో కలిసి ఫోటో దిగి ఆమె కోరికను నెరవేర్చారు. సీఎం తనను గుర్తుపెట్టుకుని పిలిచి మాట్లాడటంతో ఆ వృద్ధురాలు ఆనందంతో అబ్బురపడ్డారు. అదేవిధంగా, శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్లకు చెందిన చేనేత కుటుంబం నాగేశ్వరరావు, లక్ష్మీ దంపతులు కూడా ముఖ్యమంత్రిని కలిశారు. వారు ఎంతో నైపుణ్యంతో మగ్గంపై వస్త్రం రూపంలో చంద్రబాబు చిత్రపటాన్ని నేశారు. వారి కళా ప్రతిభను చూసి ముగ్ధుడైన ముఖ్యమంత్రి, ఆ దంపతులను ప్రత్యేకంగా అభినందించారు. వారి నైపుణ్యాన్ని ప్రశంసిస్తూ ప్రోత్సాహం అందించారు. సామాన్యుల ఆకాంక్షలకు, కళాకారుల ప్రతిభకు సీఎం ఇస్తున్న విలువకు ఈ



సంఘటనలు నిదర్శనమని పలువురు అభిప్రాయపడుతున్నారు.

ఆంధ్ర జననాడు
తెలుగు దినపత్రిక
శనివారం 08 - 08 - 2026

# అధికారులు ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించాలి

**"వన్ మంత్ -- ఫోర్ విజిట్" లో భాగంగా**

**ఉదిరిపికొండలో ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమంలో**

**పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్**

**ప్రత్యేక పిజిఆర్ఎస్ ద్వారా ప్రజా సమస్యలు**

**అక్కడికక్కడే పరిష్కారం**






**అనంతపురం, ఆంధ్రజననాడు ఆగస్టు 7:** అధికారులు ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు.శుక్రవారం కూడేరు మండలం లోని కుదిరిపికొండ గ్రామంలో శుక్రవారం ఉదయం అనంతపురం ఆర్ డి ఓ ప్రేమత కుమార్ తో కలిసి "వన్ మంత్ ఫోర్ విజిట్" కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కారవేదికకార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాలతో పాటు, ప్రతి నెల ఒక నియోజకవర్గాన్ని ఎంపిక చేసి అక్కడ వరుసగా నాలుగు వారాల పాటు ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదికలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఏ ఒక్కరు కూడా సమస్యలతో బాధపడకూడదనే ఉద్దేశంతో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున అధికారులు ప్రజలు సమర్పించిన ప్రతి అర్జీని క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. తీసుకుంటున్న చర్యలను నేరుగా ప్రజలకు తెలియజేయాలని స్పష్టం చేశారు. అర్జీలు సమర్పించిన వారికి తప్పకుండా రసీదులు ఇవ్వాలన్నారు. ఇళ్లు, స్థలాలు, పెన్షన్లు, రెవెన్యూ అంశాలు, భూమి వివాదాలు సహా ప్రజలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను ఈ వేదిక ద్వారా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు.ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంపై అధిక ప్రాధాన్యతనిస్తోందని ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించి, అవసరమైన చోట వ్యక్తిగతంగా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. అర్జీల పరిష్కార పురోగతిపై నిరంతర సమీక్ష ఉంటుందన్నారు.ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు అక్కడికక్కడేపరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అలాగే చట్టపరంగా సమస్యల పరిష్కారానికి ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. గతంలో జిల్లా కేంద్రానికే పరిమితమైన గ్రీవెన్స్ వ్యవస్థను ఇప్పుడు నియోజకవర్గ స్థాయికి విస్తరించడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించే అవకాశం కలిగిందన్నారు. నెలలో వచ్చే నాలుగు వారాల్లో ఒక్కో మండలంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, ప్రజల సమస్యలను నేరుగా స్వీకరించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామనిజిల్లా తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో పరిష్కరించగల అంశాలను అక్కడికక్కడే పరిష్కరించడంతో పాటు, జిల్లా మరియు రాష్ట్ర స్థాయి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందకుండా తమ సమస్యలను అధికారులకు వివరించి, ఈ ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఇంకా ఈ కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశించారు. కోర్టు కేసులు మినహాయించి మొత్తం 219 ఫిర్యాదులు రాగా ఇందులో 139 వరకు పరిష్కరించబడినవని 80 వరకు వివిధ కారణాలవల్ల తిరస్కరించ బడినవని ఇంకనూ 58 దాకా ఉన్న ఫిర్యాదులను పరిశీలించి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కూడేరు తాసిల్దార్ మోహన్ కుమార్, డిప్యూటీ ఎంపీడీవో జిలాన్ భాష, సిడిపిఓ శ్రీదేవి, ఎంఈఓ మహమ్మద్ గౌస్, ఐసిడిఎస్ సూపర్వైజర్ సురేఖ, ఏపీ ఎస్పీడీసీఎల్ ఏఈ శ్రీనివాసులు, పంచాయతీరాజ్ ఏఈ రమణయ్య, ఏపీవో పోలేరయ్య, స్థానిక నాయకులు మహేష్ జల్లిపల్లి చంద్ర,గ్రామ ప్రజలు అర్జీదారులుతదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## గుత్తి - గుంతకల్లు జాతీయ రహదారి టెండర్ ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేసి పనులు ప్రారంభించమని కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కోరిన అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

**అనంతపురం అభివృద్ధి కోసం కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ వినతులు**

**జాతీయ రహదారి విస్తరణ, సర్వీస్ రోడ్లు, లింక్ రోడ్లు, అండర్‌పాస్‌లపై తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి**



**న్యూఢిల్లీ, ఆంధ్రజననాడు, ఆగస్టు 07 :** అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల రవాణా సౌకర్యాల మెరుగుదల, రోడ్డు భద్రత, పట్టణ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ వాల్మీకి కేంద్ర రహదారుల రవాణా మరియు జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలిసి 3 కీలక వినతిపత్రాలను సమర్పించారు. అనంతపురం జిల్లా భవిష్యత్ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత కలిగిన జాతీయ రహదారి ప్రాజెక్టులను వేగవంతం చేయాలని, ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని ఎంపీ కోరారు.హైదరాబాద్--బెంగళూరు జాతీయ రహదారి (-44) విస్తరణకు ప్రాధాన్యత ఇవ్వాలి : హైదరాబాద్--బెంగళూరు మధ్య ఉన్న చీఎ-44 దేశంలో అత్యంత రద్దీగా ఉండే జాతీయ రహదారులలో ఒకటని ఎంపీ పేర్కొన్నారు. ప్రస్తుతం నాలుగు లేన్లుగా ఉన్న ఈ మార్గం సామర్థ్యానికి మించి వాహన రాకపోకలు సాగుతున్నందున తరచూ ట్రాఫిక్ సమస్యలు, ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని వివరించారు.ఈ రహదారిని విస్తరించేందుకు గతంలో డీపీఆర్‌లు సిద్ధమైనప్పటికీ ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదని గుర్తుచేస్తూ, తక్షణమే పరిపాలనా, ఆర్థిక అనుమతులు మంజూరు చేసి ప్రాధాన్యత ఆధారంగా విస్తరణ పనులు ప్రారంభించాలని కోరారు అలాగే గుత్తి - గుంతకల్లు జాతీయ రహదారి టెండర్ ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేసి పనులు ప్రారంభించమని కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ గారిని ఎంపీ గారు కోరారు.అనంతపురం పట్టణంలో చీఎ-44పై సర్వీస్ రోడ్లు, వాహన అండర్‌పాస్‌లలో మార్పులు అవసరం : అనంతపురం పట్టణ పరిధిలోని సాక్షి కార్యాలయం అండర్‌పాస్ నుంచి ప్రసన్నాయపల్లి అండర్‌పాస్ వరకు సుమారు 750 మీటర్ల మేర సర్వీస్ రోడ్డు లేకపోవడం వల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎంపీ తెలిపారు. ఈ కారణంగా ప్రధాన రహదారిని దాటాల్సి రావడంతో ప్రమాదాల ముప్పు పెరుగుతోందని వివరించారు. ఈ నేపథ్యంలో ఆ ప్రాంతంలో సర్వీస్ రోడ్డును పూర్తి చేయాలని కోరారు.అదేవిధంగా ప్రసన్నాయపల్లి వద్ద ప్రతిపాదిత వాహన అండర్‌పాస్‌ను ప్రస్తుతం నిర్ణయించిన ప్రదేశం నుంచి ప్రధాన క్రాస్‌రోడ్డు సమీపానికి మార్చాలని సూచించారు.42 -- 544డి మధ్య నేరుగా లింక్ రోడ్డు నిర్మాణం చేపట్టాలి: అనంతపురం నగర ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారంగా చీఎ-44, చీఎ-42, మరియు చీఎ-544ణలను అనుసంధానించే "తూర్పు బైపాస్" (ఝుర్ దీఎఝుంం) నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ బైపాస్‌ను అనంతపురం--తాడిపత్రి రహదారి నుంచి అనంతపురం--చెన్నై రహదారికి అనుసంధానించేలా ప్రతిపాదించారు. దీని ద్వారా పట్టణంలోకి వచ్చే సిమెంట్ లారీలు, ఇతర భారీ రవాణా వాహనాలను నగరానికి వెలుపలే మళ్లించడం సాధ్యమై, ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గడంతో పాటు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని తెలిపారు. అలాగే అనంతపురం నగర విస్తరణకు ఈ ప్రాజెక్టు దోహదపడుతుందని పేర్కొంటూ, బైపాస్ నిర్మాణానికి అవసరమైన నిధులను త్వరితగతిన మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.అనంతపురం సమగ్ర అభివృద్ధే లక్ష్యం : అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు సురక్షితమైన, ఆధునిక రవాణా సదుపాయాలు అందించడమే తన ప్రధాన లక్ష్యమని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఈ ప్రతిపాదనలను సానుకూలంగా పరిశీలించి తక్షణ చర్యలు తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ ప్రాజెక్టులు అమలైతే అనంతపురం నగర ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించడంతో పాటు ప్రజల ప్రయాణ సౌకర్యాలు మెరుగుపడతాయని, పారిశ్రామిక, వాణిజ్య, ఆర్థిక అభివృద్ధికి కొత్త దిశ లభిస్తుందని ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ పేర్కొన్నారు.

## జనతా వారధిలో ప్రజలతో ముఖాముఖి... సమస్యల పరిష్కారానికి మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక చొరవ

**జనతా వారధిలో ప్రజల అర్జీలు స్వీకరించిన మంత్రి సత్యకుమార్ యాదవ్...**

**అర్జీ స్వీకరణ కాదు... సమస్యకు పరిష్కారమే లక్ష్యం -- మంత్రి సత్యకుమార్ యాదవ్**

**ప్రజల నమ్మకమే మా బలం... సమస్యల పరిష్కారమే మా లక్ష్యం -- మంత్రి సత్యకుమార్ యాదవ్**

**ప్రజలే ప్రాధాన్యం... సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం -- మంత్రి సత్యకుమార్ యాదవ్**






**ధర్మవరం, ఆంధ్రజననాడు, ఆగస్టు 07:-** ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన జనతా వారధి కార్యక్రమంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ పాల్గొని నియోజకవర్గంలోని వివిధ గ్రామాలు, మండలాలు, పట్టణ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల వినతులను స్వయంగా స్వీకరించి వారి సమస్యలను ఓర్పుగా విన్నారు. ప్రజలకు ప్రభుత్వం మరింత చేరువ కావాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న జనతా వారధి కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. తమ సమస్యలను నేరుగా మంత్రికి వివరించే అవకాశం లభించడంతో ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించిన మంత్రి సత్యకుమార్ యాదవ్, సమస్యల స్వరూపాన్ని తెలుసుకొని సంబంధిత శాఖల అధికారులతో వెంటనే సమన్వయం చేసి పరిష్కార దిశగా చర్యలు ప్రారంభించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా భూ సంబంధిత అంశాలు, రెవెన్యూ సమస్యలు, తాగునీటి సౌకర్యం, రహదారుల అభివృద్ధి, విద్యుత్ సమస్యలు, పింఛన్లు, రేషన్ కార్డులు, ఆరోగ్య సేవలు, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలకు సంబంధించిన వినతులు పెద్ద సంఖ్యలో అందాయి. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి లేకుండా సమస్యలను నేరుగా స్వీకరించి, వాటి పరిష్కారానికి వేగవంతమైన చర్యలు చేపట్టేలా అధికారులను మంత్రి ఆదేశించారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ... ప్రజల సమస్యలను వినడం మాత్రమే కాదు... వాటికి శాశ్వత పరిష్కారం చూపించడమే ప్రజాప్రతినిధిగా నా బాధ్యత. ప్రతి అర్జీని బాధ్యతగా తీసుకొని, ప్రతి సమస్యకు పరిష్కారం చూపే వరకు నిరంతరం పర్యవేక్షిస్తాం. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా పారదర్శకంగా, జవాబుదారీతనంతో పనిచేయడమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం అని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు కూడా సమానంగా ముందుకు తీసుకెళ్తున్నామని మంత్రి తెలిపారు. ధర్మవరం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నిలిపేందుకు ప్రజల సహకారంతో మరింత కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, వివిధ గ్రామాలు మరియు వార్డుల నుంచి వచ్చిన అర్జీదారులు పాల్గొన్నారు.

# ధర్మవరంలో విద్యా విప్లవానికి శ్రీకారం

**'విద్యా వికాసం -- విద్యా వాహిని' కార్యక్రమాలను ప్రారంభించిన మంత్రి సత్యకుమార్ యాదవ్**

**30 పంచాయతీలు.. 40 ప్రభుత్వ పాఠశాలల్లో సమగ్ర విద్యా శిక్షణ -- ప్రభుత్వ విద్యార్థుల భవిష్యత్తుకు కొత్త దిశ**





**ధర్మవరం, ఆగస్టు 7 ఆంధ్ర జననాడు :** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల్లో అపారమైన ప్రతిభ దాగి ఉందని, వారికి సరైన మార్గదర్శకత్వం, నాణ్యమైన విద్య, వ్యక్తిత్వ వికాసం, ఆత్మవిశ్వాసం కల్పిస్తే వారు దేశానికి నాయకులుగా ఎదుగుతారని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ అన్నారు.శుక్రవారం ధర్మవరంలోని శ్రీ గణేష్ మున్సిపల్ పాఠశాలలో సంస్కృతి సేవా సమితి సహకారంతో ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'విద్యా వికాసం -- విద్యా వాహిని' కార్యక్రమాలను మంత్రి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో మమేకమై వారి సందేహాలు తెలుసుకుంటూ ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా సూచనలు చేశారు.విద్యార్థి దశలో వేసుకునే పునాదులే భవిష్యత్తును నిర్ణయిస్తాయని పేర్కొన్న మంత్రి, చదువుతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సృజనాత్మకత, తెలుగు, ఇంగ్లీష్, గణితంపై పట్టు సాధించాలని సూచించారు. క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ పాల్గొంటూ ప్రతిరోజూ కొత్త విషయాలు నేర్చుకోవాలని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను గౌరవించాలని విద్యార్థులకు సూచించారు.ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొంటూ, ధర్మవరం నియోజకవర్గంలోని 2,087 మంది పదో తరగతి విద్యార్థులకు రూ.98 లక్షల వ్యయంతో ఉచిత సైకిళ్లు పంపిణీ చేయడంతో పాటు పరీక్ష ఫీజులు కూడా చెల్లించినట్లు తెలిపారు. పాఠశాలల్లో మరుగుదొడ్లు, ఆర్వో ప్లాంట్ల ఏర్పాటుతో మెరుగైన విద్యా వాతావరణం కల్పిస్తున్నామని చెప్పారు.యువతకు ఉపాధి కల్పనలో భాగంగా నిర్వహించిన మెగా జాబ్ మేళా ద్వారా సుమారు 2,400 మందికి ఉద్యోగ అవకాశాలు లభించాయని, బ్యాంకింగ్ ఉద్యోగాల కోసం గ్రామీణ యువతకు ఉచిత కోచింగ్, వసతి అందిస్తున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా 25 మంది యువతకు సివిల్ సర్వీసెస్ పరీక్షలకు పూర్తిగా ఉచిత శిక్షణ, వసతి కల్పిస్తూ ధర్మవరం నుంచి ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు రావాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు చెప్పారు.సంస్కృతి సేవా సమితి, ఏకలవ్య ఫౌండేషన్ సంయుక్తంగా అమలు చేస్తున్న 'విద్యా వికాసం' కార్యక్రమం ద్వారా 30 పంచాయతీల్లో పాఠశాల అనంతరం ఉచిత విద్యా సహాయం, 'విద్యా వాహిని' ద్వారా 40 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో వ్యక్తిత్వ వికాసం, కెరీర్ గైడెన్స్, పోటీ పరీక్షల అవగాహన, సృజనాత్మక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో రూ.2.47 కోట్లతో ఉచిత కంటి శస్త్రచికిత్సలు, రూ.1.87 కోట్లతో ఉచిత మోకాళ్ల మార్పిడి శస్త్రచికిత్సలు, దివ్యాంగులకు కృత్రిమ అవయవాల పంపిణీ, గ్రామీణ ప్రాంతాల్లో ఆర్వో ప్లాంట్లు, వాటర్ ఏటీఎంల ఏర్పాటు, హరిత ధర్మవరం వంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయని మంత్రి వివరించారు."కలలు కనండి... వాటిని నిజం చేసుకునేందుకు ప్రతిరోజూ కష్టపడండి. చదువు, క్రమశిక్షణ, ఆరోగ్యం, మంచి నడవడిక, పెద్దల పట్ల గౌరవం అనే ఐదు విలువలను జీవితంలో అలవర్చుకుంటే ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించగలడు. ధర్మవరాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ విద్యా నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం" అని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంస్కృతి సేవా సమితి కార్యదర్శి ఒంటేరు శ్రీనివాస్ రెడ్డి, ఏకలవ్య ఫౌండేషన్ ప్రతినిధులు, పాఠశాల ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గుత్తి పెన్షన్ భవనంలో భారత దేశానికి జాతీయ గీతాన్ని అందించిన రవీంద్ర నాథ్ ఠాగూర్ గారి ఘనంగా 85వ వర్ధంతి కార్యక్రమం



**గుత్తి, ఆగస్టు 7 (ఆంధ్ర జననాడు):** గుత్తి పట్టణంలో ని ఫుట్బాల్ గ్రౌండ్లో రవీంద్ర నాథ్ ఠాగూర్ 85వ వర్ధంతి కార్యక్రమం పెన్షన ర్ల అసోసియేట్ ప్రెసిడెంట్ స్వర్ణాంబా, కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు ,జాయింట్ సెక్రటరీ లక్ష్మి నారాయణ రెడ్డి రవీంద్ర నాథ్ ఠాగూర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. వక్తలు మాట్లాడుతూ ఈయన ప్రముఖ విశ్వ కవి,బహుముఖ ప్రజ్ఞాశాలి.1913లో ఆయన రచించిన "గీతాంజలి" కావ్యానికి ప్రతిష్టాత్మక నోబెల్ బహుమతి లభించింది. ఈ గౌరవం పొందిన తొలి ఆషియా వాసిగా టాగోర్ చరిత్ర సృష్టించారు. భారత దేశపు "జన గణ మన" బాంగ్లా దేశపు 'అమర సోనారా బంగ్లా' జాతీయ గీతాలను ఆయనే రచించారు. వీరికి ఇతర పేర్లు బానుసింహ.వీరి పౌరసత్వం కూడా బ్రిటిష్ ఇండియన్ .వీరు వృత్తులు కవి నవలా రచయిత, నాటక రచయిత, స్వర కర్త, చిత్ర కారుడు, తత్వ వేత్త, సామాజిక సంస్కర్త, విద్యా వేత్త, భాషా వేత్త, వ్యాకరణ వేత్త. వీరు ఆగస్టు ,07,1941లో మరణించారు అని కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెన్షన ర్స్ అసోసియేట్ ప్రెసిడెంట్ స్వర్ణాంబా, కోశాధికారి జెన్నే కుల్లాయి బాబు,లక్ష్మి నారాయణ రెడ్డి, గోవిందప్ప, గౌరవాధ్యక్షులు ఫక్రుద్దీన్, చెన్నారెడ్డి, నారాయణ శెట్టి, దేవదాస్,ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి అర్జీకి పరిష్కారమే లక్ష్యం

**ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పొద్దు.. అధికారులకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆదేశం**

**ప్రజా గ్రీవెన్స్‌లో 12 వినతులు స్వీకరణ.. విద్యుత్, రెవెన్యూ సమస్యలే అధికం**





**పుట్టపర్తి, ఆగస్టు 7 ఆంధ్ర జననాడు :** ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించి, ఏ ఒక్క అర్జీ కూడా పెండింగ్‌లో ఉండకుండా బాధ్యతాయుతంగా స్పందించాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వ అధికారులను ఆదేశించారు. ప్రజలను చిన్న చిన్న సమస్యల కోసం కార్యాలయాల చుట్టూ తిప్పకుండా, నిర్ణీత గడువులోనే పరిష్కారాలు అందించాలని సూచించారు.శుక్రవారం పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమంలో నియోజకవర్గం నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఎమ్మెల్యే నేరుగా వినతిపత్రాలు స్వీకరించారు. తాగునీటి సమస్యలు, భూ వివాదాలు, పెన్షన్లు, రెవెన్యూ, విద్యుత్, రోడ్లు, సంక్షేమ పథకాలు తదితర అంశాలపై ప్రజలు తమ సమస్యలను ఆమె దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజల సమస్యలను పరిష్కరించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని అన్నారు. ప్రతి అర్జీని సంబంధిత శాఖ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత గడువులో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా, జవాబుదారీతనంతో విధులు నిర్వహించాలని అధికారులకు సూచించారు.కూటమి ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన పాలన అందించడమే లక్ష్యంగా పనిచేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎలాంటి సంకోచం లేకుండా నేరుగా తమను సంప్రదించవచ్చని భరోసా ఇచ్చారు.ఈ ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమంలో మొత్తం 12 అర్జీలు స్వీకరించారు. వాటిలో విద్యుత్ శాఖకు సంబంధించినవి 6, రెవెన్యూ శాఖకు సంబంధించినవి 5, పోలీస్ శాఖకు సంబంధించినది 1 అర్జీ ఉన్నట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ విజయ్ కుమార్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, కృష్ణారెడ్డి, మురళీధర్ రెడ్డి, గడ్డం రమణారెడ్డి, సురేష్, అంబులెన్స్ రమేష్, వెంకటరెడ్డి, బేకరి నాయుడు, దేవేంద్ర రెడ్డి, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ అక్రమాలపై నల్లమాడలో వైసీపీ రిలే నిరాహార దీక్ష

**సీబీఐ విచారణ, మంత్రి లోకేశ్ రాజీనామా చేయాలని డిమాండ్**



**నల్లమాడ, ఆగస్టు 7 ఆంధ్ర జననాడు :** డీఎస్సీ--2025 ఉపాధ్యాయ నియామకాల్లో అక్రమాలు, అవకతవకలు చోటుచేసుకున్నాయని ఆరోపిస్తూ వాటిపై కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ)తో సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ నల్లమాడ మండల కేంద్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, డీఎస్సీ అభ్యర్థులు, నిరుద్యోగ యువత పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, డీఎస్సీ నియామక ప్రక్రియలో పారదర్శకత లోపించిందని ఆరోపించారు. ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం ఎన్నో సంవత్సరాలుగా సిద్ధమవుతున్న వేలాది మంది నిరుద్యోగ యువత ఆశలను ప్రభుత్వం దెబ్బతీసిందని విమర్శించారు. నియామకాల ప్రక్రియపై అభ్యర్థుల్లో తీవ్ర అనుమానాలు నెలకొన్నాయని, అందువల్ల నిజానిజాలు వెలుగులోకి రావాలంటే సీబీఐతో స్వతంత్ర విచారణ జరిపించాల్సిన అవసరం ఉందన్నారు.డీఎస్సీ వ్యవహారంలో ప్రభుత్వం పూర్తి వివరణ ఇవ్వాలని, అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ వ్యవహారానికి నైతిక బాధ్యత వహిస్తూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తన పదవికి రాజీనామా చేయాలని కోరారు.విద్యార్థులు, నిరుద్యోగ యువత భవిష్యత్తుతో ప్రభుత్వం రాజకీయాలు చేయడం సరికాదని, అర్హులైన అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు తమ ఉద్యమాన్ని కొనసాగిస్తామని నాయకులు స్పష్టం చేశారు. డీఎస్సీ అభ్యర్థుల హక్కుల పరిరక్షణ కోసం అవసరమైతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ రిలే నిరాహార దీక్షలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, డీఎస్సీ అభ్యర్థులు, నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వేదవ్యాస మహర్షి జయంతి అధికారికంగా నిర్వహించాలి

**ఎమ్మెల్యే దగ్గుపాటిని కోరిన జశ్వంత్ వ్యాస్**



**అనంతపురం, ఆంధ్రజననాడు ఆగస్టు 7 :** శ్రీవేద వ్యాస మహర్షి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని మత్స్యకార సంక్షేమ సమితి జిల్లా అధ్యక్షులు జశ్వంత్ వ్యాస్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌ను కోరారు. శుక్రవారం ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసిన సమితి సభ్యులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జశ్వంత్ వ్యాస్ మాట్లాడుతూ.. అర్బన్ నియోజకవర్గంలో అర్హులైన నిరుపేద బెస్తలకు నివాస స్థలాలు కల్పించి ప్రభుత్వం ద్వారా ఇళ్లు నిర్మించాలన్నారు. బెస్త కులస్తులు ఎక్కువగా ఉన్న డివిజన్లలో స్థానిక మున్సిపల్ ఎన్నికలలో అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సానుకూలంగా స్పందించారు. అనంతరం ఎమ్మెల్యేను పూలమాలతో సత్కరించారు. అదేవిధంగా ఇటీవల నూతన జిల్లా మత్స్యకార సంక్షేమ సమితి సభ్యులను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు. కార్యక్రమంలో రాష్ట్ర బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ బెస్త పవన్ కుమార్, మత్స్యకార సంక్షేమ సమితి రాష్ట్ర కార్యదర్శి నారాయణమూర్తి, నగర అధ్యక్షులు బెస్త అశోక్, మత్స్యకార సంక్షేమ సమితి జిల్లా గౌరవ సలహాదారులు, వరదాయపల్లి మాజీ సర్పంచ్ బెస్త రమణ, సలహాదారులు తుపాకుల శంకర్, జిల్లా ఇంచార్జి శివకుమార్, జిల్లా ఉపాధ్యక్షులు బెస్త వెంకటేష్, బెస్త రామాంజనేయులు, దుర్గా ప్రసాద్, పవన్ కుమార్ తదితరులు పాల్గొనారు.

## జంతర్ మంతర్ నిరసనలకు సంఘీభావంగా కాంగ్రెస్ నిరసన

**విద్యార్థులు, యువత సమస్యలకు పరిష్కారం చూపాలని కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్**



**ఓబులదేవరచెరువు, ఆగస్టు 7 ఆంధ్ర జననాడు :** దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువత ఎదుర్కొంటున్న నిరుద్యోగం, విద్యా అవకాశాల కొరత, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ వంటి అంశాలపై ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగిన నిరసనలకు సంఘీభావంగా ఓబులదేవరచెరువులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఓబులదేవరచెరువు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వి. సురేష్ కుమార్, పుట్టపర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రకాంత్ రెడ్డి, నల్లమాడ మండల కాంగ్రెస్ కన్వీనర్ శివశంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డప్పతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వి. సురేష్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డప్ప మాట్లాడుతూ, జంతర్ మంతర్ వద్ద విద్యార్థుల ఆందోళనల సందర్భంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండించారు. విద్యార్థులు, యువత తమ ప్రజాస్వామ్య హక్కులను స్వేచ్ఛగా వినియోగించుకునే అవకాశాన్ని కల్పించాలని, వారి గొంతును అణిచివేయకుండా సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.దేశ భవిష్యత్తు అయిన యువతకు ఉపాధి అవకాశాలు, నాణ్యమైన విద్య అందించడం ప్రభుత్వాల బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థులు, నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలను రాజకీయాలకు అతీతంగా పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్ర జననాడు
తెలుగు దినపత్రిక
శనివారం 08 - 08 - 2026

# డీఎస్సీపై కదిరిలో ఆందోళన కొనసాగింపు.. రెండో రోజు రిలే నిరాహార దీక్షలు

**రెండో రోజు కొనసాగిన రిలే నిరాహార దీక్షలు**

**మంత్రి లోకేశ్ రాజీనామా, నిరుద్యోగ భృతి, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలకు డిమాండ్**



**కదిరి, ఆగస్టు 7 ఆంధ్ర జననాడు :** డీఎస్సీ నియామకాల్లో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ కదిరిలో వైసీపీ విద్యార్థి, యువజన విభాగాల ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం రెండో రోజు కూడా కొనసాగాయి. స్థానికంగా ఏర్పాటు చేసిన దీక్షా శిబిరంలో పార్టీ సమన్వయకర్త బీఎస్ మక్బుల్ పాల్గొని నిరసనకారులకు సంఘీభావం ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతను మోసం చేస్తోందని ఆరోపిస్తూ, డీఎస్సీ నియామక ప్రక్రియలో చోటుచేసుకున్నట్లు ఆరోపిస్తున్న అవకతవకలపై స్వతంత్ర సంస్థతో సమగ్ర విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బీఎస్ మక్బుల్ మాట్లాడుతూ, ఉద్యోగాల కోసం ఏళ్ల తరబడి సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు ప్రభుత్వం అన్యాయం చేస్తోందని విమర్శించారు. డీఎస్సీ నియామకాలపై వస్తున్న ఆరోపణలకు ప్రభుత్వం స్పష్టమైన సమాధానం చెప్పాలని, నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. డీఎస్సీ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించి అర్హులైన అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరారు. అలాగే, విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఎన్నికల హామీ మేరకు నిరుద్యోగ భృతి అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. యువత, విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ రిలే నిరాహార దీక్షల్లో వైసీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థి, యువజన విభాగాల నాయకులు, నిరుద్యోగ యువత, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

# ఉపాధి హామీ పనుల్లో వేగం పెంచాలి

**లక్ష్యాలను 100 శాతం పూర్తి చేయాలని కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఆదేశం**



**పుట్టపర్తి, ఆగస్టు 7 ఆంధ్ర జననాడు:** వికసిత్ భారత్--గ్రామీణ్ ఉపాధి హామీ పథకం, ఉద్యానవన, పశుసంవర్ధక శాఖల పనితీరుపై జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ శుక్రవారం పుట్టపర్తి కలెక్టరేట్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించిన కలెక్టర్, జిల్లాలో నిర్దేశించిన లక్ష్యాలను వంద శాతం పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా ఉపాధి హామీ పథకం అమలులో వెనుకబడిన మండలాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, అక్కడ పనుల వేగాన్ని పెంచి ఎక్కువ మందికి ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి గ్రామంలో పనులను ప్రణాళికాబద్ధంగా అమలు చేసి, అర్హులైన ప్రతి కార్మికుడికి ఉపాధి కల్పించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. అదేవిధంగా ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో మొక్కల పెంపకాన్ని మరింత విస్తృతంగా చేపట్టి, హరితాభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. పశు సంవర్ధక శాఖ అధికారులు పశుగ్రాస అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడంతో పాటు, రైతులకు నాణ్యమైన పశుదాణా సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులు, పశుపోషకులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పూర్తిస్థాయిలో చేరేలా క్షేత్రస్థాయిలో అధికారులు పనిచేయాలని సూచించారు. సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొని తమ శాఖల పురోగతి, చేపట్టాల్సిన కార్యాచరణపై కలెక్టర్‌కు వివరించారు. జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా లక్ష్యాల సాధనకు కృషి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# వైఎస్సార్ సర్కిల్‌లో వాహన తనిఖీలు

**ట్రాఫిక్ నిబంధనలు పాటించండి.. మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు: ఎస్ఐ సతీశ్**



**నల్లమాడ, ఆగస్టు 7 ఆంధ్ర జననాడు:** జిల్లా ఎస్పీ సతీశ్ కుమార్ ఆదేశాల మేరకు నల్లమాడ మండల కేంద్రంలోని వైఎస్సార్ సర్కిల్ వద్ద పోలీసులు ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. రోడ్డు ప్రమాదాల నివారణతో పాటు ట్రాఫిక్ నిబంధనలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఎస్ఐ సతీశ్ తెలిపారు. పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనాలను తనిఖీ చేసి, వాహనదారులకు రహదారి భద్రతా నియమాలను వివరించారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపడం, సీట్ బెల్ట్ ధరించకుండా ప్రయాణించడం వంటి ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్, వాహన పత్రాలు, బీమా, కాలుష్య నియంత్రణ ధ్రువపత్రాలు తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ శాతం నిర్లక్ష్యం, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం వల్లే జరుగుతున్నాయని, ప్రజలు స్వచ్ఛందంగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని ఎస్ఐ తెలిపారు. ఈ తనిఖీల్లో పోలీసులు పలువురు వాహనదారులకు అవగాహన కల్పించడంతో పాటు, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై జరిమానాలు విధించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బాలికల గురుకుల పాఠశాలలో చట్టాల గురించి అవగాహన కార్యక్రమం





**గుత్తి, ఆగస్టు 7 ( ఆంధ్ర జన నాడు ):** అనంతపురం జిల్లా గుత్తి పట్టణం లో సిఐ రామారావు ఆధ్వర్యంలో చట్టాల గురించి అవగాహన కార్యక్రమం బాలికల గురుకుల పాఠశాల నందు స్కూల్ యొక్క విద్యార్థినులతో వారి యొక్క స్కూల్ టీచర్స్ తో కలిసి విద్యార్థినులకు నూతన చట్టాలు, విద్యార్థినులు మరియు మహిళలపై సమాజంలో జరుగుతున్న నేరాల గురించి వాటి బారిన పడకుండా ఎలామసులుకోవాలి అని, ఫోక్సో యాక్ట్ గురించి, సమాజంలో జరుగుతున్న సైబర్ నేర చరిత్ర గురించి, వాటి బారిన పడకుండా తీసుకొనవలసిన జాగ్రత్తల మరియు రోడ్డు ప్రమాదాల, రోడ్డు ట్రాఫిక్ నియమ నిబంధనల గురించి తెలియపరచి వాటి నివారణ మార్గాల గురించి అవగాహన నిర్వహించారు.

## ఆటోలు, వాహనాల ను తనిఖీ చేస్తున్న ఎస్ఐ అమీర్ ఖాన్







**గుత్తి, ఆగస్టు 7 ( ఆంధ్ర జననాడు ):** అనంతపూర్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మరియు గుంతకల్ డిఎస్పి ఉత్తర్వులు మేరకు గుత్తి సీఐ రామారావు , ఎస్ఐ సురేష్, అమీర్ ఖాన్ ఆధ్వర్యంలో మరియు పోలీస్ సిబ్బందితో పాఠశాల విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని పాఠశాల ఆటోలు మరియు బస్సులపై ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించాము. ఈ సందర్భంగా వాహనాలకు సంబంధించిన ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు, పర్మిట్లు, ఇన్సూరెన్స్ మరియు ఇతర అవసరమైన ధృవపత్రాలను తనిఖీ చేశారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలపై నిబంధనల ప్రకారం జరిమానాలు విధించారు. అదేవిధంగా, పాఠశాల ఆటోలు మరియు బస్సుల డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించిన డ్రైవర్లపై నిబంధనల ప్రకారం కేసులు నమోదు చేసి, జరిమానాలు విధించారు. విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని డ్రైవర్లకు సూచించారు.

# రాష్ట్రంలో రెండేళ్లుగా నారాసుర పాలన

**సమస్యలపై ఉద్యమిస్తున్న యువతను గంజాయి బ్యాచ్ అంటారా**

**ప్రశ్నించే గొంతులను అణగదొక్కాలని చూస్తే పుట్టగతులుండవ్**

**మా ఉద్యమాన్ని జనం పట్టించుకోకపోతే మీకెందుకు ఉలికిపాటు**

**అక్రమ కేసులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ భయపడదు**

**డీఎస్సీ నియామకాల్లో అక్రమాలు జరగకపోతే విచారణకు ఎందుకు భయం?**

**వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి**

**అనంతపురంలో రెండో రోజు రిలే నిరాహార దీక్షలు**













**అనంతపురం, బ్యూరో, ఆగస్టు 7 (ఆంధ్ర జన నాడు):** రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చాక ప్రజాపాలన కాకుండా నారాసుర పాలన సాగుతోందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మండిపడ్డారు. ప్రశ్నించే గొంతులను అణగదొక్కడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నారని, అక్రమ కేసులు, అరెస్టులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ భయపడదని స్పష్టం చేశారు. డీఎస్సీ--2025 నియామకాల్లో జరిగిన అక్రమాలపై సీబీఐ విచారణకు ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. మెగా డీఎస్సీ పేరుతో దగా డీఎస్సీ నిర్వహించి నిరుద్యోగుల జీవితాలతో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌లు చెలగాటం ఆడారని మండిపడ్డారు. విద్యార్థి, నిరుద్యోగుల సమస్యలతో పాటు డీఎస్సీ అక్రమాలపై వైసీపీ జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ సమన్వయకర్త అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ప్రారంభమైన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం రెండో రోజుకు చేరుకున్నాయి. శిబిరంలో వైసీపీ మహిళా విభాగం, విద్యార్థి విభాగం, సాంస్కృతిక, వాలంటీర్స్, వాణిజ్య, గ్రీవెన్స్, పంచాయతీరాజ్, దివ్యాంగుల, ఇంటెలెక్చువల్ విభాగాలతో పాటు నగరంలోని 14వ నుంచి 23వ డివిజన్ల నేతలు, ఎ.నారాయణపురం పంచాయతీ నాయకులు కూర్చున్నారు. దీక్షా శిబిరం వద్ద నల్లబెలూన్లు ఎగురవేసి అనంత వెంకటరామిరెడ్డి రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీఎస్సీ అక్రమాలతో పాటు నిరుద్యోగ భృతి, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.9,500 కోట్లు చెల్లించాలన్న డిమాండ్‌తో రాష్ట్రవ్యాప్తంగా రిలే నిరాహార దీక్షలు చేస్తుంటే ప్రభుత్వం ఉలిక్కిపడుతోందని అన్నారు. ఈ ప్రభుత్వంలో ప్రశ్నించడమే నేరం అనే విధంగా అరెస్టులు, అక్రమ కేసులు పెడుతున్నారని, ఇలాంటి వాటికి వైఎస్ఆర్ పార్టీ ఎప్పుడూ భయపడదని చెప్పారు. డీఎస్సీ నియామకాల్లో అడుగడుగునా నిబంధనలు ఉల్లంఘించి అర్హులకు అన్యాయం చేశారని విమర్శించారు. గతంలో చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలోనూ ఇలాంటి పరిస్థితి లేదని గుర్తు చేశారు. సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తున్న యువతను ఉద్దేశించి గంజాయి బ్యాచ్.. రెండు నిమిషాల్లో ఉద్యమాన్ని అణచివేస్తాం అంటూ సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించడాన్ని తీవ్రంగా ఖండించారు. అంటే రాష్ట్రంలో విచ్చలవిడిగా గంజాయి దొరుకుతోందని చంద్రబాబు అంటున్నారా? అని ప్రశ్నించారు. నీట్ వ్యవహారంలో ఉద్యమించిన యువతను ఢిల్లీలో అణచివేయాలని చూస్తే ఏం జరిగిందో తెలుసుకోవాలని హితవు పలికారు. అధికార, పోలీస్ బలంతో తమ ఉద్యమాన్ని అణచివేయాలని చూస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఉద్యమాన్ని ప్రజలు పట్టించుకోవడం లేదని కొంత మంది ఎమ్మెల్యేలు చెబుతున్నారని, మరి జనం పట్టించుకోకపోతే మీరెందుకు ఉలిక్కిపడుతున్నారని ప్రశ్నించారు. డీఎస్సీ వ్యవహారంలో ప్రభుత్వం తప్పు చేసింది కాబట్టే తమ ఉద్యమాన్ని చులకన చేసేలా మాట్లాడుతున్నారని తెలిపారు. అధికార పార్టీ నేతలు చెప్పినట్లు పోలీసులు నడుచుకోవద్దని కోరారు. అక్రమ అరెస్టులు, కేసులు పెడితే తిరుగుబాటు వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా వైసీపీ మహిళా ఉపాధ్యక్షురాలు చంద్రగిరి రాధ యాదవ్ మాట్లాడుతూ డీఎస్సీలో జరిగిన అక్రమాలపై విద్యాశాఖ మంత్రి మాజీ ముఖ్యమంత్రి జగన్‌ను చర్చకు పిలిచారని తెలిపారు. అయితే నిరుద్యోగ యువత, రాష్ట్ర ప్రభుత్వం మధ్య చర్చ జరగాలని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువత, విద్యార్థులు చర్చకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. విద్యాశాఖ మంత్రి డీఎస్సీని దగా డీఎస్సీగా మార్చి నిరుద్యోగ యువత, విద్యార్థులకు న్యాయం చేయలేకపోయారని విమర్శించారు. మంత్రి నారా లోకేష్ తన పదవికి రాజీనామా చేయాలని మహిళా విభాగం, యువజన, విద్యార్థులు, నిరుద్యోగులు, వామపక్ష పార్టీలు డిమాండ్ చేస్తున్నాయని తెలిపారు. మంత్రి రాజీనామా చేయకపోతే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు.

# పట్టణ ఆరోగ్య కేంద్రాల ఆకస్మిక తనిఖీలు



**అనంతపురం ,ఆంధ్రజననాడు, ఆగస్టు 07:** నగరంలోని ఐదు అర్బన్ హెల్త్ సెంటర్లను జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. నాయక్ నగర్, మంగళ వారి కాలనీ, రెండవ రోడ్డు, వినాయక నగర్, శ్రీనివాస్ నగర్ లలోని ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రాల్లో సమయపాలన,, పరిశుభ్రత, ఎలక్ట్రానిక్ రికార్డుల నిర్వహణ, ప్రజలకు సంతృప్తికర సేవలు అందే విధంగా తీసుకుంటున్న చర్యలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రో గులకు వైద్యులు, సిబ్బంది సేవలు సంతృప్తికర స్థాయిలో అందించాలని ఆయన కోరారు. రోగులు చికిత్సల అనంతరం ఆనందంగా వెళ్లే రీతిలో ప్రతి ఒక్కరు మానవత జోడించి వైద్య సేవలు అందించాలని ఉద్బోధించారు. ఆరోగ్య కేంద్రాల్లో లభించే సేవల పట్ల ప్రజల్లో సానుకూల దృక్పథం పెంపొందాలని ఆయన సూచించారు. ఏ రకమైన అలసత్వం గుర్తించినా, సేవల్లో ఆలస్యం జరిగినా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# జిల్లా కలెక్టర్ ఓ .ఆనంద్ ఆకస్మిక తనిఖీలు



**అనంతపురం, ఆంధ్రజననాడు ఆగస్టు 7:** అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ .ఆనంద్ శుక్రవారం ఉరవకొండ ప్రధాన కేంద్రంలో ఆకస్మికంగా పలు కార్యాలయాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తొలుత ఉరవకొండ మండల కేంద్రంలో పాత తాసిల్దార్ ఆఫీస్ నూతన భవన పనులను పరిశీలించారు. అలాగే రెవెన్యూ రికార్డు రూమ్ ను తనిఖీ చేసి అసైన్డ్ ఫైల్స్ స్కెచ్ ల నమోదు భూ సర్వే డైలాట్ తదితర ధ్రువీకరణ పత్రాల ను జాగ్రత్తగా భద్రపరచాలని అలాగే మొబైల్ యాప్ ద్వారా వివరాల నమోదు ప్రక్రియను పరిశీలించి వాటన్నింటిని నమోదు చేయాలని ఆదేశించారు. అనంతరం మండల తాసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి పి జి ఆర్ ఎస్ ఫిర్యాదుల పరిష్కారం మరియు రెవెన్యూ అంశాలపై సంబంధిత అధికారుల ద్వారా జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించి జనగణన (సెన్సెస్) క్షేత్రస్థాయి పని -నిర్దేశిత కాలక్రమం పై పంచాయతీ సెక్రటరీలు, వీఆర్వోలు డిజిటల్ అసిస్టెంట్లకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్, తాసిల్దార్ అరుణ ఎంపీడీవో బివి రవి ప్రసాద్ తో కలిసి పరిశీలించారు.

# గుత్తి ఎంఎస్ డిగ్రీ కళాశాలలో మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ అడ్మిషన్ల ప్రచార కరపత్రాల విడుదల



**అనంతపురం బ్యూరో ఆగస్టు 07 (ఆంధ్ర జన నాడు ) :** గుత్తి పట్టణంలోని ఎంఎస్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం దూర విద్య ద్వారా మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ 2026-27 నూతన విద్యా సంవత్సరానికి సంబంధించిన ప్రవేశాలపై ప్రచార కరపత్రాలను విడుదల చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ నలిమి ఆధ్వర్యంలో కళాశాల సిబ్బంది, విద్యార్థుల సమక్షంలో ప్రవేశ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నలిమి మాట్లాడుతూ కళాశాల అభివృద్ధిలో భాగంగా మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ దూర విద్యా కేంద్రం ద్వారా నూతన కోర్సుల్లో అడ్మిషన్లు ప్రారంభించేందుకు ప్రచార కరపత్రాలను విడుదల చేసినట్లు తెలిపారు. నాక్ ఏం గుర్తింపు పొందిన మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ ద్వారా నూతన కోర్సులను దూర విద్యా విధానంలో అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యను అభ్యసించి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని ఆకాంక్షించారు. గుత్తి పట్టణం, గుత్తి మండల ప్రజలు, విద్యావంతులు, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ -- ఎంఎస్ డిగ్రీ కాలేజ్, గుత్తి గౌరవ డాక్టర్ ఐజక్ వరప్రసాద్ (బిషప్, రాయలసీమ దయాసిస్), కరస్పాండెంట్ భారతి, ప్రిన్సిపాల్ నలిమి, కో-ఆర్డినేటర్ ఇసాక్ బాషా, సీనియర్ లెక్చరర్ అన్వర్ బాషా, లెక్చరర్ దాదాపీరా, ఆఫీస్ సూపరింటెండెంట్ జింగిరీడ్, కళాశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం.. ప్రజా దర్బార్‌లో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

**వినతులు స్వీకరించి అధికారులకు తక్షణ చర్యల ఆదేశం**



**కదిరి, ఆగస్టు 7 ఆంధ్ర జననాడు:** కదిరి ఆర్టీవో కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలను ఆయన స్వయంగా స్వీకరించారు. ముఖ్యంగా 'తల్లికి వందనం' పథకం, రెవిన్యూ శాఖకు సంబంధించిన సమస్యలు, గ్రామీణ రహదారుల అభివృద్ధి, ఇతర ప్రజా సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను ఎమ్మెల్యే క్షుణ్ణంగా పరిశీలించారు. సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి, సమస్యలను ఆలస్యం చేయకుండా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ఫలాలు ప్రతి అర్హుడికి చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. ప్రజా దర్బార్‌కు వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.

# గుంటూరులో ఘనంగా ప్రారంభమైన బీ2 ఎక్స్పో.. 160 స్టాల్స్‌తో వ్యాపార, సేవా రంగాల సమ్మేళనం







**గుంటూరు, ఆంధ్రజననాడు ఆగస్ట్ 07 :** గుంటూరు అమరావతి రోడ్డులోని బండ్లమూడి గార్డెన్స్ లో నిర్వహిస్తున్న "బీ2 ఎక్స్పో--2026" శుక్రవారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. వివిధ వ్యాపార, వైద్య, విద్య, పారిశ్రామిక, సేవా రంగాలకు చెందిన 160కు పైగా స్టాల్స్ ఈ ఎక్స్పోలో ఏర్పాటు చేయగా, సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాన్ని గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మహమ్మద్ నజీర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం రోటరీ జిల్లా గవర్నర్ వడ్లమాని రవి ఎక్స్పోలో ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్‌ను ప్రారంభించి సందర్శించారు. ఈ కార్యక్రమంలో ధృతి హాస్పిటల్ డాక్టర్ హరికృష్ణ, ప్రముఖ పారిశ్రామికవేత్త బి.వి. సుబ్బారావు, ఐడి హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. ఎస్. రఘు, ప్రముఖ చార్టర్డ్ అకౌంటెంట్ మరియు హెచ్‌సి అండ్ హెచ్‌ఎస్ కౌన్సిల్ అధ్యక్షులు గబ్బిట శివరాం ప్రసాద్, డాక్టర్ రమణ యశస్వి, రంగావఝ్జుల లక్ష్మీపతి, రామచంద్ర రాజు, ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ వెలగలేటి గంగాధర్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహమ్మద్ నజీర్ మాట్లాడుతూ, స్వాతంత్ర్యం అనంతరం దేశంలోని అనేక చిన్న పట్టణాలు అభివృద్ధి చెంది నేడు స్మార్ట్ సిటీలుగా ఎదిగాయని అన్నారు. అయితే ఒకప్పుడు ప్రముఖ నగరంగా వెలుగొందిన గుంటూరు ఆశించిన స్థాయిలో అభివృద్ధి చెందలేదని పేర్కొన్నారు. గుంటూరులోని వ్యాపార, పారిశ్రామిక, సేవా రంగాల సామర్థ్యాన్ని సమాజానికి పెద్ద ఎత్తున పరిచయం చేయడానికి బీ2 ఎక్స్పో వంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు. ఈ ఎక్స్పోను విజయవంతంగా నిర్వహించిన బీ2 ఎక్స్పో అధ్యక్షులు కుమ్మమూరు శ్రీధర్ బాబు, భీమవరపు హేమంత్ తో పాటు నిర్వహణలో కృషి చేసిన ప్రతి ఒక్కరినీ ఆయన అభినందించారు. ధృతి హాస్పిటల్స్‌కు చెందిన డా. హరికృష్ణ మాట్లాడుతూ, యువతను ఒక వేదికపైకి తీసుకువచ్చి, వారి సహకారంతో ఇంత పెద్ద కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని నిర్వహించి గుంటూరు అభివృద్ధికి దోహదపడాలని ఆకాంక్షించారు. వ్యాపార, వైద్య, విద్య, సాంకేతిక, సేవా రంగాలకు చెందిన ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, యువ పారిశ్రామికవేత్తలు, విద్యార్థులు, ప్రజలు భారీ సంఖ్యలో హాజరై ఎక్స్పోను సందర్శించారు. ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమైన ఈ బీ2 ఎక్స్పో సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈకార్యక్రమం విజయవంతం కావడంలో నిర్వహణ కమిటీ సభ్యులు విశేష కృషి చేశారు. శ్రీధర్ బాబు, హేమంత్ సారథ్యంలో ప్రారంభమైన దీ2 ఎక్స్పో కార్యక్రమంలో రవిశంకర్, ఎ.వి. రమణమూర్తి, వీరకుమార్, బద్రి, కోటేశ్వరరావు, అన్నంరాజు వంశీ వివిధ విభాగాల కమిటీ సభ్యులు సమన్వయంతో వ్యవహరిస్తూ ఎక్స్పోను అత్యంత విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమ నిర్వహణలో వారి సేవలను పలువురు ప్రముఖులు ప్రత్యేకంగా అభినందించారు.

## చౌడేశ్వరి అమ్మవారి ఆలయ పునర్నిర్మాణానికి రూ. లక్ష విరాళం

**ఇచ్చిన మాట నిలబెట్టుకున్న డా. బత్తల హరిప్రసాద్**



**తలుపుల, ఆగస్టు 7 ఆంధ్ర జననాడు:** తలుపుల మండలం బట్రేపల్లి గ్రామంలోని శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయం, శివాలయం పునర్నిర్మాణ పనులకు డా. బత్తల హరిప్రసాద్ మరో రూ.1 లక్ష విరాళంగా అందజేశారు. గతంలో ప్రకటించిన రూ.2 లక్షల విరాళంలో ఇప్పటికే రూ.1 లక్ష అందించిన ఆయన, మిగిలిన రూ.1 లక్షను ఆలయ కమిటీ సభ్యులకు అందించి తన వాగ్దానాన్ని నిలబెట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు డా. హరిప్రసాద్ సేవాభావాన్ని అభినందిస్తూ, ఆలయ అభివృద్ధికి ఆయన అందించిన ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అమ్మవారి కృపతో డా. హరిప్రసాద్ కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షిస్తూ ప్రత్యేకంగా ఆశీర్వదించారు. ఆలయ పునర్నిర్మాణ పనులు వేగంగా పూర్తై భక్తులకు మరింత సౌకర్యవంతమైన ఆధ్యాత్మిక వాతావరణం కల్పించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కమిటీ సభ్యులు కోరారు.

## మద్యం తాగి వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవు

**డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో నలుగురిపై కేసులు నమోదు: టౌన్ సీఐ వెంకటేశ్వర్లు**



**కదిరి, ఆగస్టు 7 ఆంధ్ర జననాడు:** రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా కదిరి పట్టణంలో గురువారం టౌన్ సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో డ్రంకెన్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాల్లో చేపట్టిన ఈ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న నలుగురిని గుర్తించి, వారిపై కేసులు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల ప్రాణాంతక రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని హెచ్చరించారు. డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా అమాయకుల ప్రాణాలు సైతం ప్రమాదంలో పడతాయని పేర్కొన్నారు. అందువల్ల ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, ట్రిపుల్ రైడింగ్, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపడం వంటి నిబంధనల ఉల్లంఘనలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలంతా పోలీసులకు సహకరించి సురక్షిత రహదారి సంస్కృతిని అలవర్చుకోవాలని సీఐ కోరారు.

# రాష్ట్రంలోని ప్రాజెక్టులన్నీ నిండాకే సాగునీటి సరఫరాపై నిర్ణయం

**తెలంగాణలో సాగుకు కావాల్సిన నీరు 336.78 టీఎంసీలు**

**ఉన్నది మాత్రం 44.45 టీఎంసీలే**

**సాగునీటి విడుదలపై స్కివమ్ అంచ**

**15 రోజుల్లో మరోసారి సమావేశం కావాలని నిర్ణయం**



ప్రస్తుతం రాష్ట్రంలోని ప్రాజెక్టుల్లోకి నీటి ప్రవాహాలు వస్తున్న తరుణంలో చేపట్టాల్సిన కార్యాచరణపై రాష్ట్రస్థాయి సమీకృత నీటి ప్రణాళిక యాజమాన్య కమిటీ (ఎస్‌సీఐడబ్ల్యూఏఎం- స్కివమ్) గురువారం సమావేశంలో చర్చించింది. సెప్టెంబర్ లో ఒకటి, రెండు మినహా వర్షాలు కురిసే అవకాశం లేదన్న హెచ్చరికల నేపథ్యంలో ప్రాజెక్టులు నిండిన తర్వాతే సాగునీటిపై ముందుకెళ్లాలని అధికారులు నిర్ణయించారు.రాష్ట్రస్థాయి సమీకృత నీటి ప్రణాళిక యాజమాన్య కమిటీ హైదరాబాద్‌లోని జలసౌధలో గురువారం సమావేశమైంది. ఇంజినీర్ ఇన్ చీఫ్ ఓలేటి రమేశ్ బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్రంలోని జల వనరుల సర్కిళ్ల చీఫ్ ఇంజినీర్లు అందరు పాల్గొన్నారు. ప్రాజెక్టుల్లో ప్రస్తుత నీటి మట్టాలు, ఎగువ నుంచి వచ్చే ప్రవాహాలు సహా ఇతర అంశాలపై చర్చించారు. ఆదిలాబాద్, నిజామాబాద్ సర్కిళ్లలో ఎస్సారెస్పీ మినహా ఇతర భారీ, మధ్య తరహా ప్రాజెక్టులకు ఇటీవల ప్రవాహాలు వచ్చాయి. వాటి పరిధిలో ఆయకట్టుకు సాగు నీరు ఇచ్చేందుకు ఉన్న అవకాశాలు, సాధ్యాసాధ్యాలపై చర్చ జరిగింది. అయితే రాష్ట్రంలోని ప్రాజెక్టులన్నీ పూర్తి స్థాయిలో నిండాకే ఆయకట్టుకు సాగు నీటి సరఫరాపై నిర్ణయం తీసుకోవాలని ఈ సమావేశంలో ఓ నిర్ణయానికి వచ్చారు.ఈ ఏడాది ఎల్‌నినో పరిస్థితుల వల్ల లోటు వర్షపాతాలు ఉంటాయని ముందస్తుగానే భారత వాతావరణ శాఖ ప్రకటించిన విషయాన్ని అధికారులు చర్చకు తెచ్చారు. సెప్టెంబరులో ఒకటి రెండు మినహా ఎక్కువగా వర్షాలు కురిసే అవకాశం లేదన్న హెచ్చరికలు ఉన్నాయని, ఒకవేళ ఇప్పుడు ప్రాజెక్టుల్లో ఉన్న కొద్దిపాటి నీటితో సాగుకు ప్రోత్సహిస్తే, తరువాత పరిణామాలు తీవ్ర నష్టం కలిగిస్తాయన్న చర్చ జరిగింది. పైగా వచ్చే ఏడాది జులై వరకు తాగు నీటి అవసరాలు, జంతుజాలాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలని నిర్ణయించినట్లు తెలిసింది. ఇప్పటి వరకు ప్రాజెక్టుల కింద ఎంత వరకు సాగు చేశారనే వివరాలు తీసుకోవాలని నిర్ణయించారు. 15 రోజుల్లో మరో సమావేశం ఉంటుందని స్కివమ్ నిర్ణయించింది.అందుబాటులో ఉన్నది 44.45 టీఎంసీలే : రాష్ట్రంలో గోదావరి, కృష్ణా నదుల పరీవాహకాల్లోని ప్రాజెక్టుల కింద ఈ ఏడాది నీటి నిల్వలు అత్యంత దారుణంగా పడిపోయాయి. ప్రాజెక్టుల్లో అందుబాటులో ఉన్నది కేవలం 44.45 టీఎంసీలు మాత్రమే అంటే నమ్మలేని పరిస్థితి. ప్రస్తుత పరిస్థితుల్లో సాగు, తాగు అవసరాలకు కావాల్సింది 336.78 టీఎంసీలు. అన్ని ప్రాజెక్టుల పరిధిలో కలిపి 29.75 లక్షల ఎకరాలకు నీటి పారుదల శాఖ ఇంజినీర్లు ప్రతిపాదనలు సిద్ధం చేసినా ఫలితం కనిపించడం లేదు. స్కివమ్‌లో ఇంజినీర్లు సమర్పించిన వివరాలు ఇలా ఉన్నాయి.ప్రధానంగా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పరిధిలోని జగిత్యాల, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, రామగుండం సర్కిళ్లలో 53 టీఎంసీల అవసరం ఉంది. ఎస్సారెస్పీతో పాటు మధ్య తరహా ప్రాజెక్టులన్నీ కలిపినా అందుబాటులో ఉన్నది కేవలం 14.81 టీఎంసీలే. ఈ సర్కిళ్ల పరిధిలో సాగులో 5.49 లక్షల ఎకరాలు ప్రతిపాదిస్తున్నప్పటికీ తాగు అవసరాలకు మినహా సాగుకు నీటి నిల్వలు లేవని అర్థమవుతోంది.ములుగు, వరంగల్, ఖమ్మం, కరీంనగర్ (కొంత భాగం), సూర్యాపేట పరిధిలో ఎస్సారెస్పీ - స్టేజ్1, 2 కింద 12.79 లక్షల ఎకరాల సాగు భూమి ప్రతిపాదనలో ఉండగా, 108.26 టీఎంసీల నీరు కావాల్సి ఉంది. ప్రస్తుతం అందుబాటులో ఉన్నవి మాత్రం 23.65 టీఎంసీలే.వరంగల్, ములుగు సర్కిళ్ల పరిధిలో దేవాదుల ఎత్తిపోతల పథకం కింద 2.74 లక్షల ఎకరాల ప్రతిపాదన ఉండగా, 14.53 టీఎంసీలు అవసరమని అంచనా వేసినా అందులో ఇప్పటికి కనీస నిల్వలు కూడా లేవు. నిజాంసాగర్ కింద నిజామాబాద్, కామారెడ్డి సర్కిళ్ల పరిధిలో 83 వేల ఎకరాలు ప్రతిపాదిస్తుండగా, 0.18 అందులో కేవలం టీఎంసీలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. కనీసం 8 టీఎంసీల నీరు ఉన్నా ఉపశమనం కలిగేది.

# వరుస సెలవుల ఎఫెక్ట్

**తెలంగాణలో 70 లక్షలకు పైగా ఓట్లు తొలగిపోతాయి 'సర్'**

**ఇప్పటి వరకు 77 శాతమే డిజిటలైజేషన్ అయిన ఎన్యూమరేషన్ పత్రాలు**

**ప్రక్రియ గడువు నాటికి 80 శాతం దాటవేమోనని అంచనా**

**2,63,37,790 ఓటర్ల ఫారాలను మాత్రమే ఆన్‌లైన్ చేసిన బీఎల్‌వోలు**

తెలంగాణలో చేపడుతున్న ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ డిజిటలైజేషన్ ప్రక్రియ గడువు తేదీ నాటికి 80 శాతం కూడా దాటే పరిస్థితి కనిపించడం లేదు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 77.86 శాతం ఎన్యూమరేషన్ పత్రాలను మాత్రమే సిబ్బంది డిజిటలైజేషన్ చేశారు. మొత్తం 3,38,26,448 మంది ఓటర్లు ఉండగా, గురువారం సాయంత్రం 6 గంటల వరకు 2,63,37,790 ఓటర్ల ఎన్యూమరేషన్ ఫారాలను మాత్రమే బీఎల్‌వోలు ఆన్‌లైన్ చేశారు.వరుసగా సెలవులు : ఈ నెల 10 వరకు ఎన్యూమరేషన్ పత్రాల ఆన్‌లైన్‌కు సమయం ఉండగా, ఇందులో చివరి మూడు రోజులు రెండో శనివారం, ఆదివారం, సోమవారం (బోనాల పండగ) సెలవులు వస్తున్నాయి. ఈ క్రమంలో పత్రాల సమర్పణలో శుక్రవారం మరింత కీలక ప్రాధాన్యతను సంతరించుకోనుంది. దీన్నిబట్టి రాష్ట్రంలో సుమారు 20 శాతం వరకు ఓట్లు తొలగిపోయే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఎన్యూమరేషన్ పత్రం బీఎల్‌వోలకు సమర్పించకుంటే ఆ ఓటును ఎన్నికల జాబితా నుంచి తొలగించినట్లుగానే లెక్కిస్తారు.గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనే భారీగా తొలగింపు రాష్ట్రంలో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనే భారీగా ఓట్లు తొలగిపోయే అవకాశాలు మెండుగా ఉన్నాయి. హైదరాబాద్‌లో 47,36,669 మంది ఓటర్లు ఉండగా 27,42,506 (57.90 శాతం) పత్రాలు, మేడ్చల్-మల్కాజిగిరిలో 29,79,130 మంది ఓటర్లకు గానూ 18,79,666 (63.09 శాతం), రంగారెడ్డిలో 36,99,743 మంది ఓటర్లకు 23,88,886 (64.57 శాతం), సంగారెడ్డిలో 14,57,436 మంది ఓటర్లకు 11,50,096 (78.91 శాతం), వికారాబాద్‌లో 10,17,671 మంది ఓటర్లకు 8,04,045(79.01 శాతం) పత్రాలను మాత్రమే బీఎల్వోవోలు డిజిటలైజేషన్ ప్రాసెస్ పూర్తి చేశారు.టాప్‌లో భువనగిరి, జనగామ : తెలంగాణలో అత్యధికంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 94.30 శాతం, జనగామలో 91.66 శాతం, మహబూబాబాద్‌లో 90.08 శాతం ఎన్యూమరేషన్ పత్రాల ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తయ్యింది. మిగతా జిల్లాల్లో 80 నుంచి 90 శాతం మధ్యలోనే జరిగింది. వచ్చే 4 రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఒకట్రెండు శాతం పెరిగినా మొత్తంగా 80 శాతం కూడా ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తవ్వదని అధికారవర్గాలు చెబుతున్నాయి.ఆ విభాగాల ఓటర్లే ఎక్కువ : చిరునామా లభించని వారు, శాశ్వతంగా వలస వెళ్లిన వారు, చనిపోయిన వారు, డూప్లికేట్ ఓట్లు కలిపి మొత్తం 56 లక్షల మందిని ఎస్ఐఆర్ (ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ) సర్వేలో భాగంగా లెక్క చూపుతున్నారు. దాదాపుగా ఈ ఓట్లన్నీ తీసేస్తారు. దీంతోపాటు మరో 80 లక్షల మంది అనామలీస్ (11 రకాల తేడాలు, వివరాలు సరిగా లేకపోవడం) ఓటర్లు ఉన్నారు. ఇందులో 20 శాతం ఓటర్లలో భారీ వ్యత్యాసాలు ఉన్నట్లు తెలుస్తోంది. నోటీసు సమయంలో వీరు తగిన ఐడీ ప్రూఫ్‌లు చూపకపోతే ఈ ఓట్లు కూడా కచ్చితంగా తొలగిపోతాయి. ఎన్యూమరేషన్ పత్రాలు సమర్పించిన వారిలోనూ అన్ మ్యాపింగ్ జరిగిన ఓటర్లకు కూడా ఎన్నికల సిబ్బంది నుంచి సమన్లు వస్తాయి. వీరూ గుర్తింపు పత్రాలను ఈఆర్వోకు కచ్చితంగా చూపిస్తేనే ఓటు ఉంటుందా లేదా అన్నది తెలుస్తుంది.

# దుబాయ్ ఐ తరహాలో అమరావతిలోనూ ప్రాజెక్ట్

**కొత్త నిబంధనలతో మళ్లీ టెండర్లు**

**దుబాయ్ ఐ కంటే ఎక్కువ ఎత్తులో నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్**

**ఎత్తును బట్టి వ్యాపార అవసరాలకు అదనపు భూమి కేటాయింపు**

**ఎర్రుపాలెం నంబూరు రైల్వే లైన్ భూసమీకరణకు పచ్చజెండా**

రాజధాని అమరావతి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మరింత వేగం పెంచింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన మంత్రిమండలి సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదముద్ర పడింది. రాజధానిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించతలపెట్టిన 'అమరావతి ఐ' ప్రాజెక్టును వేగవంతం చేసే దిశగా అడుగులు వేసింది. ఈ మేరకు మంత్రిమండలి తీసుకున్న నిర్ణయాలను రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి గురువారం మీడియాకు వెల్లడించారు.ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన దుబాయ్ ఐ తరహాలో అమరావతిలోనూ 'అమరావతి ఐ' ప్రాజెక్టును ప్రభుత్వం ప్రతిపాదించింది. అయితే గతంలో పిలిచిన టెండర్లకు స్పందన రాలేదు. దీంతో ప్రీ-బిడ్ సమావేశంలో గుత్తేదారులు కోరిన మార్పులకు అనుగుణంగా నిబంధనలను సవరించి కొత్తగా టెండర్లు పిలవాలని కేబినెట్ నిర్ణయించింది. దుబాయ్ ఐ కన్నా ఎక్కువ ఎత్తులో దీన్ని నిర్మించేందుకు ఎవరైనా ముందుకొస్తే వారికి ప్రభుత్వం తొలి ప్రాధాన్యం ఇస్తుంది. ఎంత ఎత్తు నిర్మించినా పార్కులు, గ్రీన్ జోన్ ఏర్పాటు కోసం తప్పనిసరిగా 5 ఎకరాలు కేటాయించాలి. 128 మీటర్ల నుంచి 170 మీటర్ల వరకు 5 ఎకరాల గ్రీన్ జోన్‌తో పాటు, 1 ఎకరాన్ని కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణానికి ఇస్తారు. 170 నుంచి 200 మీటర్ల వరకు 3 ఎకరాలు వ్యాపార అవసరాలకు ఇస్తారు. 200 నుంచి 250 మీటర్ల వరకు 4 ఎకరాల్లో కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మించుకోవచ్చు. 250 మీటర్లకు పైబడితే 5 ఎకరాలను వ్యాపార అవసరాల కోసం లీజు ప్రాతిపదికన ఇస్తారు. ఈ ప్రాజెక్టును డిజైన్ బిల్డ్, ఫైనాన్స్, ఆపరేట్ అండ్ ట్రాన్స్‌ఫర్ పద్ధతిలో చేపట్టనున్నారు.రాజధాని రైల్వే లైన్‌కు భూసమీకరణ : అమరావతి మీదుగా ఎర్రుపాలెం - నంబూరు మధ్య కొత్త బ్రాడ్‌గేజ్ రైల్వే లైను నిర్మాణానికి కేబినెట్ పచ్చజెండా ఊపింది. గుంటూరు జిల్లా తాడికొండ మండలం మోతడకలో 2,344.12 ఎకరాల భూమిలో 100 మీటర్ల బఫర్ జోన్‌తో ఈ లైన్, ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మించనున్నారు. ఇందుకు అవసరమైన భూసమీకరణ చేపట్టేలా సీఆర్డీఏ కమిషనర్‌కు అనుమతి మంజూరు చేశారు.అమరావతి పరిధిలో మరిన్ని నిర్ణయాలు: హైకోర్టు భవన నిర్మిత విస్తీర్ణం పెరిగిన నేపథ్యంలో అదనపు కన్సల్టెన్సీ ఫీజులు, స్పెషలిస్ట్ కన్సల్టెంట్ల నియామకం కోసం రూ.206.59 కోట్ల అంచనాలకు ఆమోదం తెలిపారు. అమరావతిలోని క్వాంటమ్ వ్యాలీ టెక్ పార్కులో క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్‌కు ఇరువైపులా టి1, టి2 ట్విన్ ఆఫీసు టవర్ల నిర్మాణానికి ఎల్-1 బిడ్డర్‌ను ఖరారు చేసేందుకు అనుమతి ఇచ్చారు. అమరావతిలో జీఎస్ఐ రాష్ట్ర ప్రధాన కార్యాలయానికి 1.50 ఎకరాలు, ల్యాబొరేటరీ, మ్యూజియం కోసం ఎకరా రూ.4.1 కోట్ల చొప్పున 30 ఏళ్ల లీజుకు ఇవ్వనున్నారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి రైతులకు కౌలు (యాన్యుటీ) చెల్లించేందుకు ఏపీ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి రూ.300 కోట్ల రుణం పొందేందుకు సీఆర్డీఏకు అనుమతి ఇచ్చారు. వైకుంఠపురంలో దేవాదాయ శాఖ ఇనాం భూములకు సంబంధించి రూ.122.20 కోట్ల పరిహారం చెల్లింపునకు ఆమోదం తెలిపారు.విద్య, ఉపాధి రంగానికి పెద్దపీట: రాష్ట్రంలో కొత్తగా ఆర్‌వీఎస్ యూనివర్సిటీ, ప్రగతి యూనివర్సిటీల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇందుకు ఏపీ ప్రైవేట్ యూనివర్సిటీల చట్టంలో సవరణలు చేస్తూ ఆర్డినెన్స్ తీసుకురానున్నారు. కొత్త జిల్లాలకు అనుగుణంగా 15 జిల్లా



విద్యాశాఖాధికారి పోస్టులను సృష్టించారు. ఇందులో 50 శాతం పోస్టులను ప్రత్యక్ష నియామకం ద్వారా భర్తీ చేస్తారు. రాబోయే గ్రూప్-1 నోటిఫికేషన్‌లో 14 డీఈవో ఖాళీల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.మౌలిక వసతులు, ఇతర ప్రాజెక్టులు: 2027లో జరగనున్న గోదావరి పుష్కరాల కోసం ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల్లో 238 స్నానఘట్టాల నిర్మాణం, ఇతర పనుల నిమిత్తం రూ.210.06 కోట్లకు పరిపాలనా అనుమతులు ఇచ్చారు. హంద్రీ-నీవా సుజల స్రవంతి రెండో దశలో మిగిలిపోయిన ఐదు పనులను పూర్తి చేసేందుకు రూ.600.48 కోట్లతో పరిపాలనా అనుమతులు మంజూరు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మొబైల్ టవర్ల ఏర్పాటుకు ప్రభుత్వ భూములను అద్దె లేకుండా ఇవ్వడంతో పాటు, విద్యుత్ రాయితీ కల్పించేందుకు కేబినెట్ అంగీకరించింది.చిత్తూరు జిల్లా కుప్పం గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం కోసం డీ-ఫాం పట్టాలు లేకుండా సాగు చేస్తున్న రైతులకు ఎకరాకు రూ.12.44 లక్షల చొప్పున పరిహారం ఇచ్చేందుకు ఆమోదం తెలిపారు. కడప జిల్లా చెర్లోపల్లిలో 49.67 ఎకరాలు, వేములలో 51.37 ఎకరాలను సౌర విద్యుత్ ప్రాజెక్టుల కోసం కేటాయించారు.

# లోకేశ్ కు పదవి ఇచ్చి నిరుద్యోగులను రోడ్డున పడేసిన చంద్రబాబు నాయుడు

**డీఎస్సీ పేరుతో ఉద్యోగాలను అమ్ముకున్నారంటూ విమర్శించిన**

**ఎమ్మెల్యేలు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి,తాటిపర్తి చంద్రశేఖర్**



**ఎర్రగొండపాలెం ,ఆంధ్ర జన నాడు ఆగస్టు 7:**డీఎస్సీ పేరుతో నిరుద్యోగ యువతను మోసం చేసి, ఉద్యోగాలను టీడీపీ అనుయాయులు, కార్యకర్తలకు అమ్ముకున్నారని వైఎస్సార్‌సీపీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఆరోపించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌కు పదవిలో కొనసాగే అర్హత లేదని, వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.తండ్రి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నందుకే నారా లోకేశ్ విద్యాశాఖ మంత్రి అయ్యారని బూచేపల్లి విమర్శించారు. రాష్ట్రంలో విద్యాశాఖను అప్రతిష్టపాలు చేసిన ఘనత లోకేశ్‌కే దక్కుతుందన్నారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో నాడు--నేడు విద్యా దీవెన వసతి దీవెన అమ్మ ఒడి వంటి పథకాలతో విద్యా వ్యవస్థలో అనేక విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని పేర్కొన్నారు.

# గోదావరిపై కరకట్టల నిర్మాణానికి ప్రభుత్వం పచ్చజెండా

**బూర్గంపాడు వాసులకు తీరనున్న ముంపు కష్టాలు**

**గోదావరికి కుడి వైపున కరకట్టల నిర్మాణానికి పచ్చజెండా**

**పాలనా అనుమతులు మంజూరు**

**భూ సేకరణకు రూ.33 కోట్లు విడుదల చేసిన సర్కారు**

**త్వరలో సర్వే చేయనున్న అధికారులు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు వాసులకు గోదావరి నది ముంపు కష్టాలు తీరనున్నాయి. వరదలు వస్తే ఎక్కువగా ముంపునకు గురయ్యే గోదావరి కుడివైపున కరకట్టలను నిర్మించడానికి తెలంగాణ ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ఇప్పటికే పాలనాపరమైన అనుమతులు మంజూరు చేయడంతో పాటు భూ సేకరణకు రూ.33 కోట్లను విడుదల కూడా చేసింది. త్వరలోనే అధికారులు ఇక్కడ సర్వే ప్రారంభించి, కరకట్ట నిర్మాణానికి అవసరమయ్యే భూ సేకరణ చేయనున్నారు.అన్ని గ్రామాలకు రాకపోకలు కట్ గోదావరికి వరద వచ్చిందంటే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని బూర్గంపాడు వాసులకు కంటి మీద కునుకు ఉండదు. గోదావరికి భారీగా వరద పోటెత్తితే ముందుగా మునిగేది బూర్గంపాడే. ఏటా ఒకటి, రెండుసార్లు కాదు. ఏకంగా మూడు, నాలుగు సార్లు వీరికి గోదావరి వరద కష్టాలు పరిపాటిగా మారిపోయాయి. గోదావరి నదిలో 50 నుంచి 53 అడుగుల వరద వస్తే బూర్గంపాడు మండలంలోని దాదాపు అన్ని గ్రామాలకు రాకపోకలు నిలిచిపోతాయి. సారపాక నుంచి బూర్గంపాడు వెళ్లే మార్గం పూర్తిగా నీటిలో మునిగిపోతుంది. వందల ఎకరాల్లో పంట ముంపునకు గురవుతుంది.రోజుల తరబడి పునరావాస కేంద్రాల్లోనే : నాలుగేళ్ల క్రితం గోదావరిలో సంభవించిన భారీ వరదలకు బూర్గంపాడు ప్రాంతం చిగురుటాకులా వణికిపోయింది. కరకట్ట తెగి గ్రామాల్లోకి భారీ ఎత్తున వరద పోటెత్తి వందలాది ఎకరాల్లో పంట మునిగిపోయింది. ఊరూవాడా, పిల్లాపాపలతో పునరావాస కేంద్రాల్లోనే రోజుల తరబడి గడపాల్సిన గడ్డు పరిస్థితి ఏర్పడింది. అప్పటి అధికారిక లెక్కల ప్రకారం జిల్లాలో 16 వేల నివాసాలు ముంపునకు గురికాగా, అందులో 8 వేల ఇళ్లు బూర్గంపాడు మండలంలోనే ఉండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.రూ.33 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం : ఇక ముందు గోదావరికి ఎంత వరద వచ్చినా బూర్గంపాడుకు ముంపు భయం తగ్గినట్లేనని అధికారులు చెబుతున్నారు. గోదావరికి కుడివైపున కరకట్టల నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇప్పటికే పాలనా పరమైన అనుమతులు మంజూరు చేయడంతో పాటు భూ సేకరణకు రూ.33 కోట్లు విడుదల చేసింది. సంజీవరెడ్డి పాలెం నుంచి నాగినేని ప్రోలు, రెడ్డి పాలెం వరకు 17 మీటర్ల ఎత్తుతో 11 కిలోమీటర్ల మేర రక్షణ గోడలు నిర్మాణం చేయనున్నారు. కరకట్ట నిర్మాణం పూర్తయితే బూర్గంపాడు మండలం నుంచి వచ్చే వర్షపు నీటిని గోదావరిలోకి వెళ్లేలా రెండుచోట్ల పంపింగ్ స్టేషన్లను సైతం నిర్మించనున్నారు.కిన్నెరసాని ముంపు నుంచి కూడా : నాగినేనిప్రోలు, రెడ్డిపాలెం సమీపంలోని పెదవాగు వద్ద ప్రారంభమయ్యే కరకట్ట సంజీవరెడ్డిపాలెం సమీపంలోని దోమలవాగు వద్ద ముగుస్తుంది. ఈ కరకట్ట నిర్మాణంతో బూర్గంపాడు మండల కేంద్రానికి గోదావరితో పాటు కిన్నెరసాని ముంపు నుంచి కూడా విముక్తి దక్కనుంది. కరకట్టల నిర్మాణానికి సంబంధించి భూసేకరణ కోసం త్వరలో సర్వే ప్రారంభించేందుకు అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు సమాచారం. ఏటా తాము పడుతున్న ముంపు కష్టాలను చూసి కరకట్టల నిర్మాణానికి ప్రభుత్వం చొరవ చూపడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# తల్లిపాలే బిడ్డకు సంజీవిని... సూపర్వైజర్ కె.వి సుబ్బమ్మ



**ఎర్రగొండపాలెం, ఆంధ్ర జన నాడు ఆగస్టు 7:** ప్రపంచ తల్లిపాల వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని పుల్లల చెరువు పట్టణంలోని మెయిన్ సెంటర్ నందు ఘనంగా నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమానికి సెక్టార్ సూపర్వైజర్ కె.వి సుబ్బమ్మ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సెక్టార్ సూపర్వైజర్ కె.వి సుబ్బమ్మ మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రుపాలు పట్టించడం వల్ల తల్లి--బిడ్డల మధ్య అనుబంధం బలపడటంతో పాటు శిశువుకు సహజ రోగనిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. పుట్టిన తర్వాత తొలి ఆరు నెలలపాటు బిడ్డకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, నీరు, ఇతర పానీయాలు లేదా ఆహార పదార్థాలు ఇవ్వకూడదని సూచించారు. తల్లిపాలలో శిశువు ఎదుగుదలకు అవసరమైన అన్ని పోషకాలు సమృద్ధిగా ఉంటాయని, తల్లి ఆరోగ్యానికి కూడా తల్లిపాలు ఎంతో మేలు చేస్తాయని వివరించారు.ఈ కార్యక్రమంలో ముట్టుకుల సెక్టార్ సూపర్వైజర్ దేవి బాయ్ ,అంగన్వాడీ కార్యకర్తలైన బేబీ రాణి, నాగకుమారి ,లక్ష్మీదేవి ,పద్మాబా యి ,హెప్సీ వా సుజాత పాల్గొనడం జరిగినది.

# విద్యుత్ ఉద్యోగులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు




**అనంతపురం,ఆంధ్రజననాడు, ఆగస్టు 07:**ఏపీఎస్‌పీడీసీఎల్ అనంతపురం ఆపరేషన్ సర్కిల్ పరిధిలోని అనంతపురం, గుత్తి, కళ్యాణదుర్గం డివిజన్ల ఉద్యోగులకు ఆగస్టు 8 నుంచి 11 వరకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నట్లు సూపరింటెండింగ్ ఇంజనీర్ సర్క్యులర్‌లో తెలిపారు. మరుతీనగర్‌లోని శ్రీ స్వరా మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో డాక్టర్ రాకేష్ ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఈసీజీ, 2డీ ఎకో, ట్రెడ్‌మిల్ (టీఎంటీ), రక్తంలో చక్కెర పరీక్షలు ఉచితంగా నిర్వహించడంతో పాటు వైద్యుల ఉచిత సంప్రదింపు కూడా అందించనున్నారు. ఆసక్తి గల ఉద్యోగులు ఆగస్టు 8వ తేది రాత్రి 8 గంటలలోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ఉద్యోగులు తమ ఉద్యోగ గుర్తింపు కార్డు (ఐడీ కార్డు) తప్పనిసరిగా తీసుకురావాలని పేర్కొన్నారు.

**సంప్రదించవలసిన నెంబర్లు : వై. రామమోహన్ , 9948167897 ,08554-224566**

# 'కదిలే టేబుళ్లు' తిరుమల భక్తులకు క్యూలైన్లలో అన్నప్రసాదాల వితరణకు సరికొత్త విధానం

**తిరుమల క్యూలైన్లలో భక్తులకు కదిలే టేబుళ్ల ద్వారా అన్నప్రసాద వితరణ**

**అన్నప్రసాదాల పంపిణీలో టీటీడీ అధికారుల సరికొత్త ప్రయోగం**

**రూ.10 లక్షల వ్యయంతో 7 మీటర్ల పొడవుతో వినూత్న యంత్రం రూపకల్పన**



తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తుల కోసం టీటీడీ అధికారులు ఎప్పటికప్పుడు కొత్త వసతులు కల్పిస్తున్నారు. క్యూలైన్లలో గంటల తరబడి వేచి ఉండే వేలాది మంది భక్తులకు అన్నప్రసాదాల పంపిణీని మరింత వేగవంతం చేసేందుకు టీటీడీ సరికొత్త విధానానికి శ్రీకారం చుట్టింది. విమానాశ్రయాల్లో లగేజీ వచ్చే కన్వేయర్ బెల్ట్ తరహాలో భక్తులకు ప్రసాదాలు అందించేందుకు 'మూవింగ్ టేబుల్స్' (కదిలే టేబుళ్లు) విధానాన్ని అందుబాటులోకి తెచ్చింది.తిరుమల శ్రీవారి దర్శనార్థం నిత్యం వేలాది మంది భక్తులు వస్తుంటారు. పండగలు, వారాంతాలు, సెలవు దినాల్లో ఈ రద్దీ లక్షకు చేరుకుంటుంది. ఆ సమయంలో క్యూకాంప్లెక్స్‌లు, క్యూలైన్లలో భక్తులు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తుంది. వారికి శ్రీవారి సేవకులు ఎప్పటికప్పుడు అన్నప్రసాదాలను చేరవేస్తుంటారు. అయితే, రద్దీ సమయాల్లో క్యూలైన్లలో వేగంగా నడిచే భక్తులకు ప్రసాదాలు అందించడం సేవకులకు కష్టంగా మారుతోంది. ఈ ఇబ్బందులను అధిగమించేందుకు టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి ఓ సరికొత్త ఆలోచన చేశారు. ఇంజినీరింగ్, క్యాటరింగ్ విభాగాల అధికారులతో ప్రత్యేకంగా చర్చించి ఈ 'కదిలే టేబుల్' కు రూపకల్పన చేశారు.రూ.10 లక్షల వ్యయం: భక్తులకు సులభంగా, వేగంగా ప్రసాదాలు అందించాలనే లక్ష్యంతో ఈ మూవింగ్ టేబుల్‌ను ఇంజినీరింగ్ అధికారులు ప్రత్యేకంగా డిజైన్ చేశారు. దాదాపు రూ.10 లక్షల ఖర్చుతో ఈ యంత్రాన్ని రూపొందించారు. దీని పొడవు 7 మీటర్లు ఉంటుంది. అచ్చం కన్వేయర్ బెల్ట్ మాదిరిగా ఇది నిరంతరాయంగా గుండ్రంగా కదులుతూనే ఉంటుంది. ఈ విధానం వల్ల అటు భక్తులకు, ఇటు అన్నప్రసాదాలు పంపిణీ చేసే సేవకులకు ఎంతో సమయం ఆదా కానుంది. పంపిణీలో ఎలాంటి తోపులాటలకు ఆస్కారం ఉండదు.ఈ కదిలే టేబుల్ పనిచేసే విధానం చాలా సులభంగా ఉంటుంది. క్యూలైన్లలో నడిచే మార్గం పక్కనే ఈ టేబుల్‌ను అమర్చుతారు. ఈ టేబుల్‌పై శ్రీవారి సేవకులు ముందే సిద్ధం చేసిన అన్నప్రసాదాల ప్లేట్లను ఉంచుతారు. అవి నెమ్మదిగా క్యూలైన్‌లో ఉన్న భక్తుల వైపు కదులుతూ వస్తాయి. దీంతో క్యూలైన్‌లో భక్తులు ఆగకుండా, తమ దారిన తాము నడుస్తూనే సులభంగా తమకు కావాల్సిన ప్రసాదాల ప్లేట్లను తీసుకోవచ్చు. టేబుల్‌పై భక్తులు ప్లేట్లు తీసుకున్న వెంటనే ఖాళీ అయిన చోట శ్రీవారి సేవకులు ఎప్పటికప్పుడు కొత్త ప్లేట్లను పెడుతూ ఉంటారు.రింగ్‌రోడ్డు వద్ద ప్రయోగం సక్సెస్: ఈ కదిలే టేబుళ్ల విధానాన్ని టీటీడీ అధికారులు గత నెలలో ప్రయోగాత్మకంగా పరిశీలించారు. తిరుమలలోని రింగ్‌రోడ్డు వద్ద ఉన్న క్యూలైన్లలో ఈ మూవింగ్ టేబుల్‌ను ఏర్పాటు చేశారు. ఈ ప్రయోగం నూరు శాతం విజయవంతం అయినట్లు అధికారులు గుర్తించారు. భక్తులు చాలా సంతోషంగా, సులభంగా ఈ టేబుల్ పైనుంచి అన్నప్రసాదాలను తీసుకున్నారని అధికారులు వెల్లడించారు. ఈ విధానంతో పంపిణీ మరింత శుభ్రంగా, వేగంగా జరిగిందని వారు సంతృప్తి వ్యక్తం చేశారు.మరిన్ని క్యూలైన్లలోకి విస్తరణ: రింగ్ రోడ్డు వద్ద ప్రయోగం సక్సెస్ కావడంతో టీటీడీ తదుపరి చర్యలకు ఉపక్రమించింది. భక్తుల రద్దీ అత్యధికంగా ఉండే కీలక ప్రాంతాల్లో ఈ కదిలే టేబుళ్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. వైకుంఠం క్యూకాంప్లెక్స్-1, క్యూకాంప్లెక్స్-2 తో పాటు నారాయణగిరి షెడ్లు, ఇతర క్యూలైన్ మార్గాల్లో ఇలాంటివి సుమారు పది టేబుళ్లను ఏర్పాటు చేసేందుకు ఇంజినీరింగ్ విభాగం వేగంగా కసరత్తు చేస్తోంది.ఇంతకుముందు తయారు చేసిన టేబుల్ పొడవు 7 మీటర్లు ఉండగా, రద్దీకి అనుగుణంగా దాని సైజును మరింత పెంచాలని అధికారులు నిర్ణయించారు. కొత్తగా రాబోయే టేబుళ్ల పొడవును 12 నుంచి 15 మీటర్లకు పెంచేలా ఇంజినీరింగ్ విభాగం ప్రతిపాదనలు సిద్ధం చేస్తోంది. త్వరలోనే ఇవి పూర్తి స్థాయిలో భక్తులకు అందుబాటులోకి రానున్నాయి.

## బట్టలు గ్యాస్ స్టౌపై మరకలు సులువుగా వదలట్లేదా చిటికెలో మాయం చేసే చిట్కా ఇదిగో



వంట చేసేటప్పుడు, ఇతర పనులు చేసేటప్పుడు వంటగది మురికిగా మారడం షరా మామూలే. ముఖ్యంగా వంటగదిలోని గ్యాస్ స్టవ్ మురికిగా మారడం, బట్టలపై నూనె, ఇతర ఆహార మరకలు కనిపించడం సర్వసాధారణం. అయితే వీటిని డిటర్జెంట్‌తో ఎంత రుద్దినా ఒక్కోసారి మరకలు ఓ పట్టాన వదలవు. దీంతో గృహిణులు ప్రతిసారి.. మీరు ఎంత శుభ్రంగా ఉంచినా, వంట చేసేటప్పుడు, ఇతర పనులు చేసేటప్పుడు వంటగది మురికిగా మారడం షరా మామూలే. ముఖ్యంగా వంటగదిలోని గ్యాస్ స్టవ్ మురికిగా మారడం, బట్టలపై నూనె, ఇతర ఆహార మరకలు కనిపించడం సర్వసాధారణం. అయితే వీటిని డిటర్జెంట్‌తో ఎంత రుద్దినా ఒక్కోసారి మరకలు ఓ పట్టాన వదలవు. దీంతో గృహిణులు ప్రతిసారి వంట చేసిన తర్వాత గ్యాస్ స్టవ్‌పై పేరుగు పోయిన మురికి ఎంత శుభ్రం చేసినా వదలడం లేదని తెగ హైరానా పడిపోతుంటారు. అయితే ఈ కింది చిట్కాలను అనుసరించడం ద్వారా మరకలను సులభంగా తొలగించవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. ఎలాగంటే..

### బట్టలపై మరకలు,గ్యాస్ స్టవ్ మురికిని తొలగించడానికి ఉపయోగపడే చిట్కాలు ఇవే..

జీన్స్ నుంచి మరకలు, గ్యాస్ స్టవ్‌ల నుంచి మురికి, ఇస్త్రీ బోర్డుల నుంచి మరకలను సులభంగా ఎలా తొలగించాలో చిట్కాలను అందించే ఓ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఈ వీడియోలో మరకలు వదిలించే సింపుల్ చిట్కాలు చూసేయండి.

### ఏపీ పీజీసెట్ 2025 దరఖాస్తు గడువు పెరిగిందోచ్.. ఎప్పటి వరకంటే?

జీన్స్ మీద మరకలు ఉంటే, వాటిని స్క్రబ్ చేయడానికి డిటర్జెంట్ ఉపయోగించే బదులు, మరకలు ఉన్న ప్రదేశంలో కొద్దిగా బేకింగ్ సోడాను అప్లై చేసి, పైన సాదా కాగితాన్ని ఉంచి, ఇస్త్రీ బోర్డుతో కొద్దిగా వేడి చేయడం ద్వారా మరకను సులభంగా తొలగించవచ్చు. గ్యాస్ స్టవ్ మీద గ్రీజు లేదా ఇతర మురికి ఉంటే, దానిపై సబ్బు నీరు పోసి, స్క్రబ్బర్ తో సున్నితంగా రుద్దడం ద్వారా మురికిని తొలగించవచ్చు. ఇస్త్రీ చేసేటప్పుడు ఫాబ్రిక్ రంగు ఇస్త్రీ బోర్డుకు అంటుకుంటే, ఇస్త్రీ బోర్డును కొద్దిగా వేడి చేసి, మరకపై ఆస్ప్రిన్ టాబ్లెట్‌ను రుద్దడం ద్వారా మరకను సులభంగా తొలగించవచ్చు. ఈ చిట్కాలను అనుసరించడం ద్వారా మరకలు, ధూళిని సులభంగా తొలగించవచ్చు.

**గమనిక:** ఈ కంటెంట్ సాధారణ సమాచారం కోసం మాత్రమే. మరింత సమాచారం కోసం ఎల్లప్పుడూ వైద్యుడిని సంప్రదించడం మర్చిపోవద్దు.

## తల్లికి ప్రేమను చాటే అద్భుత బహుమతులు మదర్స్ డేకుబెస్ట్ గిఫ్ట్ ఐడియాలు ఇవే



ఈ ప్రపంచంలో తల్లి ప్రేమకు మించింది మనిషికి ఏదీ లేదు. ఏ తల్లి అయినా తన బిడ్డ భవిష్యత్ బాగా ఉండాలని కోరుకుంటుంది. ఈ నేపథ్యంలో మరో రెండు రోజుల్లో మదర్స్ డే జరగనుంది. ఈ మదర్స్ డే రోజున తమ తల్లులకు మరుపురాని బహుమతులు ఇవ్వాలని చాలా మంది అనుకుంటారు. ఈ నేపథ్యంలో మదర్స్ డే రోజు తల్లులకు గిఫ్ట్ ఇవ్వడానికి బెస్ట్ గిఫ్ట్ ఐడియాల గురించి ఓ సారి తెలుసుకుందాం. అమెరికా, భారతదేశం, కెనడా, యూరప్‌లోని ఎక్కువ భాగంతో సహా అనేక దేశాల్లో మే 11, 2025 ఆదివారం నాడు మదర్స్ డే జరుపుకుంటారు. ప్రతి సంవత్సరం మే నెలలో రెండో ఆదివారం నాడు మదర్స్ డే జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. అయితే ఈ రోజును పురస్కరించుకుని పిల్లలకు తమ తల్లులకు మంచి బహుమతులు ఇస్తూ ఉంటారు. అయితే ఇప్పుడు బడ్జెట్ ఫ్రెండ్లీ బహుమతులతోనే అమ్మను సంతోష పెట్టే బహుమతుల కోసం ఎక్కువగా ఆలోచిస్తున్నారు. ఈ నేపథ్యంలో ది బెస్ట్ 5 గిఫ్ట్ ఐడియాలపై ఓ లుక్కేద్దాం.

### డిజిటల్ ఫోటో ఫ్రేమ్

మనకు తల్లితో ఉన్న అనుబంధాన్ని ఇప్పటికే చాలా వరకు ఫొటోల్లో నిక్షిప్తం చేసుకుంటూ ఉంటాం. ఈ అన్ని ఫొటోలను కలిపి డిజిటల్ ఫ్రేమ్‌గా లేదా షేర్డ్ ఆన్‌లైన్ ఆల్బమ్‌గా తయారు చేయండి. భౌతిక ఫోటోల మాదిరిగా కాకుండా ఈ ఆన్‌లైన్ ఆల్బమ్ ఆమెతో గడిపిన సంతోష సమయాన్ని గుర్తు చేస్తూంటుంది.

### పూలుజి

మీరు మీ తల్లికి దూరంగా ఉంటే ఆమె ఉండే ప్రాంతానికి సమీపంలోని పూల వ్యాపారులు లేదా ఆన్‌లైన్ సేవల ద్వారా అదే రోజు డెలివరీ అయ్యేలా ఆమెకు ఇష్టమైన పూలతో బొకే పంపితే సర్‌ప్రైజింగ్ గిఫ్ట్‌లా ఉంటుంది. ఇండోర్ ప్లాంట్ లేదా ఆమెకు ఇష్టమైన రంగు పూలను ఇవ్వడం ద్వారా సంతోషపెట్టవచ్చు.

### మొబైల్ ఛార్జింగ్‌కి ఎంత విద్యుత్ ఖర్చు అవుతుందో మీకు తెలుసా..?

**ఈ-కార్డ్ గిఫ్ట్**

ఆమెకు ఇష్టమైన వస్తువులను అమెజాన్, ఫ్లిప్ కార్ట్ వంటి సైట్స్‌లో ఆర్డర్ చేసి వాటితో పాటు ఈ-గిఫ్ట్ కార్డుతో ఆమె శుభాకాంక్షలు తెలపవచ్చు. లేదా ఆమె ఇష్టమైన భోజన డెలివరీ లేదా దుస్తుల యాప్ కోసం వోచర్‌లను వెంటనే ఈ-మెయిల్ చేయడం ద్వారా ఆమెకు నచ్చిన వస్తువులను కొనుగోలు చేసుకునేలా చేయవచ్చు.

**వీడియో మెసేజ్**

మీ తల్లి మీకు ఎంత స్పెషల్? ఆవిడంటే మీకు ఎంత ఇష్టం అనే విషయాలను చెబుతూ ఓ లెటర్ రాసి ఆమెకు ఇవ్వడంతో పాటు వీడియో సందేశాన్ని ఆమెకు చూపండి. ఎందుకుంటే గిఫ్ట్ షాప్స్‌లో దొరికే లెటర్స్ కంటే స్వ దస్తూరితో రాసిన లెటర్‌ను ఆమెకు అపూరమైనదిగా ఉంటుంది.

**తల్లితో సమయం గడపడం**


మదర్స్ డే రోజు మొత్తం మీ సమయాన్ని మొత్తం ఆమెకే కేటాయించండి. అది ఆమెకు మరుపురాని బహుమతిగా ఉంటుంది. ఆమెతో కలిసి సినిమా చూడటం, వాకింగ్‌కు వెళ్లడం లేదా టీ లేదా కాఫీ తాగుతూ సమయం గడపాలి. ఆమెను పని చేయనివ్వకుండా ఆ రోజు పని మొత్తం మీరే చేయడానికి ప్రయత్నించడం ఉత్తమం.

## కొలెస్ట్రాల్‌తో బాధపడుతున్నారా

**ఈ చిట్కాలు పాటిస్తే మేలంటున్న నిపుణులు!**

**వంటింటి పదార్థాలతో "కొలెస్ట్రాల్" నియంత్రణ**

**గుండె ఆరోగ్యంలో కీలక పాత్ర పోషిస్తాయట**



రక్తనాళాల్లో పూడికల్ని పోగేసి, చివరికి గుండెపోటు, స్ట్రోక్‌ను తెచ్చిపెట్టే కొలెస్ట్రాల్ అంటే అందరికీ భయమే. రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలు పెరగడానికి మన ఆహారపు అలవాట్లుతో పాటు జీవనశైలి, ఒత్తిడి, వ్యాయామం లేకపోవడం వంటివి కూడా కొలెస్ట్రాల్ పెరగడానికి దారితీస్తాయంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో కొలెస్ట్రాల్ నియంత్రణలో ఉండటానికి కొన్ని చిట్కాలు సూచిస్తున్నారు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!

**ధనియాలు :** ధనియాలను వంటల్లోనే కాకుండా వైద్యంలో కూడా విస్తృతంగా ఉపయోగిస్తారు. ధనియాల నీరు లేదా వాటి సారం, శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడంలో సహాయపడుతుందని కొన్ని అధ్యయనాల్లో వెల్లడైంది. ధనియాలలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు పుష్కలంగా ఉంటాయంటున్నారు నిపుణులు. ఇవి శరీరంలోని కొవ్వును కరిగించడానికి, గుండెను రక్షించడానికి తోడ్పడతాయని చెబుతున్నారు. వీటిని వంటల్లో లేదా కూరల్లో వాడుకోవడమే కాకుండా, ఉదయాన్నే ధనియాల నీటిని తాగడం వల్ల మంచి ఫలితం ఉంటుందని తెలియజేస్తున్నారు. ఈ సులభమైన ఇంటి చిట్కా కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో ఉంచడానికి సహాయపడుతుందని పేర్కొంటున్నారు.

**అవిసె గింజలు :** గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరిచే పోషకాలు అవిసె గింజలలో పుష్కలంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇందులోని ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు.. ముఖ్యంగా ఆల్ఫా-లినోలెనిక్ ఆమ్లం (ూూూ) రక్తంలోని చెడు కొలెస్ట్రాల్ (ాణూ) స్థాయిలను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయని అంటున్నారు. అందువల్ల వీటిని తరచూ ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా గుండె గుండె జబ్బుల ప్రమాదం తగ్గుతుందని వెల్లడిస్తున్నారు.కరిగే పీచు పదార్థం పేగులలో కొలెస్ట్రాల్ శోషణను తగ్గిస్తుందంటున్నారు నిపుణులు. అలాగే ూూూ వాపును తగ్గించి రక్తనాళాల పనితీరును మెరుగుపరుస్తుందని చెబుతున్నారు. పొడి చేసిన అవిసె గింజలు లేదా అవిసె నూనె వాడటం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుందని పలు పరిశోధనల్లో తేలింది. ఈ క్రమంలో రోజువారీ ఆహారంలో స్మూతీలు, తృణధాన్యాలు లేదా బేక్ చేసిన పదార్థాలలో అవిసె గింజలను చేర్చుకోవాలని సూచిస్తున్నారు.

**ద్రాక్ష గింజల సారం :** ద్రాక్ష గింజల సారంలో 'పాలీఫెనాల్స్' అనే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇవి రక్తనాళాలను సంరక్షించడమే కాకుండా గుండెకు చేదోడుగా నిలుస్తాయంటున్నారు. ద్రాక్ష గింజల సారం మొత్తం కొలెస్ట్రాల్‌ను, ాణూ ను తగ్గించగలదని చీఫ్‌ఆశీఖుశ్రీ ాఅఎత్మీతీఎ శీట వీవనఅఎఆఅవ అధ్యయనం పేర్కొంది. ఆపిల్స్, ద్రాక్ష, స్ట్రాబెర్రీలు, సిట్రస్ పండ్లు పండ్లలో పెక్టిన్ పుష్కలంగా ఉంటుంది, ఇది ాణూ తగ్గించే ఒక రకమైన కరిగే ఫైబర్ అని ఝతీఝతీఎ ఎమ్మశ్రీష్ట్ర ాబఎశ్రీఅంష్ట్రఅఅస్త్ర అధ్యయనం పేర్కొంది.అంతేకాకుండా, ఇది రక్తనాళాలను మరింత దృఢంగా మారుస్తుందంటున్నారు నిపుణులు. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్ శక్తి కొలెస్ట్రాల్ ఆక్సీకరణను తగ్గించడంలో సహాయపడుతుందని చెబుతున్నారు. దీనివల్ల ధమనులు దెబ్బతినకుండా ఉంటాయని పేర్కొంటున్నారు. ద్రాక్ష గింజల సారానికి సంబంధించిన సప్లిమెంట్లను తీసుకునే వారిలో కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గడమే కాకుండా, గుండె ఆరోగ్య సూచికలు మెరుగుపడినట్లు అధ్యయనాలు చెబుతున్నాయి.

**గ్రీన్ టీ :** గ్రీన్ టీలో 'కాటెచిన్స్' (ఖ్ఫవఎష్ట్రఅఅం) అనే యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇవి ాణూను, మొత్తం కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయంటున్నారు. క్రమం తప్పకుండా గ్రీన్ టీ తీసుకోవడం వల్ల మంచి కొలెస్ట్రాల్ స్థాయిలు మెరుగుపడతాయని, గుండె జబ్బుల ప్రమాదం తగ్గుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో ఆరోగ్యకరమైన జీవనశైలిలో భాగంగా, ప్రతిరోజూ చక్కెర కలపని కొన్ని కప్పుల గ్రీన్ టీ తాగడం వల్ల కొలెస్ట్రాల్ నియంత్రణలో ఉంటుందట.

**దాల్చిన చెక్క :** దాల్చిన చెక్క అనేది ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు ఉపయోగించే ఒక సుగంధ ద్రవ్యం. దీని సువాసనతోపాటు, దాల్చిన చెక్క కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుందని కొన్ని అధ్యయనాల్లో వెల్లడైంది. ఇది మొత్తం కొలెస్ట్రాల్, ాణూ, ట్రైగ్లిజరైడ్లను తగ్గించడంలో తోడ్పడుతుందంటున్నారు నిపుణులు. ఇతర ఆహార పదార్థాలతో కలిపి తీసుకున్నప్పుడు, దాల్చిన చెక్క ఎణూ స్థాయిలను మెరుగుపరచడానికి కూడా సహాయపడుతుందంటున్నారు నిపుణులు. దీనికి కారణం దాల్చిన చెక్కలో ఉండే పాలీఫెనాల్స్ కారణమట. ఇవి యాంటీ ఆక్సిడెంట్లుగా పనిచేసి గుండె జబ్బులకు దారితీసే వాపు, కణాల నష్టాన్ని అరికట్టడంలో సహాయపడతాయని చెబుతున్నారు. అయితే, ఏదైనా ఆరోగ్య మార్పుల కోసం దాల్చిన చెక్కను ఆహారంలో చేర్చుకునే ముందు డాక్టర్‌ని సంప్రదించడం మంచిదంటున్నారు.


**పసుపు :** పసుపు ప్రతిరోజూ పసుపు లేదా కర్కుమిన్ తీసుకోవడం వల్ల మొత్తం కొలెస్ట్రాల్, ాణూ తగ్గుతాయని చీఫ్‌ఆశీఖుశ్రీ ాఅఎత్మీతీఎ శీట వీవనఅఎఆఅవ అధ్యయనం పేర్కొంది. పసుపును రోజువారీ ఆహారంలో చేర్చుకోవచ్చు లేదా పాలు, టీ వంటి వాటిలో కలిపి తీసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. అయితే, పసుపు సప్లిమెంట్లను మాత్రం కేవలం డాక్టర్ల పర్యవేక్షణలోనే తీసుకోవాలని సూచిస్తున్నారు.

**పచ్చి వెల్లుల్లి :** ప్రతిరోజూ వెల్లుల్లి తీసుకోవడం వల్ల మొత్తం కొలెస్ట్రాల్, ాణూ తగ్గుతుందని చీఫ్‌ఆశీఖుశ్రీ ాఅఎత్మీతీఎ శీట వీవనఅఎఆఅవ అధ్యయనం పేర్కొంది. ఈ తగ్గుదల గుండె సమస్యలు, స్ట్రోక్ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గిస్తుందని తెలిపింది. ఈ క్రమంలో కొలెస్ట్రాల్‌ను సమతుల్యంగా ఉంచుకోవడానికి వెల్లుల్లిని ఆహారంగా తీసుకోవడం లేదా సప్లిమెంట్ల రూపంలో వాడటం ఒక సులభమైన మార్గమంటున్నారు నిపుణులు. వెల్లుల్లిని తాలింపుల్లో లేదా పచ్చడి రూపంలో వంటలకు సులభంగా జోడించవచ్చని చెబుతున్నారు. ఒకవేళ మీరు దీనిని పచ్చిగా తినగలిగితే, ఒక వెల్లుల్లి రెబ్బను నలిపి, దానిని తినడానికి ముందు రెండు నిమిషాల పాటు పక్కన పెట్టాలని సూచిస్తున్నారు.

## సింధూరం స్వచ్ఛమైనదో నకిలీదో గుర్తించేదెలా అసలు ఎలా తయారు చేస్తారంటే



కాదేదీ కల్తీకి అనర్హం అన్న సామెతను సార్థకం చేస్తూ దేశంలో అనేక వస్తువులు, నిత్యవసర వస్తువులు, తినే ఆహారం అన్నింటిలోనూ కల్తీకి తెగబడుతున్నారు కొందరు కేటుగాళ్లు. పాలు, పెరుగు, జున్ను, పండ్లు, కూరగాయలు, ఉప్పు, పప్పు, వంటనూనెలు ఇలా ఒక్కటేమిటీ.. ఈ కలికాలంలో ప్రతిదీ కల్తీమయమే. అరటి, మామిడి, బొప్పాయి వంటి పండ్లు, తియ్యటి చక్కెరలో కెమికల్స్, బెల్లం రంగు, రుచి రావడం కోసం కూడా రసాయనాలు వాడుతున్నారు. చివరకు ఆడవాళ్లు నుదుటన ధరించే సింధూరంలోనూ కల్తీ ఉంటుందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. మార్కెట్లో నకిలీ సిందూరం దొరుకుతుండటంతో మహిళలు అనారోగ్యాల బారిన పడుతున్నారు. అసలు, నకిలీ సిందూరాలను ఎలా గుర్తించాలో తెలుసుకుందాం. హనుమంతుడి విగ్రహం ఎప్పుడు సింధూరముతో నిండి వుంటుంది. ముత్తాయిదువులు నుదిటన ధరించే సింధూరం ఎలా తయారు చేస్తారో తెలిస్తే ఆశ్చర్యపోవాల్సిందే. ఎందుకంటే సింధూరం ఒక చెట్టు కాయల నుంచి తయారు చేస్తారు. దీనిని లిపిస్టిక్ ట్రీ అని కూడా అంటారు. సింధూరం చెట్టు కాయలు స్ట్రాబెర్రీకి చాలా దగ్గరగా ఉంటాయి. హనుమంతుడి విగ్రహం ఎప్పుడు సింధూరముతో నిండి వుంటుంది. ముత్తాయిదువులు నుదిటన ధరించే సింధూరం ఎలా తయారు చేస్తారో తెలిస్తే ఆశ్చర్యపోవాల్సిందే. ఎందుకంటే సింధూరం ఒక చెట్టు కాయల నుంచి తయారు చేస్తారు. దీనిని లిపిస్టిక్ ట్రీ అని కూడా అంటారు. సింధూరం చెట్టు కాయలు స్ట్రాబెర్రీకి చాలా దగ్గరగా ఉంటాయి.ఆయా ప్రాంతాలని బట్టి ఎరుపు, మెరూన్ రంగుల్లో ఈ కాయలు ఉంటాయి. కాయని వలిచి అందులో ఉండే పిక్కల నుండి సింధురాన్ని తీస్తారు. ఆ పిక్కలని ఎండబెట్టి పొడి చేస్తే సింధూరం పొడి తయారవుతుంది. పచ్చి పిక్కలని నలిపితే కూడా చేతికి సింధూరం రంగు అంటుకుంటుందని చెబుతున్నారు. ఇదీ అసలైన సిందూరం. సింధూరం కాయలోని గింజలన్నీ ఒక పాత్రలో చేర్చి కాస్త నీళు ్ళ చిలకరించి కలిపితే సింధూరం తయారైనట్టే. ఆయా ప్రాంతాలని బట్టి ఎరుపు, మెరూన్ రంగుల్లో ఈ కాయలు ఉంటాయి. కాయని వలిచి అందులో ఉండే పిక్కల నుండి సింధురాన్ని తీస్తారు. ఆ పిక్కలని ఎండబెట్టి పొడి చేస్తే సింధూరం పొడి తయారవుతుంది. పచ్చి పిక్కలని నలిపితే కూడా చేతికి సింధూరం రంగు అంటుకుంటుందని చెబుతున్నారు. ఇదీ అసలైన సిందూరం. సింధూరం కాయలోని గింజలన్నీ ఒక పాత్రలో చేర్చి కాస్త నీళ్ళు చిలకరించి కలిపితే సింధూరం తయారైనట్టే.ఇకపోతే, ఈ సింధూరం చెట్టు ఆకులు తమలపాకు కి దగ్గరగా ఉంటాయట. తెల్లటి పూలు పూస్తాయి. గుత్తులు గుత్తులగా కాయలు కాస్తాయి. కాయలు విచ్చుకుంటాయి. ఎంత జాగ్రత్తగా విచ్చుకుంటుందంటే.. కాయలోని సగం డిప్ప మూత తెరిచినట్టుగా పైకి లేస్తుంది. కానీ, ఒక్క గింజ కూడా కిందపడదు. ఇకపోతే, ఈ సింధూరం చెట్టు ఆకులు తమలపాకు కి దగ్గరగా ఉంటాయట. తెల్లటి పూలు పూస్తాయి. గుత్తులు గుత్తులగా కాయలు కాస్తాయి. కాయలు విచ్చుకుంటాయి. ఎంత జాగ్రత్తగా విచ్చుకుంటుందంటే.. కాయలోని సగం డిప్ప మూత తెరిచినట్టుగా పైకి లేస్తుంది. కానీ, ఒక్క గింజ కూడా కిందపడదు.అసలు సిందూరం చెట్టు నుండి తయారవుతుంది. నకిలీ సిందూరం లెడ్, సింథటిక్ రంగులతో తయారవుతుంది. గుర్తించడానికి కాస్త సిందూరాన్ని తీసుకుని చేతిపై వేసుకుని బాగా రుద్ది ఊదండి.. అప్పుడు అది ఎగిరిపోతే అసలు, చేతికి అంటుకుంటే నకిలీ అని గుర్తుపెట్టుకోండి. సింథటిక్ రంగుల వల్ల నకిలీ సిందూరం చేతికి అంటుకుంటుంది. అసలు సిందూరం చెట్టు నుండి తయారవుతుంది. నకిలీ సిందూరం లెడ్, సింథటిక్ రంగులతో తయారవుతుంది. గుర్తించడానికి కాస్త సిందూరాన్ని తీసుకుని చేతిపై వేసుకుని బాగా రుద్ది ఊదండి.. అప్పుడు అది ఎగిరిపోతే అసలు, చేతికి అంటుకుంటే నకిలీ అని గుర్తుపెట్టుకోండి. సింథటిక్ రంగుల వల్ల నకిలీ సిందూరం చేతికి అంటుకుంటుంది.సున్నం, సింథటిక్ రంగులు, గాజు ముక్కలతో నకిలీ సిందూరం తయారవుతుంది. అసలు సిందూరం మొక్కల నుండి సేకరించిన విత్తనాలతో తయారవుతుంది. నెత్తిన చిటికెడు సిందూరం కూడా అనారోగ్యాలకు దారితీయవచ్చు. సిందూర తయారీలో వాడే కెమికల్స్ జుట్టు రాలడానికి కారణం కావచ్చు. సున్నం, సింథటిక్ రంగులు, గాజు ముక్కలతో నకిలీ సిందూరం తయారవుతుంది. అసలు సిందూరం మొక్కల నుండి సేకరించిన విత్తనాలతో తయారవుతుంది. నెత్తిన చిటికెడు సిందూరం కూడా అనారోగ్యాలకు దారితీయవచ్చు. సిందూర తయారీలో వాడే కెమికల్స్ జుట్టు రాలడానికి కారణం కావచ్చు.



## ఉదయం నిద్రలేవగానే గ్లాసుడు గోరువెచ్చని నీళ్లు తాగితే మీ లైఫ్‌లో సరికొత్త చాప్టర్ మొదలైనట్లే



చిన్నతనం నుంచి తల్లిదండ్రులు, ఆరోగ్య నిపుణులు ఉదయం నిద్ర లేవగానే గోరువెచ్చని నీరు తాగాలని పదేపదే చెబుతుంటారు. నిజంగా.. దీన్ని సీరియస్‌గా తీసుకునే వారు ప్రతి రోజూ ఈ అలవాటును అనుసరిస్తుంటారు. కానీ చేయలేని వారు అంతే స్థాయిలో నష్టపోతారు కూడా. అయితే ఈ అలవాటు మన ఆరోగ్యానికి ఎంత మంచిదో మీకు తెలుసా..? ఉదయం నిద్ర లేవగానే గోరువెచ్చని నీరు తాగడం ఓ మంచి అలవాటు. అందుకే చిన్నతనం నుంచి తల్లిదండ్రులు, ఆరోగ్య నిపుణులు ఈ విషయాన్ని పదేపదే చెబుతుంటారు. దీన్ని సీరియస్‌గా తీసుకునే వారు ప్రతి రోజూ ఈ అలవాటును అనుసరిస్తుంటారు. కానీ చేయలేని వారు అంతే స్థాయిలో నష్టపోతారు కూడా. అయితే ఈ అలవాటు మన ఆరోగ్యానికి ఎంత మంచిదో మీకు తెలుసా..? అవును. ఉదయం గోరువెచ్చని నీరు త్రాగడం వల్ల మన ఆరోగ్యంలో అనేక మార్పులు వస్తాయట. ఆయుర్వేదం నుంచి సైన్స్ వరకు ఉదయం ఖాళీ కడుపుతో గోరువెచ్చని నీరు త్రాగడం ప్రయోజనకరమని చెబుతుంది. కాబట్టి ఉదయం నిద్రలేచిన తర్వాత గోరువెచ్చని నీరు తాగడం వల్ల శరీరంపై ఎలాంటి ప్రభావాలు ఉంటాయో ఇక్కడ తెలుసుకుందాం..

### ఉదయం గోరువెచ్చని నీరు త్రాగడం వల్ల కలిగే ప్రయోజనాలు ఇవే..

**జీర్ణవ్యవస్థ బాగుంటుంది**

ఉదయం పూట నిద్ర లేచిన వెంటనే గోరువెచ్చని నీరు తాగడం వల్ల జీర్ణవ్యవస్థకు చాలా మేలు జరుగుతుంది. ఇది కడుపులో గ్యాస్, అజీర్ణం, ఆమ్లత్వం వంటి సమస్యల నుంచి ఉపశమనం కలిగించడమే కాకుండా మలబద్ధకం నుంచి ఉపశమనం కలిగించి కడుపు తేలికగా అనిపించేలా చేస్తుంది. ఇది పేగు కండరాలను కూడా సడలిస్తుంది.

**విషాన్ని తొలగిస్తుంది**

ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో గోరువెచ్చని నీరు తాగడం వల్ల శరీరం పూర్తిగా నిర్విషీకరణ చెందుతుంది. ఈ నీరు శరీరం నుంచి విషాన్ని బయటకు పంపి, శరీరాన్ని లోపలి నుంచి శుద్ధి చేసి, చర్మాన్ని ప్రకాశవంతంగా మారుస్తుంది. కొంతమంది నిమ్మకాయ, తేనె కలిపి తాగుతారు. ఇది నిర్విషీకరణ ప్రక్రియకు మరింత సహాయపడుతుంది.

### ఏపీ పీజీసెట్ 2025 దరఖాస్తు గడువు పెరిగిందోచ్.. ఎప్పటి వరకంటే?

**జీవక్రియను పెంచుతుంది**

మీరు బరువు తగ్గాలనుకుంటే ఉదయం గోరువెచ్చని నీరు తాగడం మంచిది. ఇది శరీర జీవక్రియను పెంచుతుంది. కాబట్టి, కేలరీలు వేగంగా కరుగుతాయి. ఉదయం గోరువెచ్చని నీరు తాగడం వల్ల రోజంతా శక్తి లభిస్తుందని వైద్యులు అంటున్నారు. శరీరం చురుగ్గా ఉంటుంది కూడా.

**రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది**

ఉదయం గోరువెచ్చని నీరు తాగడం వల్ల రక్త ప్రసరణ కూడా మెరుగుపడుతుంది. అదనంగా ఇది గుండె ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. ఇది కండరాలపై ఒత్తిడిని కూడా తగ్గిస్తుంది.

**చర్మ కాంతి పెరుగుతుంది**

ఉదయం గోరువెచ్చని నీరు తాగడం వల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. శరీరాన్ని లోపలి నుంచి శుభ్రపరిచి మేలు చేస్తుంది. దాని ప్రభావాలు చర్మంపై కూడా కనిపిస్తాయి. అంతేకాకుండా గోరువెచ్చని నీరు చర్మాన్ని హైడ్రేట్ చేస్తుంది. మొటిమలు, ముడతలను తగ్గించి చర్మాన్ని ప్రకాశవంతంగా మారుస్తుంది. చర్మ సంబంధిత సమస్యలతో బాధపడేవారు రోజూ ఉదయాన్నే గోరువెచ్చని నీరు తాగడం ప్రయోజనకరంగా ఉంటుంది.

**గమనిక:**


ఈ కంటెంట్ సాధారణ సమాచారం కోసం మాత్రమే. మరింత సమాచారం కోసం ఎల్లప్పుడూ వైద్యుడిని సంప్రదించడం మర్చిపోవద్దు.

# తెలిసిన వారే కదా అని మనీ ట్రాన్స్ ఫర్ చేస్తున్నారా

**ఈ ప్రమాదంలో పడే ఛాన్స్**

**తెలియకుండానే మ్యూల్ ఖాతాలుగా మారిపోతున్నవారు ఎందరో**

**తీవ్రంగా హెచ్చరిస్తున్న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**



ఒక వ్యక్తి చిన్న బిజినెస్ నడుపుతున్నాడు. తెలిసిన వ్యక్తి ఒకరు వచ్చి, “నా వద్ద 10 వేల రూపాయల క్యాష్ ఉంది. ఫ్రెండ్‌కు అర్జెంటుగా పంపించాలి. ఈ క్యాష్ తీసుకొని, ఆన్‌లైన్ ద్వారా మా ఫ్రెండ్ నంబర్‌కు పంపిస్తారా ప్లీజ్” అని రిక్వెస్ట్ చేశాడు. అయ్యో దానికేముంది ఇలా ఇవ్వండి అని క్యాష్ తీసుకున్నాడు. అతని ఫ్రెండ్ మొబైల్ నంబర్ చెప్పమని, వెంటనే యూపీఐ ద్వారా 10 వేల రూపాయలు ట్రాన్స్‌ఫర్ చేసేసి, తన పనిలో మునిగిపోయాడు. వారం రోజుల తర్వాత ఉదయాన్నే పోలీస్ జీప్ వచ్చి అతని ఇంటి ముందు ఆగింది. మిమ్మల్ని విచారించాలి స్టేషన్‌కు పదండి అన్నారు. “ఏం జరిగింది సార్ తప్పుడు అడ్రస్‌కు వచ్చినట్టున్నారు!” అని అతను భయపడుతున్నాడు. “కరెక్టు పర్సన్ వద్దకే వచ్చాం పదండి”. అంటూ పోలీసు వాహనం ఎక్కించారు. అక్కడికి వెళ్లిన తర్వాత.. పలానా తేదీన మీరు ఈ నంబర్‌కు రూ. 10 వేలు పంపించారు. అతనికి, నీకు ఏంటి సంబంధం అని ప్రశ్నించారు. ఆరోజు జరిగింది ఆయన చెప్పాడు. మీరు డబ్బు పంపింది సైబర్ నేరగాళ్లకు. మీరు కూడా ఆ గ్యాంగ్‌లో సభ్యులు కాదని గ్యారెంటీ ఏంటి అని నిలదీశారు. హతాశుడైన ఆ వ్యక్తికి పై ప్రాణాలు పైన్నే పోయినంత పనైంది. ఇలా, నగదు అక్రమ చెలామణిలో ఇరుక్కుపోతున్న అమాయకులు బోలెడంత మంది. తమకు తెలియకుండానే మ్యూల్ ఖాతాలుగా మారిపోతున్న వారు ఇంకెంతో మంది. సైబర్ నేరగాళ్లు తెలివిగా వ్యవహరిస్తూ, ఇలాంటి వాళ్లను వాడుకుని, నేరాల్లో ఇరికిస్తున్నారు. ఇలాంటి వాటిల్లో చిక్కుకోకుండా ఉండాలంటే మ్యూల్ ఖాతాలుగా మారకుండా జాగ్రత్తపడాలని సాక్షాత్తూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హెచ్చరిస్తోంది.

**మ్యూల్ ఖాతా అంటే ఏమిటి**

సైబర్ నేరగాళ్లు తాము దోచుకున్న డబ్బును చట్టబద్ధంగా మార్చుకోవడానికి ఇతరుల బ్యాంక్ ఖాతాలను వాడుకుంటారు. ముందుగా వాళ్ల ఖాతాల్లోకి నగదు బదిలీ చేసి, ఆ తర్వాత మరో ఖాతాలోకి ట్రాన్స్‌ఫర్ చేయాలని కోరుతారు. ఇలా నేరగాళ్ల కోసం డబ్బు అక్రమంగా బదిలీ చేయడానికి ఉపయోగపడే బ్యాంక్ ఖాతాలనే ‘మ్యూల్ ఖాతాలు’ అంటారు. తెలిసిన వారేననే కారణంతోనో, కమీషన్ ఇస్తారన్న ఆశతోనో మీ బ్యాంక్ ఖాతాను ఇతరులకు వాడుకోనిస్తే ఖతమే! మీరు తీవ్రమైన ప్రమాదంలో పడినట్లేనని అధికారులు హెచ్చరిస్తున్నారు.

**ఇలా టార్గెట్ చేస్తారు**

సైబర్ ముఠాలు సాధారణంగా విద్యార్థులు, గృహిణులు, నిరుద్యోగులను టార్గెట్ చేస్తారు. పార్ట్ టైమ్ జాబ్స్ పేరుతో వలవేస్తారు. ఇంట్లో కూర్చుని డబ్బు సంపాదించవచ్చు అంటారు. మీకు ఆన్‌లైన్‌లో ఏదో పని కేటాయిస్తారు. దానికి ప్రతిగా కమీషన్ చెల్లిస్తామని చెబుతారు. అలా డబ్బును మీ ఖాతాలో వేస్తారు. తిరిగి మరో ఖాతాకు పంపించాలని చెబుతారు. పాత పరిచయాలతోనో, మీ బంధువులకు తెలిసిన వారిమనో నమ్మించి, అత్యవసరంగా డబ్బు పంపించాలంటూ మీ ఖాతాలను వాడుకు ంటారు. ఇలాంటి వ్యవహారాల విషయంలో అ త్యంత జాగ్రత్తగా ఉండాలని ఆర్బీఐ హెచ్చ రిస్తోంది.

**నాకు సంబంధం లేదంటే కుదరదు**

చాలా కేసుల్లో అమాయకులు కూడా ఉంటారు. నిజానికి వారికి, నేరాలకు ఎలాంటి సంబంధమూ ఉండదు. కానీ, ఇలా ఒక చిన్న పొరపాటు ద్వారా తమకు తెలియకుండానే ఆ నేరంలో భాగమైపోతారు. అందుకే అనుమా నాస్పద లావాదేవీలకు మీ బ్యాంకు ఖాతాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించకూడదని ఆర్బీఐ హెచ్చరిస్తోంది. మీ అకౌంట్లోకి డబ్బు పంపేవారు ఎవరు ఎందుకు పంపుతున్నారు మీరు ఎవరికి సెండ్ చేస్తున్నారు ఎందుకు చేస్తున్నారు అనేది తప్పకుండా తెలిసే ఉండాలని చెబుతోంది. మీ బ్యాంక్ ఖాతాకు వంద శాతం మీదే బాధ్యత. చాలా మంది తమకు తెలియకుండా జరిగింది కాబట్టి, తమకు ప్రమాదం ఏమీ ఉండదని అనుకుంటారు. కానీ, చట్టం దృష్టిలో నేరగాడితోపాటు మీరూ చిక్కుల్లో పడే ప్రమాదం ఉంటుంది. మనీ లాండరింగ్, ఐటీ చట్టాల కింద విచారణ ఎదుర్కోవాల్సి వస్తుంది. మీ బ్యాంక్ అకౌంట్లు, క్రెడిట్ కార్డులు బ్లాక్ అవడంతోపాటు చాలా ఇబ్బందులు వస్తాయని ఆర్బీఐ హెచ్చరిస్తోంది. అందుకే తెలియని వారికి మీ బ్యాంకు ఖాతాలను ఉపయోగించుకునే అవకాశం అస్సలే ఇవ్వకూడదు. మీ బ్యాంక్ లాగిన్ వివరాలు, పాస్‌వర్డ్‌లు, ఓటీపీ వంటివి ఎవరికీ షేర్ చేయకూడదు. మీకు సంబంధం లేని డబ్బును వేరే వ్యక్తులు మీ అకౌంట్లో వేస్తామని చెప్పినా, మీ చేతిలో క్యాష్ పెట్టి మరొకరికి పంపించాలని కోరినా, ఒకటికి వందసార్లు ఆలోచించుకోవాలి. తెలిసో తెలియకో ఇలాంటి లావాదేవీలు జరిగితే వెంటనే సైబర్ క్రైమ్ అధికారులు ఫిర్యాదు చేయాలి. లేకపోతే ఇబ్బందులు తప్పవని ఆర్బీఐ హెచ్చరిస్తోంది.

# జీతం నెలకు రూ.లక్షా 60వేలు చెల్లించాల్సిన ఈఎంఐ రూ.లక్షా 85వేలు



కొందరికి జీతం ఎక్కువ ఉన్నా.. అప్పుల్లో కూరుకుపోతున్నారు. సరైన ప్లాన్ లేకుండా అప్పులు చేస్తున్నారు. తాజాగా ఓ టెక్కీ సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ వైరల్ గా మారుతుంది. ముంబైకి చెందిన ఓ టెక్కీ ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడేందుకు సోషల్ మీడియాలో సలహాలు సూచనలు కోరారు. కరోనా సమయంలో సరదాగా ప్రారంభించిన ఫ్యూచర్స్ ఆప్షన్స్ ట్రేడింగ్ చివరకు అతడిని రూ. 60 లక్షల అప్పులు చేసేలా చేసింది. ఈ పరిస్థితి నుంచి బయటపడేందుకు ఏం చేయాలో తెలియక అతను రెడిట్‌లో పోస్ట్ చేశారు. అతని పోస్ట్ పై చాలా మంది స్పందించారు. ఓ వ్యక్తి తాను ముంబైలోని ప్రముఖ ఐటీ సంస్థలో మేనేజర్‌గా పనిచేస్తున్నట్లు చెప్పాడు. కోవిడ్ సమయంలో స్టాక్ మార్కెట్, ట్రేడింగ్‌పై ఆసక్తి పెరిగిందని గుర్తు చేశాడు. మొదట సరదాగా మొదలైన ట్రేడింగ్ క్రమంగా వ్యసనంగా మారిందని వివరించాడు. నష్టాలను తిరిగి రాబట్టాలనే ప్రయత్నంలో మరింత ట్రేడింగ్ చేయడంతో పరిస్థితి పూర్తిగా అదుపు తప్పిందన్నారు. ట్రేడింగ్ చేయడం వల్ల సుమారు రూ. 80 లక్షలు నష్టపోయానని పేర్కొన్నాడు. తనకు ఇప్పుడు పర్సనల్ లోన్స్, క్రెడిట్ కార్డు బిల్స్, ఎన్‌బీఎఫ్‌సీలు, లోన్ యాప్‌లకు కలిపి దాదాపు రూ. 60 లక్షల అప్పు ఉందని తెలిపాడు. ఈ ఏడాది రాణించిన ఫార్మా మ్యూచువల్ ఫండ్లు.. తనకు నెలకు రూ.లక్షా 60వేలు జీతం వస్తున్నప్పటికీ.. ఈఎంఐలకే సుమారు రూ.లక్షా 85వేలు చెల్లించాల్సి వస్తోందన్నాడు. కుటుంబ ఖర్చులను నిర్వహించాలంటే నెలవారీ ఈఎంఐ భారాన్ని రూ.లక్షా 30వేలకు తగ్గించే మార్గం సూచించాలని నెటిజన్లకు విజ్ఞప్తి చేశాడు. కొత్త అప్పులు, లోన్ కన్సాలిడేషన్ కోసం ప్రయత్నించినా లాభం లేదని చెప్పాడు. అయితే ఇప్పటివరకు ఒక్క ఈఎంఐ కూడా డిఫాల్ట్ కాలేదని గుర్తు చేశాడు. తన భార్య, పిల్లలకు ఈ అప్పుల తెలియదన్నారు. రికవరీ ఏజెంట్లు ఇంటికి వస్తారేమోనని ఆందోళనగా ఉందని చెప్పాడు. అతడి పోస్ట్ పై చాలా మంది స్పందిస్తున్నారు. ఓ వ్యక్తి ముందుగా అధిక వడ్డీ ఉన్న క్రెడిట్ కార్డు, లోన్ యాప్ బకాయిలను క్లియర్ చేయాలని సలహా ఇచ్చారు. అవసరమైతే నగలు, కారు వంటి ఆస్తులను అమ్మేసి.. ఫ్యామిలీ అండ్ ఫ్రెండ్స్ సహాయం తీసుకోవడం బెటరని మరో వ్యక్తి సూచించారు. లైఫ్ స్టైల్ ఖర్చులు తగ్గించుకోవడం మంచిదని మరొకరు పేర్కొన్నారు. అప్పుల గురించి భార్య కూడా చెప్పాలని సలహా ఇచ్చారు. భవిష్యత్తులో ఎఫ్అండ్ఓ ట్రేడింగ్ చేయకూడదని పేర్కొంటున్నారు. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు. మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే

# ఏఐ ఇంజనీర్లు కోడింగ్ కాదు, ఈ స్కిల్స్ ఉంటేనే జాబ్



భవిష్యత్ అంతా ఏఐదే అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఒకప్పుడు ఏదైనా ఒక కంప్యూటర్ లాంగ్వేజ్ నేర్చుకుని, అందులో నిపుణుడిగా ఉంటే చాలు, మంచి ఉద్యోగం దొరికేది. కానీ, ఏఐ టెక్నాలజీ వచ్చిన తర్వాత పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ఇప్పుడు చాలా మంది కేవలం కోడింగ్ రాయడమే కాకుండా, ఫుల్-స్టాక్ డెవలపర్లుగా, ఆల్-రౌండర్లుగా మారుతున్నారు. అయితే, ఇప్పుడు ఇది కూడా సరిపోవడం లేదనేదే అసలు సమస్య. ప్రస్తుతం భారత ఐటీ కంపెనీలు కేవలం ఏఐ నిపుణులను మాత్రమే తీసుకోవడానికి ఇష్టపడటం లేదు. దానికి బదులుగా, కస్టమర్ల అవసరాలను అర్థం చేసుకుని, వారి సమస్యలను పరిష్కరించగల ఏఐ ఇంజనీర్లకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాయి. కుప్ప కూలబోతున్న ఏఐ షేర్లు.. 1929, 2000 బుడగల కన్నా దారుణంగా.. రే డాలియో హెచ్చరిక ఇదిగో.. గతంలో ‘ఫార్వర్డ్ డిప్లాయ్డ్ ఇంజనీర్లు’, ‘ఏజెంటిక్ ఏఐ ఇంజనీర్ల’కు కేవలం అమెరికన్ టెక్ కంపెనీలలో మాత్రమే డిమాండ్ ఉండేది. కానీ ఇప్పుడు తొలిసారిగా ఇండియాలో కూడా వీరికి డిమాండ్ భారీగా పెరిగింది. ఇటీవల సంస్థ 9 రంగాల్లోని సుమారు 200 కంపెనీలపై జరిపిన సర్వేలో ఒక ఆసక్తికర విషయం వెల్లడైంది. చాలా కంపెనీలు ఇప్పుడు నేరుగా కస్టమర్లతో మాట్లాడే ఇంజనీర్లను, స్కిల్ డెవలప్‌మెంట్ విభాగాల్లోని ఉద్యోగులను ఎక్కువగా నియమించుకుంటున్నాయని ఈ సర్వే తేల్చింది. టశీతీ దెబ్బ: టెక్‌కు గూగుల్ షాక్ ఐటీ ఉద్యోగాలకు ముప్పు గ్రూప్, వోల్వో, జ్, సావిల్స్ ఇండియా వంటి అనేక కంపెనీలు ఈ మార్పును ధృవీకరించాయి. దీనిపై సంస్థ ప్రెసిడెంట్ ఆదిత్య మాట్లాడుతూ, “ఏఐ టెక్నాలజీని లాభదాయకంగా ఎలా ఉపయోగించవచ్చో తెలిసిన ఉద్యోగులనే కంపెనీలు ఇప్పుడు ఎక్కువగా కోరుకుంటున్నాయి” అని తెలిపారు. వీరి ద్వారా కస్టమర్లు ఎదుర్కొనే సమస్యలను సులభంగా పరిష్కరించవచ్చని, సాఫ్ట్‌వేర్ సర్వీస్ డెలివరీని, పని విధానాలను మెరుగుపరచవచ్చని ఆయన అన్నారు. తద్వారా కంపెనీకి, వ్యాపారానికి అదనపు విలువను సృష్టించవచ్చని ఆయన వివరించారు. గత ఏడాది కాలంలో భారత కంపెనీలలో ‘ఏజెంటిక్ ఏఐ ఇంజనీర్ల’కు డిమాండ్ 260 శాతం పెరిగింది. అదేవిధంగా, ‘ఫార్వర్డ్-డిప్లాయ్డ్ ఇంజనీర్ల’కు డిమాండ్ 130 శాతం వరకు పెరిగింది. శీబ ఝుఎ ఖశ్రీంశీ శ్రీఅనివ ఏఐ ఉద్యోగాలు: ఐటీలో ఊహించని బూమ్! మీ కెరీర్ మారబోతోంది! అంతేకాదు, ఈ పోస్టులలో నియమితులైన వారికి భారీ జీతాలు ఇవ్వడానికి కంపెనీలు ఏమాత్రం వెనుకాడటం లేదు. ప్రస్తుతం పెద్ద కంపెనీలు ఇలాంటి ఉద్యోగాలకు రూ. 50 లక్షల నుంచి రూ. 1 కోటి వరకు వార్షిక ప్యాకేజీలు ఆఫర్ చేస్తున్నాయి. ఏఐ ముఖ్యం అయినప్పటికీ, దానిని లాభదాయకంగా మార్చి కంపెనీకి ఎలా ఉపయోగించవచ్చో వీరికి తెలుసు కాబట్టే, వీరికి ప్రాధాన్యత అంతకంతకూ పెరుగుతోందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. అయితే, ఈ రంగంలో భారీగా ఉద్యోగాలు సృష్టించబడతాయా అంటే ప్రస్తుతానికి అవకాశాలు తక్కువే. కానీ, కాలక్రమేణా ఈ సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# భారత్‌లో ఆస్తులు వద్దంటున్న ఎన్నారైలు

**మొత్తం అమ్మేసుకుని విదేశాలకు జంప్ షాకింగ్ రిపోర్ట్ ఇదిగో**



భారతీయ గృహ నిర్మాణ, రియల్ ఎస్టేట్ రంగంలో త్వరలోనే భారీ స్థాయిలో ఆస్తుల రీసేల్ జరిగే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అయితే ఈ రీ సేల్ డెవలపర్ల నుండి కాకుండా, భారతదేశంలో తమకున్న ఆస్తులను అమ్మి సొమ్ము చేసుకోవాలనుకుంటున్న ప్రవాస భారతీయుల నుండి రానుంది. వాంకోవర్ ఆధారిత వెల్త్ టెక్ స్టార్టప్ రెమిట్టర్ విడుదల చేసిన యాన్యువల్ ఎన్ఆర్ఐ వెల్త్ రిపోర్ట్ 2026 ప్రకారం.. విదేశాల్లో స్థిరపడిన భారతీయులు తమ సంపద నిర్వహణలో ఒక పెద్ద నిర్మాణాత్మక మార్పుకు శ్రీకారం చుట్టారు. 2010 నుండి 2019 మధ్యకాలంలో కొనుగోలు చేసిన ఆస్తులు ఇప్పుడు ద్రవ్యత్వ దశలోకి ప్రవేశించడమే దీనికి ప్రధాన కారణం. ఈ సర్వేలో పాల్గొన్న ఎన్ఆర్ఐ ఆస్తి యజమానులలో దాదాపు 46.4 శాతం మంది తమ ఆస్తులను తక్షణమే విక్రయించాలని భావిస్తుండగా.. మరో 26.2 శాతం మంది రాబోయే ఆరు నెలల వ్యవధిలో నిష్క్రమించాలని యోచిస్తున్నారు. చారిత్రాత్మకంగా భారతీయ ఆస్తులను పదవీ విరమణ ప్రణాళికగా.. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల నివాసంగా లేదా స్వదేశంతో భావోద్వేగ బంధంగా పరిగణించిన ప్రవాసులు.. ఇప్పుడు వాటిని కేవలం ఆర్థిక ఆస్తులుగానే చూస్తున్నారు. సగానికి పైగా ఎన్ఆర్ఐలు ఆస్తి విక్రయం ద్వారా వచ్చిన సొమ్మును భారతదేశంలో తిరిగి పెట్టుబడి పెట్టడానికి బదులుగా.. విదేశాల్లో అధికంగా ఉన్న తనఖా ఖర్చులు, పిల్లల విద్యా ఖర్చులు, పోర్ట్‌ఫోలియో వైవిధ్యీకరణ, పన్ను బాధ్యతల నిమిత్తం విదేశాలకు తరలించాలని భావిస్తున్నారు. పునఃవిక్రయ మార్కెట్‌లోకి వస్తున్న ఆస్తులలో నివాస గృహాలే అత్యధికంగా ఉన్నాయి. అమ్మకానికి వస్తున్న మొత్తం ఆస్తులలో 88.8 శాతం నివాస గృహాలు కాగా.. అందులో 63.2 శాతం కేవలం అపార్ట్‌మెంట్లే కావడం విశేషం. పారదర్శక డాక్యుమెంటేషన్, రెరా నిబంధనలు, సులభమైన రీసేల్ సౌకర్యం ఉండటం వల్ల అపార్ట్‌మెంట్లకు ప్రాధాన్యత పెరిగింది. వాణిజ్య ఆస్తులు, వ్యవసాయ భూములు అతి స్వల్ప వాటాను మాత్రమే కలిగి ఉన్నాయి. ఇక ప్రాంతాల వారీగా పరిశీలిస్తే.. ఈ నిష్క్రమణల ధోరణిలో మహారాష్ట్ర 26.8 శాతంతో అగ్రస్థానంలో ఉండగా.. ఆ తర్వాత స్థానాల్లో ఢిల్లీ-ఎన్‌సిఆర్, కేరళ, గుజరాత్, కర్ణాటక ఉన్నాయి. గత దశాబ్దంలో ఈ ప్రాంతాల్లో ఆస్తుల విలువ గణనీయంగా పెరగడంతో లాభాలను స్వీకరించేందుకు ఎన్ఆర్ఐలు ఆసక్తి చూపుతున్నారు. ఇండియాలో రూ. 25 కోట్లు బిడ్డను పెంచడానికి సరిపోతాయా..ఎన్నారై దంపతులు సంధించిన ప్రశ్నపై హాట్ డిబేట్.. అయితే ఈ మార్పు ఆర్థిక ఇబ్బందుల వల్ల వచ్చిన సంక్షోభం కాదని.. కేవలం సంపద పునఃపంపిణీ మాత్రమేనని నివేదిక స్పష్టం చేస్తోంది. అయినప్పటికీ ఆస్తుల అమ్మకం అనుకున్నంత సులభంగా జరగడం లేదు. విక్రయదారులలో 81.4 శాతం మందికి ఇంకా సరైన కొనుగోలుదారులు దొరకలేదు. విదేశాల్లో ఉంటూ రిమోట్‌గా డాక్యుమెంటేషన్ నిర్వహించడం ఇబ్బందిగా మారడంతో పాటు, టైర్ నగరాల్లో యజమానుల ఊహాజనిత అంచనాలకు.. నిపుణుల వాస్తవ విలువ నిర్ధారణకు మధ్య స్పష్టమైన వ్యత్యాసం ఉండటం దీనికి ప్రధాన కారణం. రెమిట్టర్ సీఈఓ సాను నాయర్ తెలిపిన వివరాల ప్రకారం.. ప్రపంచవ్యాప్తంగా సుమారు 18.5 మిలియన్ల భారతీయ వలసదారులు ఉన్నారు. ఎక్కువ మంది భారతీయులు శాశ్వతంగా విదేశాలలో స్థిరపడుతుండటంతో.. వారి ఆర్థిక ప్రాధాన్యతలు స్వదేశంలో ఆస్తులను కూడబెట్టడం కంటే ప్రపంచవ్యాప్తంగా విస్తరించిన పోర్ట్‌ఫోలియోలను సమర్థవంతంగా నిర్వహించడం వైపు మారుతున్నాయి. ఈ ఆస్తులు ఇప్పుడు ఎన్ఆర్ఐలు తమ స్వదేశంలోని సంపద పోర్ట్‌ఫోలియోలను గరిష్ఠ స్థాయికి పెంచుకోవడానికి, అంతర్జాతీయ ఆర్థిక అవసరాలను తీర్చుకోవడానికి ఎంతగానో ఉపయోగపడుతున్నాయి.

# జెప్టో, బుక్ మై షోకు షాక్

**ఫైన్ విధించిన సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ**




ఒకప్పుడు దుకాణానికి వెళ్లి సరకులు, మార్కెట్ వెళ్లి కూరగాయలు తీసుకొచ్చుకునే వారు. కానీ ఇప్పుడు ఇంట్లో ఉండి ఆన్ లైన్ ఆర్డర్ చేస్తూ కూరగాయలు, వస్తువులు కొనుగోలు చేస్తున్నారు. అయితే యాప్స్ ఓపెన్ చేసినప్పుడు మీరు కొనుగోలు చేసే ధర ఒకటి ఉంటుంది. ఆ తర్వాత మీరు చెల్లింపు చేసేటప్పుడు ఆ ధర పెరిగిపోతుంది. ఎక్స్ ట్రాకా హ్యాండ్లింగ్ ఫీజు కనిపిస్తుంది. అంతే కాకుండా ఒక చిన్న విరాళం అప్పటికే టిక్ చేయబడి ఉంటుంది. ఒక అదనపు సేవ లేదా సబ్‌స్క్రిప్షన్ అకస్మాత్తుగా ప్రత్యక్షమవుతుంది. ఇలా చాలానే ట్రిక్ లు ప్లే చేస్తాయి కంపెనీలు. మొదట ఇవి చిన్న మొత్తాలుగా కనిపించవచ్చు. కానీ డజన్ల కొద్దీ ఆన్‌లైన్ లావాదేవీలలో ఇవి పునరావృతమైతే అవి నిశ్శబ్దంగా పెద్ద మొత్తంగా మారిపోతాయి. ప్రభుత్వం ఇప్పుడు ఇటువంటి పద్ధతులపై మరింత నిశితంగా దృష్టి సారిస్తోంది. వినియోగదారులు తాము చేయాలనుకోని ఎంపికలు చేసేలా వారిని తప్పుదోవ పట్టించగల వెబ్‌సైట్, యాప్స్ పై సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ జరిమానా విధించింది. తొమ్మిది డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లపై జరిమానా విధించినట్లు ప్రభుత్వం రాజ్యసభకు తెలియజేసింది. ఉచితంగా 20 వేల విమాన టికెట్లు.. వెంటనే బుక్ చేసుకోండి ఇందులో జెప్టో, బుక్‌మైషో, ఇండిగో, ఫిజిక్స్ వాలా వంటి కొన్ని సుపరిచితమైన కంపెనీలు ఉన్నాయి. క్విక్-కామర్స్ ప్లాట్‌ఫామ్ అయిన జెప్టో వినియోగదారులకు మొదట చూపిన ధరలను, ఆ తర్వాత హ్యాండ్లింగ్ ఛార్జీలు, సభ్యత్వ రుసుముల ద్వారా పెంచినట్లు జజురూా గుర్తించింది. నియంత్రణ సంస్థ ఈ హ్యాండ్లింగ్ ఛార్జీలను డ్రిప్ ప్రైసింగ్‌గా పరిగణించింది. అంటే వినియోగదారుడు చివరికి చెల్లించే పూర్తి మొత్తాన్ని ప్రారంభ ధర వెల్లడించదని తెలిపింది. ఇందుకు గాను జెప్టోకు రూ. 7 లక్షల జరిమానా విధించారు. అదేవిధంగా, బుక్‌మైషో కూడా చేసినట్లు గుర్తించారు. ఈ సినిమా-టికెట్ ప్లాట్‌ఫామ్‌ను, దాని బుక్ఎ-స్మైల్ ఛారిటీ కార్యక్రమానికి ముందుగా టిక్ చేసిన రూ. 1 విరాళాన్ని తొలగించమని ఆదేశించారు. నాలుగు టిక్కెట్లు బుక్ చేసేవారికి రూ. 1 సాధారణంగా అనిపించవచ్చు. ఇలా లక్షల టికెట్లు బుక్ అవుతాయి. అలా రూ. లక్షల రూపాయలు వస్తాయి. ‘కన్ఫర్మ్ షేమింగ్’ అనే వేరొక ఎత్తుగడను అనుసరించినందుకు ఇండిగో విమర్శలకు గురైంది. ఎడ్యుకేషన్ ప్లాట్‌ఫామ్ ఫిజిక్స్ వాలాకు చెందిన ఫౌండేషన్‌కు ఇచ్చే రూ. 10 విరాళం ఆటోమేటిక్‌గా ముందే ఎంపిక చేయబడిందని కనుగొన్న తర్వాత ఆ కంపెనీకి రూ. 5 లక్షల జరిమానా విధించారు. ప్రభుత్వం ప్రకారం, ఫిజిక్స్ వాలా జరిమానాను చెల్లించి, డార్క్ ప్యాటర్న్‌లుగా గుర్తించిన పద్ధతులను నిలిపివేసింది. జరిమానా ఎదుర్కొన్న కంపెనీల్లో ఫస్ట్‌క్రై, ఫార్మ్‌ఈజీ, మెకాఫీ, స్పైస్‌జెట్, కోచింగ్ ప్లాట్‌ఫామ్ అనుజ్ జిందాల్ ఉన్నాయి. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు. మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# బెంగళూరు రియల్ ఎస్టేట్ సొంతిల్లు వద్దు బాబోయ్ అంటున్న ఉద్యోగులు

**షాకింగ్ కారణం ఏంటంటే**



భారత ఐటీ రాజధాని, సిలికాన్ సిటీ నగరంలో ఇల్లు కొనాలంటే సామాన్యుడు భయపడే పరిస్థితి నెలకొంది. ధరలు విపరీతంగా పెరిగాయి. ఐటీతో పాటు పలు రంగాల్లో ఉద్యోగాలు ఎక్కువగా అక్కడ ఉండటంతో అందరూ సిలికాన్ సిటీ వైపు చూస్తున్నారు. దీంతో అక్కడ రియల్ ఎస్టేట్ భారీగా పుంజుకుంది. దీంతో అక్కడ ఇల్లు కొంటే చాలు అనే స్థితికి ఉద్యోగులు వచ్చేశారు. అయితే ఇప్పుడే అదే వారిని అప్పుల ఊబిలోకి నెట్టేస్తోంది. నేడు ఐటీ రాజధాని బెంగళూరులో నివాస గృహాల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. గత ఐదేళ్లలో నగరంలో ఆస్తి విలువలు అనూహ్యంగా పెరగడంతో సగటు ఉద్యోగి, వృత్తి నిపుణులకు సొంత ఇల్లు కొనడం అనేది ఇక ఎప్పటికీ నెరవేరని కలలా మారిపోతోంది. ప్రధానంగా నగర కేంద్ర ప్రాంతాలలో 2 ఫ్లాట్ల ధరలు ప్రస్తుతం రూ. 1.4 కోట్ల నుండి రూ. 1.8 కోట్ల మధ్యకు చేరుకోవడమే ఇందుకు నిదర్శనం. ఒకప్పుడు నగరంలో సామాన్యులకు అందుబాటులో ఉండే రూ. 1 కోటి లోపు ఇళ్లు ఇప్పుడు దాదాపుగా కనుమరుగయ్యాయి. గత ఐదేళ్ల కాలంలో బెంగళూరులోని టాప్ 5 ప్రాపర్టీ హాట్‌స్పాట్‌లలో ఇళ్ల ధరలు విపరీతంగా పెరిగాయి. వీటిలో కొన్ని ప్రధాన ప్రాంతాలలో ఆస్తి విలువలు ఏకంగా 204 శాతం వరకు పెరగడం గమనార్హం. ఈ హఠాత్తు లీప్ వల్ల అపార్ట్‌మెంట్ కొనుగోలు చేయాలనుకునే వారిపై ఈఎంఐల భారం భారీగా పడుతోంది. ప్రస్తుతం ఇల్లు కొంటే నెలకు కనీసం రూ. 80,000 నుండి రూ. 1.1 లక్షల వరకు ఈఎంఐ చెల్లించాల్సి వస్తోంది. ఇది నగరంలో ఉద్యోగాలు చేసే ఎక్కువ మంది టెక్కీలు, వృత్తి నిపుణుల నెలవారీ ఆదాయం, ఆర్థిక సౌకర్యానికి మించిపోవడంతో వారు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితిపై సోషల్ మీడియా వేదికలైన లలో దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది. ఒక నెటిజన్ రూ. 1.2 కోట్ల ఫ్లాట్ కొని భారీ ఈఎంఐల భారాన్ని మోయడం మేలా లేక రూ. 44,000 అద్దె చెల్లిస్తూ మిగిలిన డబ్బును ఆదా చేసుకోవడం మేలా అని పెట్టిన పోస్ట్ నెట్టింట తీవ్ర వైరల్‌గా మారింది. బెంగళూరులో భారీగా పెరుగుతున్న అద్దెలు.. దేశంలోనే ఇక్కడే ఎక్కువ. 2026 నాటికి బెంగళూరులో సొంత ఇల్లు కొనుగోలు చేయడం చేజారిపోతోందని ఒక ఎన్ఆర్ఐ వ్యాఖ్యానించగా.. మంచి 2 ఫ్లాట్లు రూ. 1.4 కోట్ల నుంచే ప్రారంభమవుతుంటే ఇల్లు కొనడం ఒక కలలా మిగిలిపోతోందని మరొకరు వాపోయారు. కేవలం బెంగళూరులోనే కాకుండా మైసూరు, మంగళూరు వంటి ద్వితీయ శ్రేణి నగరాల్లోని వినియోగదారులు కూడా తాము ఎదుర్కొంటున్న ఇలాంటి ఇబ్బందులనే పంచుకోవడంతో ఈ పోస్టులకు వేలాది స్పందనలు వచ్చాయి. ప్రస్తుతం నగరవాసులు అద్దెకు ఉండాలా లేక ఎలాగోలా కష్టపడి ఇల్లు కొనాలా అనే పెద్ద సందిగ్ధంలో పడ్డారు. అద్దెకు ఉండి, ఆదా చేసిన నిధులను మ్యూచువల్ ఫండ్స్ లేదా ఇతర మార్గాల్లో పెట్టుబడిగా పెట్టడం ఆర్థికంగా మంచిదని కొందరు సలహా ఇస్తుంటే.. నిరంతరం పెరుగుతున్న ఇళ్ల అద్దెల భారం నుండి రక్షణ పొందడానికి, కుటుంబ స్థిరత్వం కోసం ఎంత ధరైనా సొంత ఇల్లే శ్రేయస్కరమని మరికొందరు అభిప్రాయపడుతున్నారు. మొత్తానికి, నగరంలో అటు అద్దెల షాక్, ఇటు ఆకాశాన్నంటిన ఆస్తి ధరల నడుమ సాధారణ మధ్యతరగతి జీవులు నలిగిపోతున్నారు. ముమ్ముందు ఈ ధరలు మరింత పెరిగితే నగరంలో సొంత ఇల్లు అనేది సగటు మానవుడికి పూర్తిగా అసాధ్యంగా మారే ప్రమాదం ఉందని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు. మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

ఆంధ్ర జనవాడు
తెలుగు దినపత్రిక
శనివారం 08 - 08 - 2026



# ఆ భ్రమ నుంచి బయటపడాలి!

యాక్షన్‌తో పాటు తనదైన శైలిలో చక్కటి కామెడీని పండిస్తూ ప్రేక్షకుల్ని అలరిస్తుంటారు హీరో వరుణ్‌తేజ్. ఆయన నటించిన తాజా చిత్రం 'కొరియన్ కనకరాజు' నేడు ప్రేక్షకుల ముందుకొస్తున్నది. మేర్లపాక గాంధీ దర్శకత్వంలో హారర్, సూపర్‌నేచురల్ ఎలిమెంట్స్‌తో ఈ సినిమాను తెరకెక్కించారు. యూవీ క్రియేషన్స్, ఫస్ట్‌ఫ్రేమ్ సంస్థలు నిర్మించాయి. నాన్‌స్టాప్ ఎంటర్‌టైనర్ ఇదని, రెండున్నర గంటల పాటు ప్రేక్షకుల్ని నవ్వుల్లో ముంచెత్తుతుందని వరుణ్‌తేజ్ చెప్పారు. ఈ నేపథ్యంలో గురువారం ఆయన విలేకరులతో ముచ్చటించారు. దర్శకుడు గాంధీ ఈ కథ చెప్పినప్పుడు నవ్వుతూనే ఉండిపోయా. కోవిడ్ తర్వాత ఎక్కువగా సీరియస్, యాక్షన్ సినిమాలొచ్చాయి. ఎప్పటి నుంచో హాస్య ప్రధానంగా ఓ సినిమా చేయాలనుకుంటున్నా. ప్రేక్షకుల్ని రెండున్నర గంటల పాటు నవ్వించాలనే ఉద్దేశ్యంతో ఈ సినిమా చేశాను.

పొడవుగా, భారీ కటౌట్‌తో కనిపించే హీరోలకు కామెడీ సినిమాలు అంతగా సెట్‌కావనే అభిప్రాయం ఉంది. ఆ భ్రమ నుంచి బయటకు రావాలి. నిజానికి నటుడు అన్ని రకాల పాత్రలు చేయాలి. పాత్రను సరిగ్గా డిజైన్ చేస్తే అద్భుతంగా కామెడీ పండుతుంది. 'కొరియన్ కనకరాజు'లో యాక్షన్‌తో పాటు కామెడీ కూడా బాగా కుదిరింది.

ఈ సినిమా ప్రమోషన్స్‌ని చాలా కొత్తగా నిర్వహించాం. కంటెంట్‌కు కనెక్ట్ అయ్యే విధంగా ప్రచార కార్యక్రమాలకు రూపకల్పన చేశాం. ట్రైలర్‌లోనే కథ మొత్తం చెప్పి ప్రేక్షకుల్ని సినిమా కోసం ముందస్తుగా ప్రిపేర్ చేశాం. పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలకు కూడా సరిపడా సమయం దొరకడంతో సినిమా అవుట్‌పుట్ అద్భుతంగా వచ్చింది. దాంతో విజయంపై ధీమా పెరిగింది.

ఈ సినిమా కోసం కొరియన్ భాష నేర్చుకున్నా. నాకు కొత్త పాత్రలు చేయడం, కొత్త వ్యక్తిలా జీవించడం చాలా ఇష్టం. ప్రతి పాత్రలో నేను కనిపించకుండా..నా క్యారెక్టర్ మాత్రమే కనిపించేలా కష్టపడతాను. ఈ సినిమాలో నా పాత్ర రెండు భిన్న పార్శ్వాల్లో సాగుతుంది. నటుడిగా ఛాలెంజింగ్ రోల్ చేసినందుకు సంతృప్తిగా ఉన్నా. ఇందులో నా హెయిర్‌స్టైల్ మొదలుకొని బాడీ లాంగ్వేజ్, డైలాగ్ డెలివరీ...ఇలా ప్రతీ విషయం కొత్తగా అనిపిస్తుంది.

ఈ సినిమా ప్రీమియర్‌షోస్ బుకింగ్స్ అన్నీ ఫుల్ అయిపోయాయి. ఓవర్‌సీస్‌లో కూడా సూపర్‌రెస్పాన్స్ వస్తున్నది. ప్రచార చిత్రాల ద్వారా సినిమా కంటెంట్ ప్రేక్షకులకు బాగా రీచ్ అయింది. సినిమా కూడా అందరి అంచనాలకు తగినట్లుగా ఉంటుంది. నా తదుపరి సినిమా 'బరి' తాలూకు ప్రీప్రొడక్షన్ వర్క్ జరుగుతున్నది. పూర్తి స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో నడిచే కథ ఇది. నేను చిన్నప్పటి నుంచి వాలీబాల్ ఆడేవాడిని. అది ఈ సినిమాకు బాగా హెల్ప్ అవుతున్నది. ఇందులో మా నాన్న కూడా కీలక పాత్రను పోషిస్తున్నారు. ఆయనతో కలిసి నటించాలనే కోరిక 'బరి' సినిమాతో నెరవేరబోతున్నది.






# 100 కోట్ల వ్యూస్‌తో చరిత్ర సృష్టించిన 'రామాయణ' ట్రైలర్

నితీష్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'రామాయణ: పార్ట్-1' ట్రైలర్ అన్ని భాషలు, డిజిటల్ వేదికలు కలిపి 100 కోట్ల (1 బిలియన్) వ్యూస్ సాధించి భారతీయ సినీ చరిత్రలో అరుదైన రికార్డు నెలకొల్పింది. ఇప్పటివరకు ఏ భారతీయ సినిమా ట్రైలర్ ఈ ఘనత సాధించలేదు. హిందీ ట్రైలర్ ఒక్కటే 'వరల్డ్ ఆఫ్ రామాయణ' ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో 588 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించింది. యూట్యూబ్, ఫేస్‌బుక్, ఎక్స్ తదితర వేదికల్లో కూడా భారీ స్పందన లభించింది. ఈ చిత్రంలో రణ్‌బీర్ కపూర్ శ్రీరాముడిగా, సాయి పల్లవి సీతాదేవిగా, యశ్ రావణుడిగా నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్ర ట్రైలర్ అద్భుతమైన విజువల్స్, విజువల్ ఎఫెక్ట్స్, హాన్స్ జిమ్మర్--ఏ.ఆర్. రెహమాన్ సంగీతంతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ సినిమా దీపావళి కానుకగా నవంబర్ 6న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఇటీవల ఈ చిత్రబృందం ఇంగ్లిష్ ట్రైలర్‌ను కూడా విడుదల చేసింది. అంతర్జాతీయ ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని ఏఐ ఆధారిత సరికొత్త లిప్-సింక్ టెక్నాలజీని ఉపయోగించి ఈ వెర్షన్‌ను రూపొందించారు. అంతేకాకుండా, ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా సోనీ పిక్చర్స్ విడుదల చేయనుండటం విశేషం.

# ఫ్యామిలీ యాక్షన్ డ్రామా

విక్రమ్ సహిదేవ్, సంధ్యావశిష్ట, తారక్ పొన్నప్ప ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం'అనకాపల్లి' త్వరలో ప్రేక్షకుల ముందుకొస్తున్నది. ఖగేష్ తమ్మినేని దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని కాండ్రేగుల నాయుడు, త్రినాథరావు నక్కిన నిర్మించారు. బుధవారం ఆంధ్రపదేశ్‌లోని అనకాపల్లిలో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నటుడు సోనూసూద్ ముఖ్యఅతిథిగా హాజరై చిత్ర బృందానికి శు భాకాంక్షలు అందించారు. తన సొంత ఊరు అనకాపల్లిలో ఈ వేడుక జరగడం ఆనందంగా ఉందని, ఫ్యామిలీ..యాక్షన్ అంశాల కలబోతగా ఈ సినిమా ఆకట్టుకుంటుందని నిర్మాత త్రినాథరావు నక్కిన తెలిపారు. అనకాపల్లిలోని రియల్ లొకేషన్లలో షూటింగ్ చేశామని నిర్మాత కాండ్రేగుల నాయుడు చెప్పారు. ఈ వేడుకలో చిత్రబృందమంతా పాల్గొన్నారు.



# కాకులు తల్వార్లు పడితే..

నాని కథానాయకుడిగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కుతున్న సికింద్రాబాద్ నేపథ్య పీరియాడిక్ చిత్రం 'ది ప్యారడైజ్'. నిర్మాణ దశ నుంచే ఈ సినిమా భారీ హైప్‌ని క్రియేట్ చేస్తున్నది. ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 24న విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ సందర్భంగా గురువారం టీజర్‌ను విడుదల చేశారు. ఈ సినిమాలో జడల్ అనే పవర్‌ఫుల్ పాత్రలో నాని కనిపించబోతున్నారు. 'ఈ జాగా ఎవరిది? ఈ దేశమెవరిది? అంటూ నాని బిగ్గరగా నినాదాలు చేస్తూ తన వారిలో చైతన్యాన్ని రగిల్చే సన్నివేశాలతో టీజర్ ఆసక్తికరంగా మొదలైంది. ప్యారడైజ్ తాలూకు ప్రపంచాన్ని ఆవిష్కరిస్తూ తన జాతి జనుల కోసం ఆధిపత్య శక్తులతో పోరాడే యువకుడిగా నాని పాత్రను శక్తివంతంగా చూపించారు. 'అణచబడ్డ మన జాతి మర్లబడాలే..ఛీ అని ఛీదరించుకున్న నలుపురంగే మన జెండా. కాకి దానిమీద గుర్తు. కాకులు తల్వార్లు పడితే ఏమవుతుందో చూపిద్దాం' అంటూ నాని చెప్పిన సంభాషణలు టీజర్‌లో హైలైట్‌గా నిలిచాయి. ఎస్ఎల్‌వీ సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ చిత్రం పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది.

# 20 నిమిషాల ఎపిసోడ్ కోసం 60 రోజుల షూటింగ్..

రాజమౌళి దర్శకత్వంలో మహేశ్ బాబు హీరోగా పాన్ వరల్డ్ స్థాయిలో అత్యంత భారీ బడ్జెట్‌తో 'వారణాసి' అనే చిత్రం రూపొందుతున్న విషయం తెలిసిందే. ఈ చిత్రంలో రుద్ర, శ్రీరాముడిగా రెండు పాత్రల్లో కనిపించనున్నారు మహేశ్‌బాబు. దాదాపు 20 నిమిషాల పాటు సాగే రామాయణం ఎపిసోడ్‌లో రాముడిగా మహేశ్ ప్రెజెన్స్ అద్భుతంగా ఉంటుందని సమాచారం. తెరపై కనిపించే ఈ 20 నిమిషాల ఎపిసోడ్ చిత్రీకరణకు దాదాపు 60 రోజులు పట్టిందట. ఇక ఈ చిత్రంలో ప్రియాంకా చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలు పోషిస్తున్న విషయం తెలిసిందే. రెండు రోజుల క్రితం వరకు ఈ చిత్రం షూటింగ్ హైదరాబాద్‌లో జరగ్గా, మహేశ్ పాల్గొన్నారట. ఆ తర్వాత చిన్న బ్రేక్ తీసుకుని వెకేషన్ వెళ్లారు. మరి... బర్త్ డే సందర్భంగా 'వారణాసి' చిత్రం నుంచి మహేశ్‌బాబు ప్రత్యేక పోస్టర్‌ని కానీ వేరే ఏదైనా అప్‌డేట్ కానీ ఇస్తారేమో చూడాలి. ఎస్ఎస్ కార్తికేయ, కేఎల్ నారాయణ నిర్మిస్తున్న ఈ చిత్రం 2027 ఏప్రిల్ 7న విడుదల కానుంది. దాదాపు 120 దేశాల్లో 'వారణాసి'ని రిలీజ్ చేయనున్నారు.

## విదేశాల్లో బర్త్‌డే సెలెబ్రేషన్స్

నటుడిగా ఎంత బిజీగా ఉన్నా ఫ్యామిలీకి తగినంత సమయాన్ని కేటాయిస్తుంటారు మహేశ్‌బాబు. షూటింగ్స్‌కి గ్యాప్ దొరికినప్పుడు ఫ్యామిలీతో వెకేషన్ ప్లాన్ చేసుకుంటారు. ప్రస్తుతం తన కుటుంబంతో సహా మహేశ్ విదేశాల్లో ఉన్నారు. ఈ నెల 9న ఈ హీరో పుట్టినరోజు. సో... బర్త్ డే వేడుకను అక్కడే జరుపుకుంటారు. ఆ తర్వాత హైదరాబాద్ చేరుకుని 'వారణాసి' సినిమా షూట్‌లో పాల్గొంటారు.



PRINTER,PUBLISHER AND OWNED BY M. A. NAVEEN KUMAR AND PRINTED AT M /S VANAMALI PUBLICATIONS , # 2-5-B , Revenue Ward No :2, Rudrampeta, Anantapur Rural & Mandal, Anantapur -515004, Ananthapuramu District, Andhra Pradesh PUBLISHED AT D. No 1-493 B, INDIRA GANDHI NAGAR , Anantapur -515001, Ananthapuramu District, Andhra Pradesh Editor : M. A .NAVEEN KUMAR Email : kumarmanaveen @gmail.com cell: 8919517176